

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

మంగళవారం | 1-8-2017 | పేజీలు: 14 + 20 | వెల: రూ.5.00 | సంపుటి: 14 సంచిక: 23 | శ్రీహేవళంబినామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షరుతువు, శ్రావణమాసం, శుక్లపక్షం; తిథి: నవమి ఉ. 11.54 తదుపరి దశమి; నక్షత్రం: విశాఖ మ. 12.21 తదుపరి అనూరాధ; వర్జ్యం: సా. 4.50-6.38; దుర్ముహూర్తం: ఉ. 8.32-9.23, రా. 10.26-11.09; అమృతఘడియలు: తె. 3.37-5.24; రాహుకాలం: మ. 3.00-4.30; సూర్యోదయం: 5.59; సూర్యాస్తమయం: 6.46 | నిజామాబాద్ సిటీ*

Nizamabad | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tanuku | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Bangalore and Chennai





16 ఏళ్ల కుర్రాడు 12 లక్షల జీతం

సర్కారీ బడి విద్యార్థి ఘనత

హర్షిత్‌శర్మకు గూగుల్ జాబ్

నెలకు 4 లక్షల స్టైఫండ్‌తో ఏడాదిపాటు శిక్షణ..

ఏడాది వేతనం కోటిన్నర

2



వంట గ్యాస్ సబ్సిడీ ఎత్తివేత

ప్రతి నెలా రూ.4 పెంపు

లోక్‌సభలో కేంద్రం వెల్లడి

14



పార్టీ పగ్గాలు వీడేది లేదు!

దీంతో సంతోషంగా ఉన్నా

కేంద్ర సర్కారులో చేరను

స్పష్టం చేసిన అమిత్ షా

14



మోదీని ఢీకొట్టే మొనగాడే లేదు

ఏ పార్టీకీ ఆ సామర్థ్యం లేదు

ప్రధానికి నితీశ్ కితాబు

తేజస్విపై విచారణకు ఆదేశం

14

ఫేస్‌బుక్‌తో ఐటీ వల

పన్ను ఎగవేస్తే తెలిసిపోతుంది

- వెయ్యి కోట్లతో 'ప్రాజెక్ట్ ఇన్‌సైట్' ఏర్పాటు
- పెట్టే ప్రతీ ఖర్చూ ఐటీ కంట పడుతుంది
- ఫేస్‌బుక్‌లో ఫొటోల నుంచి సమాచారం
- ఖరీదైన కార్లు, విదేశీ యాత్రలంటే బుక్కే
- భవిష్యత్ ఎగవేతదార్లనీ గుర్తించొచ్చు



న్యూఢిల్లీ, జూలై 31: ఆదాయ పన్ను శాఖ హైటెక్‌గా మారింది. ఇక ఐటీ అధికారులు బంగారం ఉందేమో, నల్లధనం ఉందేమోననే అనుమానంతో మాత్రమే దాడులు చేయరు. కేంద్ర ప్రభుత్వానికి అందివచ్చిన అపారమైన డిజిటల్ సమాచారాన్ని అనుసరించి పన్ను దొంగలను పసిగడతారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం వెయ్యి కోట్లు ఖర్చు పెట్టి ఏడేళ్లపాటు

మిగతా 14వ పేజీలో...



రిటర్న్‌ల దాఖలుకు మరో 5 రోజులు

గడువు పొడిగింపు.. 31 దాకా ఆధార్ లింకేజీ

ఎస్‌బీఐ సేవింగ్స్ ఖాతాలపై వడ్డీ 0.5% తగ్గింపు

14

అవినీతిపై ఉక్కుపాదం

- అధికారుల్లో చీడపురుగుల ఏరివేత
- జాబితా సిద్ధం చేయాలన్న మోదీ
- పంద్రాగస్టు నుంచి చర్యలు
- ఆరు నెలల్లోనే విచారణ పూర్తి
- అవినీతి కేసుల నిబంధనల సవరణ

14



నేరెళ్ల బాధితుల వెతలు విని కన్నీళ్లు పెడుతున్న మాజీ స్పీకర్ మీరా కుమార్

నేరెళ్ల కన్నీళ్లు

మీరా కంటతడి.. బాధితులకు పరామర్శ

- బాధితులకు రూ.50 వేల సాయం
- మాఫియా కోసం తెలంగాణ ఇవ్వలేదు
- సిగ్గుచేటైన పరిస్థితుల్లో ప్రత్యేక రాష్ట్రం
- దళితులు పులిబిడ్డలై బతకాలి: మీరా
- కాంగ్రెస్ చలో సిరిసిల్ల సభ రద్దు
- ఎక్కడికక్కడ పార్టీ శ్రేణుల అరెస్టు

సిరిసిల్ల, జూలై 31 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల జిల్లా నేరెళ్ల, జిల్లెల్ల బాధితులను లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ పరామర్శించారు. లారీ ఢీకొని మృతి చెందిన భూమయ్య కుటుంబంతోపాటు పోలీసులు అరెస్ట్ చేసి చిత్రహింసలకు గురి చేసిన మాజీ సర్పంచ్ పెంట బానయ్య, కోల హరీశ్, గంధం గోపాల్, చేప్యాల బాలరాజు, చీకోటి శ్రీనివాస్,

మిగతా 12వ పేజీలో...

బడి మూత నిలిపివేత

మేం చెప్పే వరకూ మూయొద్దు

- సర్కారు విధాన నిర్ణయం తీసుకోవాలి
- సర్దుబాటు, విలీన స్కూళ్ల వివరాలివ్వండి
- కలెక్టర్లు, డీఈవోలకు విద్యా శాఖ
- ప్రత్యేక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశం



పెద్దపల్లి జిల్లా బ్రాహ్మణపల్లిలో బడి మూత వద్దంటూ ఆందోళన

హైదరాబాద్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ స్కూళ్ల మూసివేత, సర్దుబాటు ప్రక్రియ నిలిచిపోయింది. విద్యా శాఖకు సంబంధం లేకుండా స్థానికంగా నిర్ణయం తీసుకుని స్కూళ్లను మూసివేయడం, టీచర్లను పక్క స్కూళ్లకు, లేదా పక్క గ్రామాల్లోని స్కూళ్లకు డిప్యూటేషన్‌పై సర్దుబాటు చేసే ప్రక్రియను ఆపివేయాలని జిల్లా కలెక్టర్లు, డీఈవోలకు విద్యా శాఖ స్పెషల్ సీఎస్ రంజీవ్ ఆర్ ఆచార్య ఆదేశాలు జారీ చేశారు. మూసివేత, సర్దుబాటు అనేవి ప్రభుత్వం ఒక విధాన నిర్ణయం తీసుకున్న తర్వాత మాత్రమే చేయాల్సిన ప్రక్రియలని, అప్పటి వరకూ వాటిని నిలిపివేయాలని ఆదేశించారు. విద్యా శాఖ నుంచి ఎలాంటి అధికారిక ఉత్తర్వులూ లేకుండానే స్థానికంగా నిర్ణయాలు తీసుకుని స్కూళ్ల సర్దుబాటు, మూసివేత ప్రక్రియ చేపట్టారంటూ 'బడిమూత' శీర్షికన 'ఆంధ్రజ్యోతి' కథనం ప్రచురించిన విషయం తెలిసిందే. దీనిపై విద్యా శాఖ స్పెషల్ సీఎస్ రంజీవ్ ఆచార్య స్పందించారు. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో సర్దుబాటు, విలీన ప్రక్రియ ప్రారంభించారని, వాటిని నిలిపివేయాలని సూచించారు. స్కూళ్ల మూసివేత

మిగతా 11వ పేజీలో...



'ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్'

బాధితుల ఆర్తియే... 'ఆంధ్రజ్యోతి' వార్త.. 'ఆంధ్రజ్యోతి'లో కథనం వచ్చిందంటే పరిష్కారం దొరికినట్లే! పేద కుటుంబానికి వచ్చిన ఆపదైనా.. తరగతి గది లేని విద్యార్థుల కష్టమైనా.. దారీతెన్నూ దొరకని గిరిజనుల అవస్థలైనా.. చేనేత కార్మికుల వెతలైనా.. 'ఆంధ్రజ్యోతి' అక్షర రూపాలకు ప్రభుత్వం సత్వరం స్పందించింది. 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన అయిదు సమస్యల పరిష్కారానికి ఒకే రోజు ఉత్తర్వులు జారీ చేసింది.

పేదింటి 'గుండెకు' కొండంత భరోసా

- సీఎం ఆరా.. కలెక్టర్‌కు ఆదేశం
- లిఖిత్ ఆపరేషన్‌కు చర్యలు
- బస్ షెల్టర్ నుంచి భవనంలోకి మారిన బడి
- చెన్నూరు చేనేత కార్మికులకూ బతుకమ్మ చీరల ఆర్డర్
- దొంగచింత-సోనాపూర్ రహదారికి రూ.89 లక్షలు

వెలుగింట్లో చీకటి బతుకులు!

విద్యుత్ ఔట్ సోర్సింగ్ సిబ్బందికి న్యాయమెప్పుడు?

- సర్కారు వరమిచ్చినా విడవని గ్రహణం!
- కాంట్రాక్టు కార్మికుల విలీనానికి అడ్డంకులు
- కాంట్రాక్టర్ల దోపిడీకి అడ్డుకట్ట పడుతుందనే!
- ఉద్యోగం నిత్యం ప్రాణాలతో చెలగాటం
- సగం మంది పదేళ్లలో రిటైరయ్యే వాళ్లే
- జీవితకాల అవకాశంపై కోర్టు కేసులు



హైదరాబాద్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): వాళ్లు పాతికేళ్ల క్రితమే విద్యుత్ శాఖలో కాంట్రాక్టు ఉద్యోగులుగా చేరారు. పర్మనెంట్ చేస్తారన్న ఆశతోనే తమ ప్రాణాలతో చెలగాటమాడుతూ ఉన్నతాధికారులు చెప్పే రిస్క్ పనులన్నీ చేస్తున్నారు. కొత్త రాష్ట్రం ఏర్పడింది. ప్రభుత్వం గొప్ప మానవతా నిర్ణయం తీసుకుంది. కాంట్రాక్టు ఉద్యోగులందర్నీ ఆర్టిజాన్లుగా గుర్తించి విద్యుత్ సంస్థల్లో విలీనం చేసుకోవాలని నిర్ణయించింది. దాదాపు ఇరవై వేలమందిని విలీనం చేసుకుంటే అందులో సగంమంది మరో పదేళ్లలో రిటైరయ్యే వాళ్లే. కాస్త హృదయమున్న వాళ్లెవరైనా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తారు. కానీ అన్ని ప్రభుత్వ ఉద్యోగాల మీదా కేసులు పడ్డట్లే కాంట్రాక్టు కార్మికుల విలీనంపైనా హైకోర్టులో పిటిషన్లు పడ్డాయి. జూన్లో వేసిన పిటిషన్‌పై మధ్యంతర ఉత్తర్వు ఇవ్వడానికి ధర్మాసనం నిరాకరించింది. సోమవారం మరో పిటిషన్ పడింది. మంగళవారం ఈ పిటిషన్‌ను ధర్మాసనం విననుంది. దీంతో జీవితకాల అవకాశం వచ్చినట్లే వచ్చి నోట్లో మన్ను పడుతుందేమోనని కాంట్రాక్టు కార్మికులు ఆందోళనగా ఉన్నారు. విద్యుత్ శాఖలో కాంట్రాక్టు కార్మికులు చాలీచాలని జీతాలతో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పని చేస్తున్నారు. ఇన్నాళ్లూ తమ జీవితాల్ని అడ్డగోలుగా దోపిడీ చేసిన కాంట్రాక్టర్లే తమ దోపిడీకి అడ్డుకట్ట పడుతుందని ప్రతిబంధకాలు సృష్టిస్తున్నారనే అనుమానాల్ని కాంట్రాక్టు కార్మికులు వ్యక్తం చేస్తున్నారు. ఆ అనుమానాలు నిజమని చెప్పేందుకు ఆధారాలు కూడా ఉన్నాయని చెబుతున్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని జీర్ణించుకోలేని శక్తులు దాన్ని అడ్డుకోవడానికి శతవిధాలా ప్రయత్నిస్తున్నాయని కార్మిక సంఘాలు భగ్గుమంటున్నాయి. ట్రాన్స్‌కోలో 4,197, జెన్‌కోలో 2,914 మంది, ఎస్పీడీసీఎల్‌లో 4,333 మంది, ఎన్పీడీసీఎల్‌లో 9,459 మంది కలుపుకొని 20,903 మందిని విలీనం చేసుకుంటూ విద్యుత్ సంస్థల

మిగతా 11వ పేజీలో...

రుతుపవన విరామం

- వరుణుడికి బ్రేక్.. నిలిచిన వర్షాలు
- పడమర గాలులతో వేసవి వేడి
- ఉత్తరాదిలో నిలిచిన ద్రోణి
- అల్పపీడనానికీ అవకాశాల్లేవ్

విశాఖపట్నం, జూలై 31 (ఆంధ్రజ్యోతి): వరుణుడు ముఖం చాటేశాడు. మండుతున్న ఎండలు వేసవిని తలపిస్తున్నాయి. నైరుతి రుతుపవనాల సీజన్ మొదలై రెండు నెలలు గడిచిపోయినా ఆశించిన స్థాయిలో వర్షాలు మాత్రం పడలేదు. తెలుగు రాష్ట్రాల్లో

మిగతా 12వ పేజీలో...



యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలో ఎండిపోతున్న వరి పొలం











తొలి రాష్ట్రపతి నాటిన మొక్క..

ఎదిగింది ఎంచక్కా

ఆరు దశాబ్దాల క్రితం (1955)లో అప్పటి భారతదేశ రాష్ట్రపతి డాక్టర్ బాబూరాజేంద్ర ప్రసాద్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం సింగరేణి విశ్రాంతి గృహంలో ఓ మొక్క నాటారు. ఆ నాటినుంచి ఏపుగా ఎదుగుతూ వచ్చిన అది నేడు మహా వృక్షమై విస్తరించింది.

– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



మంత్రి నాటారు... పశువులు మేశాయి..

హరితహారంలో మహబూబాబాద్ జిల్లా అమనగల్‌లో నందుల కుంట చెరువు కట్టపై జూలై 12న మంత్రి అజ్మీర చందులాల్ మొక్కలు నాటారు. ఆ తర్వాత ఆ మొక్కలకు ఎవరూ నీరు పోయకపోగా ట్రీగార్డు ఏర్పాటు చేయలేదు. మంత్రి, అధికారులు నాటిన మొక్కలను పశువులు మేశాయి. – మహబూబాబాద్ అగ్రికల్చర్

16 ఏళ్ల కుర్రాడు.. గూగుల్ జాబ్ కొట్టాడు

- ఏడాదిపాటు శిక్షణ.. నెలకు రూ.4 లక్షల స్టైపెండ్
- ఆ తర్వాత నుంచి నెలకు రూ.12 లక్షల జీతం
- చండీగఢ్ సర్కారీ బడి విద్యార్థి ప్రతిభ



హర్షిత్ శర్మ

చండీగఢ్, జూలై 31: సర్కారీ బడిలో పన్నెండో తరగతి చదివే కుర్రాడు గూగుల్‌లో జాబ్ కొట్టాడు! అదీ.. రూ.1.44 కోట్ల వార్షిక వేతనంతో!! అంటే నెలకు అక్షరాల 12 లక్షల రూపాయలు!! చండీగఢ్‌కు చెందిన హర్షిత్ శర్మ విజయగాథ ఇది. అతడి వయసు కేవలం 16 ఏళ్లు. చండీగఢ్‌లోని 'గవర్నమెంట్ మోడల్ సీనియర్ సెకండరీ స్కూల్'లో చదువుతున్నాడు. హర్షిత్‌కు చిన్నప్పటి నుంచీ గ్రాఫిక్ డిజైనింగ్ అంటే చాలా ఇష్టం. పదో ఏట నుంచి మేనమామ రోహిత్ శర్మ వద్ద గ్రాఫిక్ డిజైనింగ్‌లో శిక్షణ పొందాడు. క్రమంగా అదే అతడి లోకమైపోయింది. ఎలాగైనా గూగుల్‌లో జాబ్ సాధించాలనే లక్ష్యంతో కృషి చేశాడు. స్కూల్లో చదువుతూనే బాలీవుడ్, హాలీవుడ్ సినిమాల పోస్టర్లు డిజైన్ చేస్తూ నెలకు రూ.40-50 వేలు సంపాదించేవాడు. ప్రధాని కార్యాలయం నిర్వహించిన 'డిజిటల్ ఇండియా' కార్యక్రమంలో తన సత్తా చాటి రూ.7000 రివార్డుగా పొందాడు. గత ఏడాది డిసెంబరులో గూగుల్‌లో ఉద్యోగానికి దరఖాస్తు చేశాడు. తాను ఇప్పటికే డిజైన్ చేసిన పోస్టర్లను గూగుల్‌కు పంపాడు. కొద్దిగా లేటైనాగానీ.. ఈ ఏడాది మేలో అతడికి గూగుల్ నుంచి ఆఫర్ లెటర్ వచ్చింది. ఆగస్టు 7న శిక్షణ నిమిత్తం అతడు కాలిఫోర్నియాకు వెళ్లబోతున్నాడు. అక్కడ అతడికి ఏడాదిపాటు శిక్షణనిస్తారు. ఆ సమయంలో స్టైపెండ్‌గా నెలకు రూ.4 లక్షలు ఇస్తారు. ఏడాది తర్వాత ఉద్యోగంలోకి తీసుకుంటారు. ఈ ఉద్యోగం రావడంతో తన కల నిజమైందని హర్షిత్ ఆనందం వ్యక్తం చేస్తున్నాడు. "నాలాంటి సగటు విద్యార్థికి గూగుల్‌లో జాబ్ వస్తుందని ఎవరైనా అనుకుంటారా? నా ఆనందాన్ని వర్ణించడానికి మాటలు సరిపోవట్లేదు. నా కష్టం ఫలించింది. అయితే ఈ ఘనత నాది కాదు. నాకు శిక్షణ ఇచ్చిన మేనమామది" అని సంతోషంగా, వినయంగా చెబుతున్నాడు.

సాఫ్ట్‌వేర్‌ను వదిలి.. సాగుబాట పట్టి

ముంబైలో ఉద్యోగం వదిలేసి పల్లెకు.. కూరగాయలు పండిస్తున్న శ్రీనివాస్

- చౌహాన్‌క్యూ, పాలేకర్ విధానాలు అమలు
- వ్యవసాయంపై మక్కువే కారణమని వెల్లడి

కరీంనగర్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో ఎంబీఏ విద్యనభ్యసించాడు! ముంబయిలో సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం సంపాదించాడు! మంచి ఉద్యోగమే చేస్తున్నా మనసులో ఏదో అసంతృప్తి! పలు రాష్ట్రాల్లోని రైతులు లాభాలబాటలో నడుస్తుంటే మన రాష్ట్రంలోని రైతులెందుకు అప్పులపాలవుతున్నారని మథన పడ్డాడు. లక్షలు రాకున్నా వ్యవసాయంతో లక్షణంగా బతికే అవకాశముందని చెప్పేందుకు ఉద్యోగాన్ని వదిలి పల్లెబాట పట్టాడు! వ్యవసాయం చేస్తూ నలుగురికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు. ఆ యువకుడే కరీంనగర్ జిల్లా రామడుగు మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన కట్ల శ్రీనివాస్. వ్యవసాయం మీద మక్కువతో ముంబైలో చేస్తున్న ఉద్యోగాన్ని వదిలేసి సొంత ఊరు వచ్చేశాడు. శాస్త్రవేత్తల సలహాలు తీసుకుని ఆధునాతన పద్ధతిలో వ్యవసాయం మొదలుపెట్టాడు. దక్షిణకొరియాలో చౌహాన్‌క్యూ పద్ధతిలో చేస్తున్న వ్యవసాయం అతడిని ఆకర్షించింది. దేశీయ సూక్ష్మ జీవులతో వ్యవసాయం చేయడం, మనకు అందుబాటులో ఉన్న నూనెలు, ఇంటిలో ఉండే వంట పదార్థాలు సస్యరక్షణకు స్థూల, సూక్ష్మ పోషకాలు అందించేందుకు తోడ్పడతాయని గ్రహించాడు. వాటినే ఉపయోగించే వ్యవసాయం చేస్తున్నాడు. రెండెకరాల్లో బోడకాకర, ఎకరం విస్తీర్ణంలో చిక్కుడు, బెండ, మరో ఎకరంలో అనప, అలసంద, గోరుచిక్కుడు పంటలు సాగు చేస్తున్నాడు. పాలేకర్ వ్యసాయ విధానాలను చౌహాన్‌క్యూ సిస్టమ్‌తో సమ్మిళితం చేసి మంచి దిగుబడి సాధిస్తున్నాడు. బోడకాకర కిలోకు హోల్‌సేల్ వ్యాపారుల నుంచి రైతులకు గరిష్ఠంగా రూ.120, కనిష్ఠంగా రూ.80 లభిస్తుంది. దిగుబడి ఎకరాకు కనీసంగా 50 నుంచి 70 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. సగటున ఒక రైతు రూ.50 నుంచి రూ.60 వేలు సంపాదించే అవకాశం ఉంటుంది. అయితే, బోడకాకర సాగులో మగ, ఆడ మొక్కలను గుర్తించి వాటిని అవసరమున్న మేరకే ఉంచుకొని మిగతా వాటిని తీసేయడం ప్రధాన ప్రక్రియ. ఇతర రైతులకు మార్గదర్శకంగా ఉండేందుకు శ్రీనివాస్ బోడకాకర సాగును ఎంచుకున్నాడు. డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీలో డైరెక్టర్ ఆఫ్ ఎక్స్‌టెన్షన్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఆర్‌వీఎస్‌కే రెడ్డి, రవి హైబ్రిడ్ సీడ్స్ వ్యవస్థాపకులు మన్నేపల్లి రవి సూచనలతో స్ఫూర్తిపొంది రెండెకరాల్లో బోడకాకర వేశాడు. ఇప్పటికే మూడు కటింగ్‌లలో క్వింటాలున్నర బోడకాకరను మార్కెట్‌కు పంపించారు.



బోడకాకర తెంపుతున్న రైతు కట్ల శ్రీనివాస్



బోడకాకర తోట

సేంద్రియ ఎరువులతో దేశవాళీ రకాల సాగు

ఉప్పు తప్ప ఆహార పదార్థాలన్నీ పెరటిలోనే పండించుకొని మనం ఆరోగ్యంగా ఉంటూ ఇతరులకు ఆరోగ్యాన్నివ్వాలనే లక్ష్యంతో పల్లెకు వచ్చి వ్యవసాయాన్ని ఎంచుకున్నా. బోడకాకర, అలసంద, చిక్కుడు, గోరుచిక్కుడు, సొరకాయ, శీతాకాలంలో అయితే టమాటలను సేంద్రియ ఎరువులతో పండించవచ్చు. ఆధునిక పరిజ్ఞానం, సంప్రదాయ పద్ధతులకు కలిపి వ్యవసాయం చేస్తే మంచి దిగుబడులు వస్తాయి. వ్యవసాయం లాభసాటిగా మారుతుంది. ఇలా వ్యవసాయం చేసే వారిని ప్రభుత్వం ప్రోత్సహించాలి.

– కట్ల శ్రీనివాస్

'ఫేక్'బుక్ లేడీ పోలీస్

- సామాజిక మాధ్యమాలే అడ్డా
- మత్తుమాటలతో వల
- చిక్కారంటే జేబుకు చిల్లే



వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు, చిత్రంలో ప్రత్యూష

వరంగల్ అర్బన్, కేసముద్రం, జూలై 31: ఆమె పేరు పోలెపల్లి ప్రత్యూష రెడ్డి (26). మహబూబాబాద్ జిల్లా కేసముద్రం వాసి. ఆరేళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకుంది. తల్లిదండ్రులు ఇంట్లో నుంచి గెంటేశారు. కొన్నేళ్లకు కట్టుకున్నోడూ వదిలించుకున్నాడు.విలాసాలకు అలవాటు పడింది. పైసలు కావాలిగా.. ఏం చేయాలని ఆలోచించింది. అప్పుడే ఫేస్‌బుక్ గుర్తొచ్చింది. వెంటనే నకిలీ పోలీస్ అవతారం ఎత్తి అమాయకులకు వలవేయడం మొదలెట్టింది. పోలీస్ దుస్తుల్లో ఫొటోలు దిగి వాటిని ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేసింది. అడిగిన వారికి సెల్ నంబర్లు ఇస్తూ చనువుగా మాట్లాడేది. కొన్ని రోజులకు తనకు రోడ్డు ప్రమాదం జరిగిందని, తక్షణమే పైసలు కావాలని అడిగేది. నమ్మి డబ్బు పంపించారో నట్టేట ముంచుతుంది. జగిత్యాల జిల్లా పెగడపెల్లికి చెందిన బొమ్మెన అనిల్.. ప్రత్యూష నిజంగానే ఆపదలో ఉందని నమ్మి దుబాయ్ నుంచి డబ్బు పంపించాడు. రెండు నెలల క్రితం అనిల్ తమ్ముడు స్వామి ఆమెకు రూ.70 వేలు ఇచ్చాడు. డబ్బులు తిరిగి అడగాలని ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్! అనుమానం వచ్చి జూలై 8న సుబేదారి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.పోలీసులు కూపీ లాగగా లేడీ మాయలు బయటపడ్డాయి. రూ.24 వేలు, ద్విచక్రవాహనం, 7 సెల్‌ఫోన్లు, 2 పోలీస్ యునిఫాంలు స్వాధీనం చేసుకుని ప్రత్యూషను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

'కిన్నెర' కన్నీరు

- 12 మెట్ల కిన్నెర కళాకారుడు మొగులయ్య దుర్భర జీవనం
- హైద్రాబాద్ సింగరేణి కాలనీ మురికివాడలో నివాసం
- చెత్త ఏరుకుంటూ జీవనం సాగిస్తున్న కొడుకు, కూతురు



హైద్రాబాద్‌లోని సింగరేణి కాలనీ మురికివాడలో ఉంటున్న మొగులయ్య

నాగర్‌కర్నూల్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): జులపాల జుట్టు, పంచెకట్టు, నిలువెల్లా పల్లెటూరి అమాయకత్వం కొట్టొచ్చినట్లు కనిపించే ఆ నిరుపేద కళాకారుడు.. 52 దేశాల ప్రతినిధులను తన 12 మెట్ల కిన్నెర గానంతో ఉర్రూతలూగించాడు. 'ఆడా లేడు మియ్యా సావ్.. ఈడా లేడు మియ్యా సావ్' ..అంటూ ఆయన ఆలపించే గానం వింటూ శ్రోతలు మైమరచిపోతారు. 12 గంటల పాటు నిరాటంకంగా వీరుల గాథలను వివరిస్తూ కిన్నెర గానంతో ఆయన చేసే కచేరీ ఆబాలగోపాలాన్నీ అలరిస్తుంది. ఆయనే.. అరుదైన 12 మెట్ల కిన్నెర కళాకారుడు, నాగర్‌కర్నూలు జిల్లా తెల్కపల్లి మండలం గట్టురాయిపాకులకు చెందిన దర్శనం మొగులయ్య. ఆయన జీవిత చరిత్ర ఎనిమిదవ తరగతి సాంఘిక శాస్త్రంలో పాఠ్యాంశంగా కూడా ఉంది. కానీ.. ఆయన జీవితమే దుర్భరంగా ఉంది. తెలంగాణ ఆవిర్భావం అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ఉగాది విశిష్ట పురస్కారాన్ని అందుకున్న దర్శనం మొగులయ్య.. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఒక మురికివాడలో అత్యంత దీనస్థితిలో జీవనం కొనసాగిస్తున్నారు. చిన్న రేకుల ఇంట్లో అద్దెకుంటూ.. పూటపూటా తిండికి అలమటిస్తున్నారు. భర్తను కోల్పోయి తన వద్దకే వచ్చి ఉంటున్న కూతురు రాములమ్మ.. మూర్ఛవ్యాధితో బాధపడుతున్న కుమారుడు మహేందర్ వీధుల్లో చెత్త ఏరి, దాన్ని అమ్మగా వచ్చే అరకొర ఆదాయియంతో కలోగంజో తాగుతూ బతుకుబండిని లాగిస్తున్నారు. చెత్త దొరకని రోజున పస్తులు తప్పట్లేదని మొగులయ్య 'ఆంధ్రజ్యోతి' వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఊరిలో రేషన్ కార్డు మీద వచ్చిన కంట్రోల్ బియ్యం తెచ్చుకుంటున్నామని.. ఇంటి అద్దె కట్టడానికి, అనారోగ్యంతో బాధపడుతున్న కుమారుడు మహేందర్‌కు చికిత్స చేయించడానికి డబ్బులు సరిపోవట్లేదని కన్నీటిపర్యంతమయ్యారు. కొన్నిసార్లు కూరగాయలు కొనుక్కోలేక గొడ్డుకారంతో సరిపెట్టుకుంటున్నామని చెప్పారు. సుస్తీ చేసి భార్య శంకరమ్మ మంచాన పడితే దవాఖానాలో చూపించేందుకు చిల్లిగవ్వ లేక పరిస్థితి విషమించి ఆమె కొద్దికాలం క్రితం చనిపోయారు.



ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ఉగాది విశిష్ట పురస్కారాన్ని అందుకుంటున్న మొగులయ్య (పాత చిత్రం)

ప్రభుత్వమే ఆదుకోవాలి


క్రీడలలో రాణిస్తున్న వారికి కోట్ల రూపాయల కానుకలిస్తున్న ప్రభుత్వం.. అరుదైన 12 మెట్ల కిన్నెర వాద్యాన్ని అద్భుతంగా వినిపించే కళాకారుడు మొగులయ్యను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. ప్రజా కళాకారుడిగా ఒక ఇల్లు, జీవనభృతి కల్పిస్తే ఆయన్ను గౌరవించుకున్నట్లుగా ఉంటుందని.. ఆసక్తి ఉన్నవారికి ఆయన వద్ద 12 మెట్ల కిన్నెర వాద్యంలో శిక్షణ ఇప్పిస్తే అంతరించిపోతున్న ప్రాచీన కళకు జీవం పోసినట్లవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

7 అంతస్థుల పైనుంచి దూకేశాడు



- సెల్ఫీ తీసుకుంటూ మృత్యు ఒడిలోకి టీనేజర్
- దేశంలో తొలి బ్లూ వేల్ చాలెంజ్ ఆత్మహత్య!

ముంబై, జూలై 31: పైలట్ కావాలన్నది ఆ 14 ఏళ్ల కుర్రాడి కల. రష్యా వెళ్లి శిక్షణ పొందాలని కోరిక. విధి అంటే ఇదేనేమో.. ఆ దేశం నుంచే కోరలు చాచిన ప్రాణాంతక ఆట ఉరకలేసే టీనేజ్ పిల్లాడి ఉసురు తీసింది. తెలిసీ తెలియని వయసులో 'బ్లూ వేల్ సూసైడ్ చాలెంజ్' అనే ఆన్‌లైన్ గేమ్ ఉచ్చులో పడి ప్రాణాలు తీసుకున్నాడు. రకరకాల సవాళ్లతో సాగే ఆ మృత్యు క్రీడ పురిగొల్పడంతో ఏడంతస్థుల భవనంపైన ఉన్న పిట్టగోడపై నడుస్తూ.. సెల్ఫీ తీసుకుంటూ కిందకు దూకేశాడు. మన దేశంలో తొలి 'బ్లూ వేల్ సూసైడ్ చాలెంజ్ మరణం'గా భావిస్తున్న ఈ దారుణం ముంబైలో చోటు చేసుకుంది. రష్యా, ఇతర దేశాల్లోనూ యువత ఆత్మహత్యలకు కారణమైన బ్లూ వేల్.. నిశ్శబ్దంగా పరుచుకుంటున్న మృత్యు నీడ!



ఇదొక్కటే కాదు..

బ్లూ వేల్‌తో పాటు.. టచ్ మై బాడీ చాలెంజ్, డియోడరెంట్ చాలెంజ్, పాస్-అవుట్ చాలెంజ్ స్నాప్‌చాట్ స్ట్రీక్స్, సాల్ట్ అండ్ ఐస్ చాలెంజ్.. కూడా ప్రాణాంతకమే.



శిశువులను పరీక్షిస్తున్న వైద్యుడు

ఒకే కాన్పులో నలుగురు శిశువులు

ఓ మహిళ ఒకే కాన్పులో నలుగురు పిల్లలకు జన్మనిచ్చింది. గత నెల 13న ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం జింకలగూడెంకు చెందిన షమీనా జిల్లా కేంద్రంలోని జోయా ఆస్పత్రిలో ముగ్గురు మగ పిల్లలు, ఒక ఆడపిల్లకు జన్మనిచ్చింది. శిశువుల ఆరోగ్య పరిస్థితి బాగోలేకపోవడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో 18 రోజుల పాటు చికిత్స అందించారు. సోమవారం క్షేమంగా డిశ్చార్జి అయ్యారు.

– ఖమ్మం

'అద్దాల మేడ'లో మద్దాల లేరు!

- తాడేపల్లిగూడెంలో కన్నుమూత
- మేడలో మద్దాల నాటకమాడితే అద్దాల్లోంచి చూసిన వేలజనం



మద్దాల రామారావు (ఫైల్)

తాడేపల్లిగూడెం, జూలై 31: (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పౌరాణిక నటుడు మద్దాల రామారావు (85) మరణించారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం వీకర్స్‌కాలనీలోని తన నివాసంలో అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఆయనకు నలుగురు కుమార్తెలు, ముగ్గురు కుమారులు ఉన్నారు. మద్దాల అనగానే.. ఎవరికైనా అద్దాలమేడ గుర్తుకు వస్తుంది. ఉదయం ఆట, మధ్యాహ్నం ఆట అంటూ రోజుకు రెండు ప్రదర్శనలను ఆ మేడలో మద్దాల బృందం ఇస్తే, అద్దాల్లోంచి వేలాదిమంది జనం చూడటం జ్ఞప్తికి వస్తుంది. అదేమేడలో తన కుటుంబంతో చివరిదాకా ఉన్న మద్దాల.. కళ కోసం ఆస్తులను అమ్ముకున్నారు. సినీ రంగంలో ఎన్టీఆర్, ఏఎన్ఆర్‌లకు ఉన్న ఆదరణ.. పౌరాణిక నాటకాల్లో మద్దాలకు ఉండేది. ఖరగ్‌పూర్, రాయపూర్ వంటి తెలుగేతర ప్రాంతాల్లోనూ ఆయనకు విశేషంగా అభిమానులు ఉన్నారు. మైరావణ, రావణ, దుర్యోధన వంటి పాత్రలకు రంగస్థలంపై జీవం పోశారు. వివిధ రాష్ట్రాల్లో 5 వేలకు పైగా ప్రదర్శనలు ఇచ్చారు.

లోకం తీరు



ఉష్ణోగ్రతలు

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
ఆదిలాబాద్	23.1	33.8
సంగారెడ్డి	24.0	32.0
హైదరాబాద్	24.4	34.6
వరంగల్	26.0	35.0
నల్లగొండ	27.0	36.8
ఖమ్మం	27.0	35.0



కమల్.. ధైర్యంగా ఉండండి

ఇదే విధంగా మీరు(కమల్‌హాసన్) ధైర్యంగా ఉండండి. మిమ్మల్ని చూసి ఎంతో గర్విస్తున్నా. రాజకీయంగా రెక్కలు తెగిన ఒకరిద్దరు మీ భుజాలపై ఎక్కి స్వారీ చేస్తూ ప్రచారం పొందాలని భావిస్తున్నారు. మీరు నిజాయితీగా ఉండండి. మీకు అండగా నేను ఉంటా. మంచి మార్పుకోసం మీరు చేస్తున్న పోరాటం కొనసాగాలని కోరుకుంటున్నా.

- కుష్బూ



లోకేశ్, కేటీఆర్ కొత్త బిచ్చగాళ్లు


నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక గుజరాత్ కేంద్రంగా దేశంలో పలు రకాల మాఫియాలు రాజ్యమేలుతున్నాయి. గుజరాత్ పారిశ్రామికవేత్త అదానీ బ్యాంకులను కార్పొరేట్ దోపిడీ చేస్తున్నారు. దేశంలో గుజరాత్ కేంద్రంగా డ్రగ్స్ మాఫియా ముఠాలు పని చేస్తున్నాయి. లోకేశ్, కేటీఆర్ కొత్త బిచ్చగాళ్లలా మాట్లాడుతున్నారు.

– గుంటూరులో సీపీఐ నేత నారాయణ



టీవీ ఎక్కువగా చూస్తే పిల్లలకు మధుమేహం

లండన్, జూలై 31: పిల్లలు రోజుకు మూడు గంటల కంటే ఎక్కువసేపు టీవీకి అతుక్కుపోయారా? అయితే, తల్లిదండ్రులూ.. జాగ్రత్త. అలా ఎక్కువసేపు పిల్లలు టీవీ ముందు కూర్చున్నా.. కంప్యూటర్‌లో వీడియోగేమ్స్ ఆడుతున్నా వారిలో మధుమేహం సమస్యలు తలెత్తే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఎక్కువ సమయం టీవీ చూడడం వల్ల ఇన్సులిన్ హార్మోన్ స్థాయి తగ్గి, అనియంత్రిత జీవక్రియ, రక్తంలో అధిక గ్లూకోజ్‌తో టైప్-2 డయాబెటిస్ వ్యాధి వచ్చే అవకాశం ఉందని యూకేలోని యూనివర్సిటీ ఆఫ్ లండన్ శాస్త్రవేత్తలు అంటున్నారు. వీలైనంత వరకు పిల్లల్ని టీవీలకు, కంప్యూటర్లకు దూరంగా ఉంచాలని సూచిస్తున్నారు.



హృద్రోగుల్లో కుంగుబాటుతో ప్రాణాపాయం

వాషింగ్టన్, జూలై 31: ఓవైపు హృద్రోగంతో శారీరకంగా, మరోవైపు కుంగుబాటుతో మానసికంగా బాధపడేవారిలో ప్రాణాపాయ ముప్పు ఎక్కువవుతుందని అమెరికాలోని ఇంటర్‌మౌంటెయిన్ మెడికల్ సెంటర్ హార్ట్ ఇనిస్టిట్యూట్ పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. హృద్రోగ వ్యాధి తగ్గి ఏళ్లు గడిచినా కుంగుబాటుకు గురైతే కష్టమేనని, మిగతా వ్యాధుల కన్నా అది అతిపెద్ద ప్రమాదకారి అని చెబుతున్నారు. 24,138 మంది రోగుల్ని పరీక్షించి చూడగా.. ఒత్తిడి, కుంగుబాటుతో బాధపడుతున్న వారిలో ప్రాణాపాయముప్పు ఏర్పడిందని వివరించారు.

తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ విభాగము, జిల్లా కలెక్టరు వారి కార్యాలయము (భూసేకరణ)
జోగులాంబగద్వాల జిల్లా
ఫారం VI
లేఖ సంఖ్య. బి/535/08 తేది: 25-07-2017
గజట్ నెం. 18/17 తేది: 25-07-2017
భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము
ఫారం-6 ప్రాథమిక ప్రకటన
[illegible] ఎ.5.72.5 సెంట్ల భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా D10L [illegible] నెం. 100 నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ జోగులాంబగద్వాల జిల్లా గారు భావిస్తున్నారు. సెక్షన్ 6(2) క్రింద (చట్టం 30/2013)లో [illegible]

క్ర.సం.	సర్వే నెం.	గ్రామం		విస్తీర్ణం	పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏదైన హక్కులు గల ఇతర వ్యక్తులు	7	8	9	10				
1	2	3	4	5	6	7	8	9	10				
1	413	[illegible]		1.575	1.రామక్క [illegible] 2.సోమక్క [illegible] 3.గోవిందు తండ్రి హనుమన్న 4.[illegible] తండ్రి హనుమన్న 5.రంగన్న తండ్రి [illegible] 6.హనుమన్న తండ్రి [illegible] 7.[illegible]					-	-	-	-
2	414	[illegible]		1.025	1.[illegible] 2.గోవిందు తండ్రి హనుమన్న 3.హనుమన్న తండ్రి [illegible] 4.[illegible] 5.[illegible]					-	-	-	-
3	420	[illegible]		1.775	1.వెంకటేశ్వరు తండ్రి [illegible] 2.[illegible]					-	-	-	-
4	421	[illegible]		1.175	[illegible]					-	-	-	-
5	422	[illegible]		0.175	[illegible]					-	-	-	-
				5.725									

[illegible]
సం/- [illegible] సం/- కలెక్టరు జోగులాంబగద్వాల జిల్లా
DIPR RO No.820/LA/PP/2017-18

తెలంగాణ ప్రభుత్వం - రెవెన్యూ విభాగము
జిల్లా కలెక్టరు వారి కార్యాలయము (భూసేకరణ), జోగులాంబగద్వాల జిల్లా ఫారం-VI
లేఖ సంఖ్య: బి/58/16 తేది: 25.07.2017
గజట్ సంఖ్య: 18/17 తేది: 25.07.2017
ఫారం-6 : ప్రాథమిక ప్రకటన
[illegible]
DIPR No. 824/LA/PP/2017-18

ఇదో ‘మహా’ బావి



- 30 అంతస్తుల భవనమంత లోతు.. ఆసియాలోనే పెద్దది
- కాళేశ్వరంలో సర్జ్‌పూల్ ప్రత్యేకత ఇది

కరీంనగర్, జూలై 31(ఆంధ్రజ్యోతి): 81 కిలోమీటర్ల అతి పెద్ద సొరంగ మార్గం! ఆసియా ఖండంలోనే అతి పెద్ద సర్జ్‌పూల్! నీటిని పల్లం నుంచి ఎత్తుకు తీసుకెళ్లే ఎత్తిపోతల! ఇవన్నీ కాళేశ్వరం ప్రాజెక్టులో ప్రత్యేకతలే! వీటిలో సర్జ్ పూల్ ఇంకా విభిన్నం. సర్జ్‌పూల్ అంటే మహా బావి! దీని లోతు 92 మీటర్లు. డయా (వ్యాసం) 56 మీటర్లు! అంటే, 30 అంతస్తుల భవనం ఎంత ఎత్తు ఉంటుందో ఈ బావి లోతు అంతన్నమాట! 18 అంతస్తుల భవనం ఎంత ఎత్తు ఉంటుందో.. దీని వ్యాసం దాదాపు అంతన్నమాట! సిరిసిల్ల జిల్లా పరిధిలోని తిప్పాపూర్ సమీపంలో మూడు గుట్టల మధ్య దీనిని నిర్మిస్తున్నారు. తిప్పాపూర్‌లో నిర్మించేది ఆసియా ఖండంలోనే అతి పెద్దదిగా చెబుతున్నారు. ఎల్లంపల్లికి ఎగువన మధ్యమానేరుపై నిర్మించిన మిడ్ మానేరు రిజర్వాయర్ నుంచి మూడు కిలోమీటర్ల కాలువను తవ్వి ఆ తర్వాత 9.5 మీటర్ల డయాతో సొరంగ మార్గం నిర్మిస్తున్నారు. దీని ద్వారా ప్రతిరోజూ ఒక టీఎంసీ నీరు ఈ మహా బావిలోకి వచ్చి చేరుతుంది. ఇక్కడి నుంచి 106 మెగావాట్ల విద్యుత్ వినియోగమయ్యే నాలుగు మోటార్లతో కూడిన పంపుహౌస్ ద్వారా నీటిని ఎగువన ఉన్న అనంతగిరి రిజర్వాయర్‌కు.. అక్కడి నుంచి మల్లన్న సాగర్ వరకూ తరలిస్తారు. 92 మీటర్ల లోతైన మహాబావికి గాను ఇప్పటికి 79 మీటర్ల లోతు తవ్వారు. మరో 13 మీటర్ల లోతు తవ్వాల్సి ఉంది.

బీడీ పరిశ్రమపై జీఎస్టీని తొలగించాలి

- జేఏసీ చైర్మన్ కోదండరాం



చిక్కడపల్లి/హైదరాబాద్: బీడీ పరిశ్రమపై జీఎస్టీని తొలగించాలని జేఏసీ చైర్మన్ కోదండరాం డిమాండ్ చేశారు. సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జీఎస్టీ నుంచి బీడీ పరిశ్రమను మినహాయించాలని డిమాండ్ చేస్తూ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ బీడీకి 160 పైసలు పెంచిన ప్రభుత్వం, బీడీ కార్మికుల వేతనాలను ఎందుకు పెంచలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో 9లక్షల మంది బీడీ కార్మికులు ఉంటే 3లక్షల 85వేల మందికి మాత్రమే పెన్షన్ ఇస్తున్నారని అన్నారు.

జేసీపై క్రిమినల్ కేసు పెట్టాలి

- వీఆర్వోల డిమాండ్.. డిప్యూటీ సీఎంకు వినతి

హైదరాబాద్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ జిల్లా ధర్మవరం వీఆర్వో మహ్మద్‌పాషాపై చేయి చేసుకున్న జాయింట్ కలెక్టర్ శివకుమార్ నాయుడుపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం(వీఆర్వోఏ) డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం సచివాలయంలో డిప్యూటీ సీఎం మహమూద్‌అలీకి సంఘం ప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా వీఆర్వోలు రికార్డుల ప్యూరిఫికేషన్ పనుల్లో నిమగ్నమయ్యారని, తీవ్ర పని ఒత్తిడిలో ఉన్న వారిని అధికారులు మానసికంగా ఇబ్బంది పెడుతున్నారని డిప్యూటీ సీఎంను కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడిన సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు.

లోయల్లో జలాశయం!

ఉదండాపూర్‌కు ప్రత్యామ్నాయమిది

- పదేళ్ల కిందటే ఇంజనీర్లు నిర్ధారించారు
- దీనిని పరిశీలించాలని స్థానికుల డిమాండ్

మహబూబ్‌నగర్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): “ఉదండాపూర్-వల్లూరు, మహబూబ్‌నగర్-తీగలపల్లి మధ్య రిజర్వ్ ఫారెస్ట్‌లో రెండు పెద్ద లోయలు ఉన్నాయి. సీతమ్మజాల నుంచి చేగుంటగండి వరకూ ఉన్న లోయ సుమారు 3.5 కి.మీ లోతు, 10 కి.లోమీ పొడవు ఉంటుంది. పోసానికుంట నుంచి చేగుంటగండి వరకు కూడా దాదాపు అంతే లోతు, పొడవుతో ఉంటుంది. ఆ లోయల చుట్టూ ఉన్న గుట్టల మధ్య బండ్ నిర్మిస్తే కనీసం 10 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్ ఏర్పాటవుతుంది. గతంలో పరిశీలించిన అధికారులు కూడా ఇదే విషయం చెప్పారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా 18 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించతలపెట్టిన ఉదండాపూర్ రిజర్వాయర్‌కు ప్రత్యామ్నాయంగా దీనిని పరిశీలించండి” అని స్థానికులు కోరుతున్నారు. తద్వారా, రెండు గ్రామాలతో పాటు 7 తండాలు ముంపునకు లోనయ్యేలా ఉన్న ప్రస్తుత డిజైన్ మార్చాలని ఆయా ఊళ్ల ప్రజలు కోరుతున్నారు. తద్వారా గ్రామాలు మునిగిపోకుండా కాపాడుకోవడంతోపాటు, పంటలు పండే విలువైన భూములు కోల్పోయే పరిస్థితి ఉండదని అంటున్నారు. ఈ అంశాన్ని ప్రభుత్వం పరిశీలించాలని కోరుతున్నారు. నిజానికి, మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం ఉదండాపూర్ సమీపంలో దాదాపు 5,542 ఎకరాల విస్తీర్ణంలో 18 టీఎంసీల సామర్థ్యంతో భారీ రిజర్వాయర్‌ను ప్రతిపాదించారు. ఆ మేరకు భూసేకరణకు సిద్ధమయ్యారు. ఆ ప్రాంతంలో భూముల ధరలు ఎక్కువగా ఉండడం, ప్రభుత్వం ఇచ్చే ధర సరిపోకపోవడం.. మరోవైపు రెండు గ్రామాలతో పాటు, ఏడు తండాలు ముంపునకు గురయ్యే పరిస్థితి ఉండడంతో, స్థానికుల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే వారు రిజర్వాయర్ స్థలం మార్చాలని కోరుతున్నారు.


ఉదండాపూర్ సమీపంలో రిజర్వాయర్‌గా మార్చేందుకు వీలుందని గ్రామస్తులు చూపుతున్న అడవిలోని లోయలు

రిజర్వాయర్ స్థలం మార్చండి: పెంటయ్య, రైతు, ఉదండాపూర్



రిజర్వాయర్ కోసం మా ఊరు, మా భూములు తీసుకోవడం అన్యాయం. మా ఊరి పక్కనే ఉన్న అడవిలోని రెండు లోయల్లో దాదాపు 10 టీఎంసీల నీరు నిల్వ చేయవచ్చని 10 ఏళ్ల క్రితమే ఒక ఇంజనీరు సర్వే చేసి చెప్పారు. దీన్ని ప్రభుత్వం గుర్తించాలి. మా కోరికను మన్నించి, ఊరిని కాపాడేలా అక్కడ రిజర్వాయర్ నిర్మిస్తే మాకు సంతోషం’.

జూరాలకు పెరిగిన నీటి రాక



- నారాయణపూర్ నుంచి 12,555 క్యూసెక్కుల నీరు విడుదల
- భీమా ఫేజ్-2 లిఫ్టు నీటిని విడుదల చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు

గద్వాల/మదనాపురం, జూలై 31 (ఆంధ్రజ్యోతి): జూరాల ప్రాజెక్టుకు వరద నీటి ఇన్ ఫ్లో పెరిగింది. సోమవారం పగలు వరకు 919 క్యూసెక్కుల నీరు వచ్చింది. సాయంత్రం వరకు మరింతగా పెరుగుతుందని ఇరిగేషన్ అధికారులు చెప్పారు. కృష్ణానది ఎగువన ఉన్న ఆల్మట్టి నుంచి నారాయణపూర్‌కు 11,681 క్యూసెక్కుల నీరు వస్తుండడంతో నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి నదిలోకి 12,555 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. కాగా ప్రస్తుతం జూరాల నుంచి కుడి కాలువకు 656 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 900 క్యూసెక్కులు, మధ్యంతర కాలువకు 500 క్యూసెక్కులు, భీమా-1కు 420 క్యూసెక్కులు, నెట్టెంపాడుకు 750 క్యూసెక్కులు, కోయిల్ సాగర్‌కు 315 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. కాగా కర్ణాటకలోని ఆలమట్టిలో ప్రాజెక్టులోకి వరద నీటి ప్రవాహం కొనసాగుతోంది. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 129.72 టీఎంసీలు కాగా ప్రస్తుతం 126.74 టీఎంసీల వరకు చేరుకుంది. 48,906 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లో ఉండగా, 11,681 క్యూసెక్కుల ఔట్ ఫ్లో ఉంది. నారాయణ పూర్ సామర్థ్యం 37.646 టీఎంసీలు ఉండగా, ప్రస్తుతం 36.35 టీఎంసీలకు చేరుకుంది. 11,183 క్యూసెక్కులు ఇన్‌ఫ్లోగా 12554 క్యూసెక్కులు ఔట్‌ఫ్లోగా విడుదల చేస్తున్నారు. జూరాల 9.66 టీఎంసీల సామర్థ్యం కలిగి ఉండగా ప్రస్తుతం 5.88 టీఎంసీలుగా ఉన్నది. జూరాలకు 919 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో కాగా, ఔట్‌ఫ్లోగా 3669 క్యూసెక్కులు ఉన్నది. తుంగభద్ర నది 100.86 టీఎంసీల సామర్థ్యం ఉండగా 38.30 టీఎంసీలు నిల్వ ఉన్నది. ఇన్‌ఫ్లోగా 8372 క్యూసెక్కులు వస్తుండగా, ఔట్‌ఫ్లో 1117 క్యూసెక్కులు ఉన్నది. శ్రీశైలం 215.807 టీఎంసీల సామర్థ్యం కాగా ప్రస్తుతం 19.56 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఇన్‌ఫ్లో 37 క్యూసెక్కులు, ఔట్‌ఫ్లో 37 క్యూసెక్కులు ఉంది. ఇక నాగార్జునసాగర్ ప్రాజెక్టు సామర్థ్యం 312.045 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 116.42టీఎంసీలు ఉంది. ఇన్‌ఫ్లో 400 క్యూసెక్కులు ఉంది. కాగా వనపర్తి జిల్లాలోని మదనాపురం మండలం తిరుమలాయపల్లి దగ్గర ఉన్న భీమా ఫేజ్ -2 లిఫ్టు ద్వారా సోమవారం ఆయకట్టుకు మంత్రి జూపల్లి కృష్ణారావు నీటిని విడుదల చేశారు.


భీమా నీటిని విడుదల చేస్తున్న జూపల్లి

తెలంగాణ ప్రభుత్వము - రెవెన్యూ (భూసేకరణ) శాఖ
కలెక్టరేట్ - మహబూబ్‌నగర్
ఫారం-VII
(చట్టం-30/2013 యొక్క సెక్షన్-19(1) మరియు రూల్-25 లోని సబ్-రూల్(1)ను చూడండి)
నెం. B1/102/2017 తేది: 19.07.2017
గెజిట్ నెం. 21/2017 తేది: 19.07.2017
తెలంగాణ ప్రభుత్వం / కలెక్టర్ గారు మహబూబ్‌నగర్ జిల్లా, మిడ్జిల్ మండలం, అనుగొండ & ముప్పారెడ్డిపల్లి గ్రామములలోని, మొత్తం ఎ. 3-46 సెంట్ల భూమి [illegible] -121 [illegible] అవసరమై ఉన్నదని భావిస్తున్నారు.
[illegible] 12-28 సెంట్ల [illegible] ప్రకటన చేయడమైనది.
గ్రామం: అనుగొండ & ముప్పారెడ్డిపల్లి మండలం: మిడ్జిల్ జిల్లా: మహబూబ్‌నగర్

క్ర.సం.	సర్వే నెం.			పట్టాదార్/ తండ్రి/భర్త పేరు		సరిహద్దులు						
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13
గ్రామం: అనుగొండ												
1	192	[illegible]	[illegible]	గుడిసె లింగప్ప తండ్రి [illegible]	0.04	193	190	-	191	-	-	-
2	193	[illegible]	[illegible]	[illegible] తండ్రి [illegible]	0.07	195	191	192	172	-	-	-
					0.11							
గ్రామం: ముప్పారెడ్డిపల్లి												
3	24	[illegible]	[illegible]	[illegible] తండ్రి [illegible]	0.25	23	30 25	21	-	-	-	-
4	23	[illegible]	[illegible]	[illegible] తండ్రి [illegible] (0.40) [illegible] తండ్రి పెద్ద [illegible] (1.27)	1.67	22	24	21	-	-	-	-
5	22	[illegible]	[illegible]	[illegible]	0.81	-	23	20	-	-	-	-

[illegible]
మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ మరియు ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్, భూసేకరణ & ఆర్&ఆర్, యూనిట్-1, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, మహబూబ్‌నగర్ కార్యాలయంలో గల సదరు భూమి ప్లాన్‌ను ఏదేని పనిదినమున తనిఖీ చేసుకోవచ్చును.
సం/- ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ & ఆర్&ఆర్, యూనిట్-1, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, మహబూబ్‌నగర్ సం/- జాయింట్ కలెక్టర్ మహబూబ్‌నగర్ సం/- కలెక్టర్ మహబూబ్‌నగర్
DIPR No. 808/LA/PP/2017-18

ప్రతీ ఒక్కరు పది మొక్కలు నాటాలి: స్వామిగౌడ్


ఎలుకుర్తిలో మొక్కలు నాటుతున్న స్వామిగౌడ్


గీసుగొండ: బంగారు తెలంగాణ కోసం ప్రతీ ఒక్కరు పది మొక్కలను నాటాలని శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్ పిలుపునిచ్చారు. హరితహారంలో భాగంగా వరంగల్ రూరల్ జిల్లా గీసుగొండ మండలంలోని ఆదర్శ గ్రామం ఎలుకుర్తిలో ఆయన మొక్కలు నాటారు. అనంతరం స్వామిగౌడ్ మాట్లాడుతూ అడిగితేనే బువ్వపెట్టే తల్లి కంటే, అడగకుండానే అన్నీ ఇచ్చే చెట్లు ఎంతో గొప్పవని అన్నారు. హరితహారం కార్యక్రమంలో రాష్ట్రంలో 4 కోట్ల మొక్కలను నాటేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా రజకార్లకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ ఏర్పాటుకు తొలి బీజం వేసిన బత్తిని అయిలయ్యగౌడ్ జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆయన ఆవిష్కంచారు.


ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం ఉన్నత పాఠశాలలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేశారు. పాఠశాల ఆవరణలో ముగ్గువేసి, కోడికాళ్లు, కోడి తలకాయలు, నిమ్మకాయలు, మట్టిబొమ్మను పెట్టారు. - నేలకొండపల్లి

రైతు ఆత్మహత్య

కాల్వ శ్రీరాంపూర్: అప్పుల బాధతో పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం పెగడపల్లికి చెందిన రైతు స్వామిరెడ్డి(57) సోమవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్వామిరెడ్డి అప్పు చేసి రెండెకరాల్లో పొలం వేశాడు. వర్షాలు సరిగా లేక పొలం ఎండిపోయింది. దీంతో మనస్తాపం చెంది పురుగు మందు తాగాడు.

రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రవీందర్ రావు మృతి



నయీంనగర్:హన్మకొండ కిషన్‌పురాకుచెందిన రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ రవీందర్ రావు (76)మూత్ర సంబంధిత వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లోసోమవారం తెల్లవారుఝామున తుదిశ్వాస విడిచారు. రవీందర్‌రావు 6 సంవత్సరాలుగా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్‌గా కొనసాగుతున్నారు. డాక్టర్ రవీందర్‌రావుకు భార్య సుజాత, ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రవీందర్‌రావు భౌతిక కాయానికి అర్బన్ జిల్లా కలెక్టర్ ఆమ్రపాలి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు పాపారావు, రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతారావు తదితరులు నివాళర్పించారు.

గోదావరిఖనిలో రెండు ‘ముఠాల’ అరెస్టు

రూ.35 లక్షల పాతనోట్లు, రెండు పంచలోహ విగ్రహాలు స్వాధీనం

గోదావరిఖని, జూలై 31 : పెద్దపల్లి జిల్లా రామగుండం కమిషనరేట్ పరిధిలో పంచలోహ విగ్రహాల దొంగలు.. పాత నోట్ల మార్పిడి ముఠాలను సోమవారం పోలీసులు పట్టుకున్నారు. గోదావరిఖని వన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో రామగుండం సీపీ విక్రమ్‌జిత్ దుగ్గల్ వివరాలను వెల్లడించారు. హైదరాబాద్‌లో ఓ ఫైనాన్స్ కార్యాలయంలో పని చేసే అన్నల్‌దాస్ విజయ్‌కుమార్ రెండు పురాతన పంచలోహ విగ్రహాలను గోదావరిఖనికి తీసుకువచ్చి అమ్మకానికి ఉంచగా, టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు చేసి రెండు గౌతమబుద్ధ పంచలోహ విగ్రహాలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.40లక్షలు ఉంటుంది. హైదరాబాద్‌కు చెందిన చిట్టి ఉదయ్‌కుమార్ తన బాబాయి అయిన పెద్దపల్లి జిల్లా ధర్మారానికి చెందిన రాజేశ్వర్‌రెడ్డి ఎన్ఆర్ఐ కోటా కింద పాత నోట్లు మార్పిడి చేస్తానని కాంత ప్రకాష్‌కు చెప్పాడు. ప్రకాశ్ తన స్నేహితుడైన చిత్తూరు జిల్లా మదనపల్లికి చెందిన చింతల హర్షవర్ధన్‌కు విషయం చెప్పాడు. దీంతో హర్షవర్ధన్ రూ.25లక్షలతో హైదరాబాద్‌కు రాగా కాంత ప్రకాష్ వద్ద ఉన్న రూ.5లక్షలు, మహకాళి సందీప్ రూ.5.76లక్షలు మొత్తం రూ.35.76లక్షల పాత నోట్లతో ఉదయ్‌కుమార్‌తో కలిసి బొలేరో వాహనంలో రామగుండం వచ్చారు. ఓ లాడ్జిలో ఉంటూ రాజేశ్వర్‌రెడ్డి, మాదాసు రవీందర్ పాతనోట్ల మార్పిడికి ప్రయత్నిస్తుండగా రామగుండం సీఐ వాసుదేవరావు పట్టుకున్నారు. వీరి వద్ద నుంచి రూ.35.76లక్షల విలువైన పాతనోట్లతో పాటు వారు ప్రయాణించిన వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.


స్వాధీనం చేసుకున్న పాతనోట్లు, పంచలోహ విగ్రహాలు

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్
CIN No.U40109TG2000SGC034119.
“ఇ” - ప్రొక్యూర్‌మెంట్, టెండరు ప్రకటన నం.01/2017-18 ఆఫ్ CGM (PROJ)/ TSNPDCL/ వరంగల్
పాక్షిక టర్న్‌కీ ప్రాతిపదికపై వరంగల్ సర్కిల్‌లోని వరంగల్ డివిజన్, మట్వాడ సెక్షన్‌లోని ROB వద్ద HT/LT లైన్స్ & DTR బదిలీ. తదుపరి వివరాల కొరకు www.eprocurement.gov.in, www.tsnpdcl.inను దర్శించండి.
సం/- చీఫ్ జనరల్ మేనేజర్ (ప్రాజెక్ట్స్) TSNPDCL, వరంగల్
‘ఎలక్ట్రిసిటీ ఫిర్యాదు కొరకు 1912కు డయల్ చేయండి’

తెలంగాణ ప్రభుత్వం
కార్యనిర్వాహక ఇంజినీర్ పంచాయతీ రాజ్ డివిజన్, బాన్సువాడ వారి కార్యాలయము, కామారెడ్డి జిల్లా.
టెండరు ప్రకటన
టెండరు నోటీస్ నెం: టి2/03/2017-18 తేది:28.07.2017
పంచాయతీ రాజ్ డివిజన్ బాన్సువాడ ద్వారా రాష్ట్ర విత్తన సంస్థ నిధులకు సంబంధించినపని చేపట్టుటకు గాను రిజిస్టర్డ్ కాంట్రాక్టర్ల నుండి సీల్ టెండర్లను ఆహ్వానించడమైనది. మొత్తం పనుల సంఖ్య : 1, అంచనా విలువ : 8.00 లక్షలు, అప్లికేషన్ చేయుటకు చివరి తేది:07.08.2017, టెండరు షెడ్యూల్లు జారీ చేయు తేది: 08.08.2017 నుండి, టెండర్లు స్వీకరించు తేది: 08.08.2017, మ.3.00 గం.ల వరకు, టెండర్లు తెరచు తేది: 08.08.2017, మ.3.30 గం.ల వరకు.ఇతర వివరములకు మరియు టెండర్ నియమములు కార్యనిర్వాహక ఇంజినీర్, పంచాయతీరాజ్ డివిజన్, బాన్సువాడ, రీజినల్ ఆఫీసర్, పంచాయతీరాజ్, నిజామాబాద్, డి.ఇ.ఇ., పి.ఆర్, బాన్సువాడ, మద్నూర్ మరియు పిట్లం కార్యాలయంలో ప్రదర్శించబడిన టెండర్ నోటీసులలో లభ్యమగును.
సం/- కార్యనిర్వాహక ఇంజినీర్, పంచాయతీరాజ్ డివిజన్, బాన్సువాడ.
DIPR RO 1253/CL/ADVT/1/1/2017-18, తేది:31.07.2017.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
సూపరింటెండింగ్ ఇంజినీర్-III-T.T.D., విజయవాడ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
Adv No:10/TA/SE-III/TTD/TPT/2017-18. తేది: 31.07.2017
దిగువ NIT Nos. పనుల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌పై టెండర్లు కోరబడుచున్నవి.
SE-III సర్కిల్ : 56/SE-III/TTD/VJA/17-18 (01 పని)
EE-IV డివిజన్ : 70-73/EE-IV/TTD/HYD/2017-18 (04 పనులు)
EE-VI డివిజన్ : 70 to 81/EE-VI/TTD/Vja/2017-18 (12 పనులు)
వివరాల కొరకు www.tirumala.org, WWW.Tirupati.orgకు లాగాన్ అవ్వండి, పని వివరాల కొరకు https://tender.e-procurement.gov.in (లేదా) https://www.eprocurement.gov.inకు లాగాన్ అవ్వండి.
సం/- కార్యనిర్వహణాధికారి
ROC No: PR4/1224/Adv No.162/PRO/2017, తేది: 31.07.2017

కాంగ్రెస్ కష్టాలు

గుజరాత్‌లో పదిరోజుల క్రితం శాసనసభ విపక్షనాయకుడు శంకర్‌సింహ్ వాఘేలా కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించగానే, ఇది కచ్చితంగా అమిత్ షా పనేనని అధికశాతం గుజరాతీలు విశ్వసించారు. ఈ ఏడాది చివర్లో రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో, తనను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ముందే ప్రకటించాలంటూ వాఘేలా పట్టుబట్టారనీ, అధిష్ఠానం తలూపకపోవడంతో ఆయన పార్టీని వదిలేశారన్నది విస్తృతంగా ప్రచారంలో ఉన్న కథనం. కానీ, 2004లో మన్మోహన్‌సింగ్ ప్రభుత్వంలో వాఘేలా కేంద్ర జౌళిశాఖ మంత్రిగా ముంబైలోని ఖరీదైన నేషనల్ టెక్స్‌టైల్స్ కార్పొరేషన్ (ఎన్టీసీ) భూమిని కారుచవుకగా అమ్మేసి ఖజానాకు 700 కోట్ల రూపాయలు నష్టం చేకూర్చిన వ్యవహారంపై సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్‌లు ఉధృతంగా వేటాడబోతున్న విషయాన్ని గుర్తుచేసి అమిత్‌షా ఆయన మనసు మార్చారన్నది అధికులు నమ్ముతున్న కథనం. నిజానిజాలు తెలియదు కానీ, గుజరాత్‌లో మోదీ–షాలను ఢీకొట్టగలిగే ఒక బలమైన నాయకుడే ఈ విధంగా నిష్క్రమించిన తరువాత, రాజ్యసభ ఎన్నికలకు ముందు కొందరు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌ను వదిలేయడం, మిగిలినవారిని కాపాడుకోవడానికి కాంగ్రెస్ అష్టకష్టాలూ పడటం అంతగా ఆశ్చర్యం కలిగించవు.

గుజరాత్ సంక్షోభానికి నిజానికి రాష్ట్రపతి ఎన్నికలప్పుడే బీజం పడింది. పన్నెండు మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మీరాకుమార్‌కు కాక రామ్‌నాథ్ కోవింద్‌కు ఓటేశారు. ఈ పరిణామం తరువాతే వాఘేలే గొంతు మరింత హెచ్చింది. ఇప్పుడు ఆరుగురు ఎమ్మెల్యేలను కోల్పోయిన తరువాత మిగతా 44 మంది ఎమ్మెల్యేలను కర్ణాటకలోని ఒక రిసార్టులో దాచిపెట్టుకున్న కాంగ్రెస్, తమవారికి ఒక్కొక్కరికీ 15 కోట్ల రూపాయలు ఎరవేసి బీజేపీ అక్రమానికి పాల్పడుతున్నదని ఆరోపిస్తున్నది. ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం, రాజ్యసభలో రచ్చచేయడం వల్ల పెద్దగా ప్రయోజనం కూడా ఉండకపోవచ్చు. ఎమ్మెల్యేలను దాచడం ద్వారా బీజేపీ ఎంత ప్రమాదకరమైనదో చెప్పగలిగినప్పటికీ, తనవారు సులభంగా వలలో పడిపోతారన్న అపనమ్మకాన్ని కూడా కాంగ్రెస్ ప్రకటించినట్టు అయింది. ఎమ్మెల్యేల తిరుగుబాటు మిగతా సందర్భాల్లో కాంగ్రెస్‌ను ఇంతగా కలవరపరచేది కాదేమో కానీ, ఈ రాజ్యసభ ఎన్నికలతో సోనియాగాంధీ పరువు ప్రతిష్ఠలు కూడా బలంగా ముడిపడి వుండటం ఆ పార్టీని నిద్రపోనివ్వడం లేదు. సోనియాగాంధీకి అత్యంత సన్నిహితుడు, రాజకీయ సలహాదారు అయిన అహ్మద్ పటేల్ గెలుపు ఓటముల చుట్టూ సాగుతున్న యుద్ధం ఇది. వాఘేలా రాజీనామాతో ఆరంభమైన పటేల్ వ్యతిరేక పోరాటం అనంతరం ఎమ్మెల్యేల తిరుగుబాటుతో బహిరంగంగా మారింది. పటేల్ ఓటమి అంటే కాంగ్రెస్‌కు ఒక రాజ్యసభ సీటు కోల్పోవడం కాదు. అది సోనియాగాంధీ నేరుగా పార్టీమీద పట్టుకోల్పోవడమే. ఎవరిద్వారా సోనియా పార్టీని నియంత్రిస్తున్నారో, ఎవరి సలహాలు, సూచనలు, ఆదేశాల ద్వారా ఆమె తరఫున ఆ పార్టీ కదులుతున్నదో ఆ వ్యక్తి ఓడిపోతే అది సోనియా ఓడిపోయినట్టే. తన ఆంతరంగికుడు, నమ్మినబంటునే ఆమె గెలిపించుకోలేకపోవడం దేశవ్యాప్తంగా పార్టీపైనా, నియంత్రణపైన, దాని భవిష్యత్తుపైనా ప్రభావం చూపించే అంశం.

ఈ ఎన్నిక కాంగ్రెస్ పెద్దగా ఖాతరు చేయనక్కరలేని మరో రాష్ట్రానికి సంబంధించినది కాదు. నానాటికీ బలవంతులుగా మారిపోతున్న మోదీ, అమిత్‌షాల రాష్ట్రానిది. ఈ రాష్ట్రం వారి జాగీరు. నామమాత్రంగా ఎవరో ముఖ్యమంత్రి ఉండవచ్చు కానీ, అక్కడ అన్నీ తామై చక్కబెడుతున్నది వీరిద్దరే. అందువల్ల, అహ్మద్ పటేల్ ఓటమి కాంగ్రెస్‌కు పరాభవమే కాక, మోదీ–అమిత్‌షాల విజయంగా ఈ ఏడాది చివర్లో జరగబోతున్న శాసనసభ ఎన్నికలపై విశేషమైన ప్రభావం చూపుతుంది. గుజరాత్ రాజ్యసభ ఎన్నికలను బీజేపీ ఎంతో సీరియస్‌గా తీసుకోవడానికి కారణం అక్కడ బీజేపీ ఈ మారు సునాయాసంగా ఎన్నికల్లో నెగ్గే అవకాశాలు లేవు. మూడేళ్ళ క్రితం నరేంద్రమోదీ ఢిల్లీకి మారిన తరువాత, వరుసగా ఇద్దరు ముఖ్యమంత్రులు వచ్చినా పార్టీకి గతకాలపు వైభవం రాలేదు. బలమైన ఓటుబ్యాంకు అనుకున్న పాటీదార్లు రిజర్వేషన్ వివాదంతో గుర్రుగా ఉన్నారు. ఉనా సహా అనేక పరిణామాలతో దళితులు కూడా దూరమైపోయారు. జీఎస్టీ కారణంగా వ్యాపారులు చిర్రుబుర్రులాడుతున్నారు. సుదీర్ఘకాలంగా అధికారంలో ఉన్నపార్టీ ఎదుర్కొనే సహజమైన ప్రభుత్వ వ్యతిరేకత మోదీలేని కారణంగా మరింత పోగుపడుతూ క్రమంగా కాంగ్రెస్ బలం పెంచింది. స్థానిక ఎన్నికల్లో విజయాలు కూడగట్టుకున్న కాంగ్రెస్ ఈ మారు రాష్ట్రం కచ్చితంగా తనవశమవుతుందని విశ్వసిస్తున్నది. యూపీనీ ప్రత్యక్షంగానూ, బీహార్‌ను పరోక్షంగానూ గెలుచుకున్న బీజేపీ గుజరాత్‌లో చతికిలబడితే అంతకంటే పరువునష్టం ఏమీ ఉండదు. ఈ దశలో తాను బలపడటం అసాధ్యం కనుక, కాంగ్రెస్‌ను బలహీనపరచడం, దానిని దిక్కుతోచని స్థితిలోకి నెట్టివేయడం బీజేపీకి ముఖ్యం. అహ్మద్‌పటేల్‌ను ఓడించడం ద్వారా కాంగ్రెస్‌ను మానసికంగా దెబ్బతీస్తే అసెంబ్లీ ఎన్నికల నాటికి అది నిస్తేజమైపోతుంది. బిహార్‌లో నితీశ్‌కుమార్ మాదిరిగానే గుజరాత్‌లో వాఘేలా నరేంద్రమోదీకి ప్రబల శత్రువు. కానీ, తమ భవిష్యత్తును కూడా ఫణంగాపెట్టి వీరే మోదీ–షాలను నిలబెడుతున్నారు. సామదానభేదదండోపాయాలతో ఎవరినైనా, ఏ రాష్ట్రాన్నయినా తన వశం చేసుకోగలుగుతున్నది ఈ జంట. అధికార విస్తరణ కోసం దేనికైనా సిద్ధపడుతున్న వీరినుంచి తమను తాము కాపాడుకోవడం విపక్షాలకు పెద్ద సవాలు. గుజరాత్ పరిణామాలు కాంగ్రెస్‌కు మాత్రమే కాదు, రాష్ట్రాల్లో అధికారంలో ఎన్డీయేతర పక్షాలన్నింటికీ బలమైన హెచ్చరిక.

ఆవులకు కనీస మద్దతు ధర

భరతవాక్యం



■ భరత్ ఝున్‌ఝున్‌వాలా

ఆవు గతంలో సమాజంలో అత్యధికులకు అనేక విధాల లబ్ధి సమకూరుస్తుండేది. లౌకిక ప్రయోజనాలకు విరుద్ధంగా మాంసం కోసం ఆవులను వధించే కొద్దిమంది నుంచి గోజాతికి ‘రక్షణ’ కల్పించారు. ఆ విధంగా ఆవు వధించకూడని ‘పవిత్ర’ జంతువుగా సమాజం దృష్టిలో గుర్తింపును, గౌరవాన్ని పొందినది.

మౌర్య చక్రవర్తుల నుంచి భారత గణతంత్ర రాజ్యం ఆవిర్భావం దాకా సమాజ ఆర్థిక కార్యకలాపాల్లో అనేక పెనుమార్పులు చోటుచేసుకున్నాయి. తాత ముత్తాతల కాలంలో వలే ఈ రోజుల్లో కూడా పొలాలను ఎద్దులతో దున్నడం లాభదాయకం కాదు. తక్కువ వ్యయంతో తక్కువ సమయంలో సువిశాల క్షేత్రాలను దున్నే సదుపాయం నేడు మనకు వున్నది. ఆవుల కంటే గేదెలే ఎక్కువగా చౌక పాలను సమకూరుస్తున్నాయి. హర్యానాలోని కర్నాల్ ప్రాంతపు రైతులు సంవత్సరానికి ఒక గేదె ద్వారా రూ.7,400 ఆదాయం పొందుతుండగా ఒక ఆవు నుంచి వారికి కేవలం రూ.5,100 రాబడి మాత్రమే వుంటుందని ఒక అధ్యయనంలో వెల్లడయింది. ఆవు పాలలో కంటే గేదె పాలలోనే కొవ్వు పదార్థాలు ఎక్కువగా వుంటాయి. ఇప్పుడు ఆవు కేవలం ఆధ్యాత్మిక ప్రయోజనాలు మాత్రమే సమకూరుస్తుంది. రైతుకు ఆవు ఆర్థికంగా పలువిధాలా నష్టదాయకంగా పరిణమించింది.

ఆవు నుంచి ఆధ్యాత్మిక ప్రయోజనాలు పొందుతున్నందుకుగాను అయ్యే వ్యయాలను ఎవరు భరించాలి? ఇది ఇప్పుడు మనముందున్న ప్రశ్న. మనం మన తల్లిదండ్రులను గౌరవిస్తున్నట్టుగా ఆవును కూడా గౌరవించాలని నిజాయితీపరుడైన గోరక్షకుడు ఒకరు నాతో అన్నారు. ఆర్థికంగా కష్టనష్టాలను భరించవలసివచ్చినప్పటికీ మన తల్లిదండ్రులను ఆదరిస్తున్న విధంగానే ఆవును కూడా, వ్యయనష్టాలు ఎటువంటివైనా భరించి ఆదరించాలని ఆయన అన్నారు. ఈ పెద్ద మనిషి మాటలతో నేను ఏకీభవిస్తున్నాను. భారతదేశపు ఆత్మ ఆధ్యాత్మికత కదా. ఆర్థిక ప్రయోజనాల కోసం ఈ ఆత్మౌన్నత్యం విషయంలో ఏ విధంగానూ మనం రాజీపడకూడదు. మన ‘ఆత్మ’ సదా సమున్నతంగా విలసిల్లాలి. అయితే వృద్ధులైన నా తల్లిదండ్రులను నా పొరుగింటి గృహస్థు పోషిస్తాడా? పోషించడు. పోషించాలని నేను ఆశించను కూడా. ఎందుకంటే నా తల్లిదండ్రులను నేను గౌరవించిన విధంగా అతడు గౌరవించడు. నా తల్లిదండ్రులను నేను ఆదరిస్తాను. వారి పోషణకయ్యే ఆర్థికభారాన్ని ఎన్ని కష్టనష్టాలకు గురైనా సరే భరిస్తాను.

ఆవులకు, ఎద్దులకు కనీస మద్దతు ధరను నిర్ణయించే విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టాలి. రైతులు ఉత్పత్తిచేస్తున్న వరి, గోధుమ ధాన్యరాశిని భారత ఆహార సంస్థ కొనుగోలు చేస్తున్న విధంగా, రైతులు అమ్మదలచుకున్న ఆవులు, ఎద్దులు అన్నిటినీ కౌ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు చేయాలి.

అయితే ఆవు రక్షణ భారాన్ని పూర్తిగా రైతు మీదనే వేయడం సమంజసం కాదు. హజ్, మానస సరోవర్ యాత్రలకు సబ్సిడీ ఇస్తున్న విధంగానే ఆవు పరిరక్షణకు కూడా ప్రభుత్వం సబ్సిడీలను సమకూర్చాలి. ఈ సబ్సిడీలకయ్యే ఆర్థిక భారాన్ని మొత్తం సమాజం తరపున ప్రభుత్వమే భరిస్తుంది. ఈ వ్యయాన్ని ప్రభుత్వం ఎట్టి పరిస్థితులలోను రైతుపై మోపలేదు. మోపదు. సమాజంలో అత్యధికులు ఆధ్యాత్మిక ప్రయోజనాలు పొందుతుండగా ఆవు పోషణ, పరిరక్షణ భారాలను వహించాలని రైతులను ఎవరైనా ఎలా అడగగలరు?

కనుక ఆవులకు, ఎద్దులకు కనీస మద్దతు ధరను నిర్ణయించే విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టాలి. రైతులు ఉత్పత్తిచేస్తున్న వరి, గోధుమ ధాన్యరాశిని ప్రభుత్వరంగ సంస్థ భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) కొనుగోలు చేస్తున్న విధంగా, రైతులు అమ్మదలచుకున్న ఆవులు, ఎద్దులు అన్నిటినీ భారతీయ ఆవు సంస్థ (కౌ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా – సీసీఐ) కొనుగోలు చేయాలి. దేశ ప్రజలకు సంపూర్ణ ఆహార భద్రత సమకూర్చేందుకై భారత ఆహార సంస్థ ఆర్థిక నష్టాలను సైతం భరించి తిండిగింజలను చౌకగా సరఫరా చేస్తుంది. అదే విధంగా కౌ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కూడా ఆవు పాలను ప్రజలకు చౌకగా సరఫరా చేయవచ్చు. వ్యవసాయ పనులకు ఎద్దులను చౌకగా సమకూర్చడం ద్వారా సన్నకారు చిన్నకారు రైతులకు తోడ్పడవచ్చు. ఇటువంటి ఉదార సహాయం వల్ల ప్రజలకు ఆధ్యాత్మిక ప్రయోజనాలు మరింత సమున్నతంగా సమకూరుతాయి.

అయితే రైతులే ఆవుల పోషణ భారం వహించి తీరాలని, తత్ఫలితంగా వచ్చే నష్టాలనూ భరించి తీరాలని నిర్దేశించడమంటే సంపన్నులకు ఆధ్యాత్మిక ప్రయోజనాలు సమకూర్చేందుకు పేదల నుంచి డబ్బులు తీసుకోవడమే అవుతుంది సుమా! ఇది సుసాధ్యమయ్యే పనికాదు. తన సొంత బిడ్డ ఆకలితో నకనకలాడుతున్నప్పుడు ఏ రైతైనా తన పశువులకు ఆహారాన్ని సమకూర్చడానికే ప్రాధాన్యమిస్తాడా? కన్న బిడ్డే అతనికి ముఖ్యం. అయితే తన పశువుల ఆకలి తీర్చడానికీ శ్రద్ధ చూపుతాడు. సమస్యకు పరిష్కారమార్గాన్ని తప్పక కనుగొంటాడు.

రైతులు తమ ఆవుల, గేదెల మగ సంతానాన్ని కొంతకాలం పెంచి ఆ తరువాత వాటిని వీధుల పాలు చేస్తుంటారు. ఈ అనాథ పశువులు అంతిమంగా కబేళాలకే చేరతాయి. గోజాతిని పరిరక్షించడం ఇలాగేనా? ఆవులను పోషించడం రైతులకు లాభదాయకంగా మారేలా చేసి తీరాలి. అప్పుడే గోజాతికి రక్షణ లభిస్తుంది. ఆవు పాలకు గిరాకీ పెరిగేందుకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలి. అలాగే ఆవు పాల ధరను విధిగా పెంచాలి. అప్పుడే గేదెలకు బదులుగా ఆవులను పోషించడం రైతులకు లాభదాయకమవుతుంది. పరిపూర్ణ ఆరోగ్యానికి అవసరమైన ఘన కొవ్వేతర పదార్థాలు (సాలిడ్ నాన్–ఫ్యాట్స్) ఆవు పాలలో పుష్కలంగా వుంటాయి. గేదె పాలలో వుండే కొవ్వు పదార్థాలు మంచి ఆరోగ్యానికి దోహదం చేయవు. ఆవు పాలు, గేదె పాల విషయంలో ముఖ్యమైన తేడాపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రభుత్వం పూనుకోవాలి. గోజాతి రక్షణకు తీసుకోవల్సిన మరో చర్య ఆవు పాల ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం. ఎద్దులు గతంలో వలే ఉపయోగకరంగా లేనందున ఆవుల పోషణ లాభదాయకంగా ఉండడం లేదు. దీనివల్ల ఆవు పాల ధర అధికంగా వుంటోంది. ఆవుల మగ సంతానాన్ని చంపివేసేందుకు అనుమతినిస్తే రైతులపై భారం తగ్గుతుంది. అలాగే పాలు ఇచ్చే వయసు దాటిన వృద్ధ ఆవులను సైతం కబేళాలకు తరలించడానికి అనుమతినివ్వాలి. ఇవి కఠినమైన నిర్ణయాలు. అయితే గోజాతిని పరిరక్షించాలంటే కఠోర నిర్ణయాలు అనివార్యం. ప్రభుత్వం పైన పేర్కొన్న చర్యలు తీసుకున్నప్పుడు ఆవు పాల ఉత్పత్తి వ్యయం తగ్గి, గేదెలకు బదులుగా ఆవులను పోషించేందుకు రైతులు శ్రద్ధ చూపేందుకు ఆస్కారముంటుంది.

(వ్యాసకర్త ఆర్థికవేత్త, బెంగుళూరు ఐఐఎం రిటైర్డ్ ప్రొఫెసర్)

డైనమోలు తిరగాలి, డైనమైట్లు పేలాలి!

యెప్పటికప్పుడు మనల్ని మనం మళ్లీ వొక చౌరస్తాలోనే కనుక్కుంటున్నాం. ప్రతి చౌరస్తా కొత్తదే. వెదుకులాట కూడా కొత్తగా వుండక తప్పదు. యింకా యెన్ని మలుపులు తిరిగితేనో గమ్యానికి చేరవ అవుతాం. మలుపులు మంచివే.

చౌరస్తాలు భలే బాగుంటాయి. పయనంలో కాస్త ఆగి సమీక్షించుకోడానికి చౌరస్తాలు పనికొస్తాయి. అటు నుంచొకరు యిటు నుంచొకరు వస్తారు. వాళ్ల కొన్ని అనుభవాలు వీళ్ల కొన్ని అనుభవాలు తెస్తారు. ఆ రణగొణ ధ్వనిలోంచి పుడుతుందొక కొత్త మాట. యేర్పడుతుందొక కొత్త దారి. నడవడం మళ్లీ మనకు యిష్టమవుతుంది.

మనిషి మరణిస్తాడు, మానవుడికి మరణం లేదంటాడు శ్రీశ్రీ. మానవుడనే స్పిసీస్‌కు చావు లేదని కవి హృదయం. ఈ స్పిసీస్ కూడా వొక అంతరించదగినదే, మానవుడు కూడా మరెవరో సూపర్ జీవులు వచ్చి అధిగమించదగిన జంతు విశేషమే అంటారు కొందరు. అలా అనుకుని ఆగిపోవడం... యెప్పుడో చచ్చిపోతామనుకుని యిప్పుడు వున్నదంతా భోగ విలాసాలకు తగలేయడం వంటి పిచ్చి యోచన.

మనం వుంటాం, యింకా వుంటాం. మానవుడికి మరణం లేదనే శ్రీశ్రీ వాక్కుకి అర్థం అదే. మరణం లేదు గాని, మానవుడికి పదే పదే జబ్బు చేస్తుంది. జబ్బు చేసిందంటే బతుకు సరైన దారిలో నడవడం లేదని అర్థం. కరెక్షన్ అవసరమని అర్థం. జబ్బుకు మరో పేరు సంక్షోభం.

పురోగామి శక్తులకు ‘నేడు’న్న స్థితి అవరోధం కావడమే సంక్షోభం. (దీన్నే వుత్పత్తి శక్తులకు వుత్పత్తి సంబంధాలు అవరోధం కావడం అని కూడా అనొచ్చు). యిటీవలి వరకు జరిగిన గాథను కాస్త మననం చేసుకుని, యీ కథలో రచయిత యెక్కడ బాగ్ డౌన్ అయ్యేడో చూసుకోడం బాగుంటుంది. అలా చూసుకోవలసిన సంక్షోభం వొకటి యివాళ మన ముందున్నది.

మోదీ సారు యిజ్రాయెల్ వెళ్లి, పాలస్తీనియన్ల మీద జరుగుతున్న దారుణాల గురించి యేమీ మాట్లాడకుండా, స్థానిక అణిచివేత మీద ఆధారపడిన యూదు వుద్యమాన్ని, సామ్రాజ్యవాదం యెత్తుగడల్లోని వొక ‘గడ’ అయిన యూదు రాజ్యావిర్భావాన్ని వేనోళ్ల పొగడడమే కాదు. ఆ దేశం వెళ్లిన మొదటి భారత ప్రధాని తానే అయినందుకు గర్వంతో కుర్తా చింపుకుని వచ్చేక మనకొక సంగతి తేటతెల్లం.

యివాల్టి సంక్షోభం యింకా చాన్నాళ్లుండబోతున్నది. యీ సంక్షోభంలో సొంత సంక్షేమం చూసుకునే వాళ్లకు ధోకా లేదు. బహుశా వాళ్ల వొక జీవిత కాలం యిలా గడిచినా గడవొచ్చు. తరువాత సంగతి తరువాత, తమకేల?

తమకేల అని అనుకోని వాళ్లకు యీ విజ్ఞప్తి.


మోదీ వెనుకనున్న పెట్టుబడి చాలా శక్తిమంతమైనది. యెందుకంటె అది సిగ్గువిడిచిన, బరితెగించిన పెట్టుబడి. మనల్ని మనకు అమ్మేసి అది మనకెంత లాభకరమో నిరూపించడానికి తగిన యంత్రాంగంతో పూర్తిగా సిద్ధమయ్యే వచ్చిందిది. వేట గాడు వేట సామగ్రి అంతా సిద్ధం చేసుకుని వచ్చాడు.

యిప్పుడు మనం వేటాడబడుతున్నాం. ప్రజలు వేటాడబడుతున్నారు. మధ్యతరగతి తన కాళ్ల కింద కొద్ది నేల కోసం, కొంత భ్రమాన్విత భద్రత కోసం, తనలో కొందరు పైకి యెగబాకడానికి వున్న అవకాశం కోసం, ఆ కొందరిలో నేనెందుకు వుండరాదనే పేరాశ కోసం.... కొత్త పెట్టుబడికి తానే వాహకుడూ, వందిమాగధుడూ అవుతున్నది.

‘వేయిపడగలు’ నవలలో ఆ వూరి మొదటి బ్రాహ్మణుడు స్పష్టంగానే చెప్పాడు. యెక్కడో టిప్పు సుల్తాన్ దోపిడీ యాత్రలో పాల్గొని తెచ్చిన డబ్బుతో పుట్టిన దేవాలయానికీ ఆ వూరికీ ఆ దోపిడీ డబ్బు పునాది అయితే, బ్రాహ్మణుడు/పూజారి దాని ప్రచారకుడు అని అంటారు విశ్వనాథ. యిక్కడ చాలా సుఖమైన వుద్యోగం తమకు తాము యిచ్చేసుకోడం పారదర్శకమే. యీ చాణక్యం యెంత ప్రాచీనమో అంత ఆధునికం, ‘వేయి పడగలు’ నవల యెంత ఆధునికమో అంత ప్రాచీనం అయినట్లు.

యిప్పుడు దేశాన్నేలుతున్నది ఆ కౌటిల్యపు పెట్టుబడి. యిది ‘క్రోనీ’ పెట్టుబడి. క్రోనీ అంటే చెలికాడు. యిది పాలకుల భుజం మీద చెయ్యివేసి, ఆలింగనం కూడా చేసుకుని తన ‘ప్రేమ’ను బహిరంగంగా ప్రకటించి మరీ దోచుకునే పెట్టుబడి. నీ మీద దోపిడీలో నిన్ను వొక భాగస్వామిని చేసే పెట్టుబడి.

మోదీ సారు అధికారం చేపట్టిన కొత్తలోనే... వినయం వుట్టి పడే మొహంతో నిలబడిన మోదీ, ఆయన భుజం మీద ధీమాగా చెయ్యేసి నుంచున్న అంబానీ ఛాయాచిత్రాన్ని మీరు చూసి వుంటారు. మొదట కాస్త బెట్టు చేసినా, పనిగట్టుకుని మోదీ యింటికి వెళ్లి, బొకే యిచ్చి వచ్చిన రతన్ టాటా చర్యలో వున్నదేమిటి? కొత్త అంబానీ, అదానీల ముందు పాత టాటాలు బిర్లాల వెనుకడుగును వారే అంగీకరించారనే వాస్తవం రతన్ టాటా చర్యలో చూడొచ్చు.



మొన్నటికి మొన్న అన్నిటికీ వర్తించే ‘జీఎస్టీ’ అనబడు మహత్తర ఆర్థిక సంస్కరణ నుంచి అంబానీ అధీనంలోని తైల సామ్రాజ్యానికి మినహాయింపు యివ్వడంతో... మనల్ని నిజంగా యేలుతున్నదెవరో తెలిసిపోవడం లేదూ?!

తెలుగు రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు రెండూ తమ ‘స్థానిక పెట్టుబడుల’తో పాటు కేంద్రానికి జీహుజూరనడానికి పరస్పరం పోటీపడడం గమనించే వుంటారు.

అంతా గప్ చుప్. సర్క్యూట్ పూర్తయ్యింది.

రాజకీయం, పెట్టుబడుల కొత్త చెలిమి కేవలం పాలకవర్గ రాజకీయాలలోనే కాదు. పాలిత రాజకీయాలలోనూ కనిపిస్తున్నది.

యీ యేడాది యాభయ్యేళ్ల నక్సల్బరీ పండుగ చేసుకుంటున్నాం. యాభయ్యేళ్ల క్రితం నక్సల్బరీ పోరు బద్దలయినప్పుడు పేదలు, నిరుద్యోగులు చాలా యెక్కువ, యేదో వొక పని, కొంచెం తిండి బట్టకు భరోసా వుండని మధ్య తరగతి అప్పుడు బాగా తక్కువ. యిప్పుడు పరిస్థితి మారింది.

యిప్పుడు ప్రపంచ సంపద (వరల్డ్ వెల్త్) పెరిగింది. కొంచెం కాదు. బాగా పెరిగింది. ప్రపంచ సంపద (వెల్త్) అంటే తిండి గింజలు, బట్టలు, యిళ్ల వంటి కనీసావసర వస్తుజాలం.

యివాళ వుత్పత్తి అయిన సంపదను ప్రజావసరాలకు అనుగుణంగా పంపిణీ చేస్తే ప్రపంచంలో తిండి, బట్ట, బడి, యిల్లు, ఆరోగ్యం లేని వారెవరూ వుండరు. పంపిణీ మాత్రమే యివాళ సమస్య. వుత్పత్తి కాదు. వుదాహరణకి యిండియా మరే దేశం నుంచి తిండి గింజలు దిగుమతి చేసుకోనక్కర్లేదు. అమెరికా మొక్కజొన్న, పాలపొడి మనకు ‘దానం’ చెయ్యక్కర్లేదు. తగినంత వుత్పత్తి వుంది.

పంపిణీలో కూడా చాలా మార్పు వుంది. అడుగు నుంచి వస్తున్న వొత్తిళ్లు, వుత్పత్తి పెరుగుదల దానికి కారణాలు.

కనీసావసరాలు అందుబాటులో లేని పేదలు యివాళ లేరని కాదు, వున్నారు, బాగా తక్కువ. అలాంటి పేదల సంఖ్య యెంత తక్కువ అంటే యిది సమర శీల పోరాటాలకు క్రిటికల్ మాస్‌ని యివ్వలేదు. వెంటనే అటో యిటో తేల్చాలని పోరాడే పేదలకు బదులు.... కొన్ని అసంతృప్తులతో పాలకులను ధిక్కరించే మధ్యతరగతి వాళ్ల సంఖ్య యివాళ ‘క్రిటికల్ మాస్’గా వుంది. అణిచివేత, దోపిడీ వంటి ఫిర్యాదులకన్న, తాము యింకా అంబానీ, అదానీ అంత వాళ్లం కాలేదనే రకం అసంతృప్తులే వీరిని కదిలిస్తున్నాయి.

దీన్ని మొదట గ్రహించింది మనం కాదు. పెట్టుబడి. దీనికి తగిన వ్యూహం రచించుకున్నది మనం కాదు. పెట్టుబడి. పెట్టుబడి యివాల్టి విజేత. ఆ రాజకీయాల ప్రతినిధి మోదీ.

యివాళ మన ప్రధాని యే క్యూబాకో వెళ్లడు. ‘పాలస్తీనా’కు వెళ్లడు. యిజ్రాయెల్‌కే వెళ్తాడు. నిన్నూ నన్నూ కావిలించుకోడు. నేరుగా డొనాల్డ్ ట్రంపును, ఆ తరువాత బెంజమిన్ నెతన్యాహును బిగియార కావిలించుకుంటాడు. మూడూ మతాలే. మూడింటిలో మధ్య తరగతికి వెంటనే నచ్చే సాంస్కృతిక విశేషం మతమే. మతం వొక తొడుగు. వొక బ్యానర్. యీ రాజకీయాల అసలు సారం మతం కాదు. ఆర్థిక ‘లాభమే’.

మనం ట్రంపు నోటి నుంచి వెలువడిన ‘న్యాస్టీ వుమన్’ అనే మాటను అరగదీస్తుంటాం. వాళ్లు మధ్య ప్రాచ్యంలో తమ ఆదాయ వనరులను పెంచి, పదిలపరుచుకునే పనులు చేసుకుంటూ వుంటారు. మనం... హిందూ, యిస్లాం మతాల గురించి వాదోపవాదాలుగా మాట్లాడుకుంటూ వుంటాం. వాళ్లు మన చర్చకు కాస్త ఆవుమాంసం కూడా యెరవేసి అడవులను, మైదానాలను, సముద్రాలను పిండుకుని వాళ్ల పశువులు దొడ్లలో నిలువ చేసుకుంటూ వుంటారు.

మనం ప్రభుత్వ పదవుల్లో చేరడం నీచమని వాటిలో చేరే వరకు అరిచి, ఆ పదవుల్లో చేరాక, ప్రభుత్వ పదవుల్లో వున్నాం కాబట్టి ప్రజా సమస్యలను పట్టించుకోలేమని సుతారంగా తప్పుకుంటూ వుంటాం.

మరీ యెక్కువ కోపమొచ్చిన వాళ్లం... లేదా కోపం యింకా చల్లారని వాళ్లం... తుపాకులు భుజానవేసుకుని అడవుల దారి పడుతూ వుంటాం. లేదా ఆ దారి పట్టే వాళ్లకు సూచిక బల్లలం, రిక్రూట్మెంట్ సెంటర్లం అవుతుంటాం. దోపిడీ చేసే వాళ్లకు కావలసింది కూడా అదే. అందరిదీ అయిన పర్యావరణ రక్షణ, నదుల సంరక్షణ వంటి పనులలో అడవి బిడ్డల జీవితాలు బలవుతుంటాయి. పర్యావరణ పరిరక్షణ, భూకంపాల నివారణ, నదులను కాపాడడం గిరిజనులకే కాదు, పట్టణ మధ్యతరగతి జీవులకే యెక్కువ అవసరం. వీళ్లు మాత్రం కడుపులో చల్ల కదలనివ్వరు. రోడ్లెక్కరు. వాళ్లను కదిలించాల్సిన లీడర్లకు అడవులకేగు పనులలో, అడవులకు పంపించే పనులలో తీరికలుండవు.

యెక్కడో యేదో తిరకాసు లేదూ?

విప్లవాలు అడవుల్లో కాదు... గ్రామాలు, పట్నాలు, నగరాలలోని మధ్య తరగతి జీవుల్లో కూడా జరగాలని అనిపించడం లేదూ?! సీను మారాలని అనిపించడం లేదూ. సీను మారకపోవడం వల్లనే చౌరస్తా నుంచి సరి దారి తొక్కలేమని, సీను మార్చి సరి దారి తొక్కాల్సి వుందని అనిపించడంలేదూ?!

తప్పదు. మన మధ్య డైనమోలు తిరగాలి. ఆలోచనల డైనమైట్లు పేలాలి. పట్టణాలు, నగరాలలోంచి కొత్త కదలికల కోసం లోకం యెదురుచూస్తున్నది.

■ హెచ్చార్కె

జనవాక్యం

వ్యాసాలు, ఉత్తరాలు పంపవలసిన మెయిల్: editpage@andhrajyothy.com

అవినీతి, అనైతికత రెండూ కవలపిల్లలు

మన దేశంలో అవినీతి ఆరోపణలకు అతీతులయిన రాజకీయ నాయకుల జాబితా తీస్తే అందులో మొదట కనబడే పేరు నితీశ్ కుమార్. అవినీతి మరకలు ఇసుమంతైనా అంటని వాళ్ళలో ఆయన ప్రథముడు. నీతి నిజాయితీలకు మారుపేరనిపించుకుంటాడని భావించి తల్లిదండ్రులు ఆ పేరు పెట్టి వుంటారేమో అని అనుకునేవాళ్లు కూడా వున్నారు. అయితే అదంతా నిన్న మొన్నటి దాకానే. ఇప్పుడు ఆయనా ఆ తానులో ముక్కే అని బాధపడుతున్నారు ఆయన అభిమానులు.

లాలూ వంటి అవినీతిపరుడైన రాజకీయ నాయకుడు అనుయాయులకో, బడాబడా కాంట్రాక్టర్లకో అధికారాన్ని అడ్డం పెట్టుకుని అడ్డమయిన పనులు చేసిపెట్టి కోట్లు దండుకుంటే, అటువంటివాళ్ళు రాజకీయాలకు చీడపురుగు వంటివాడని తీర్మానిస్తాం. మరి అలాంటి అధికారాలు అనేకం కలిగిన ముఖ్యమంత్రి పదవిని అనైతికంగా, అప్రజాస్వామికంగా దొడ్డిదారిన పొందితే అటువంటి వారిని యేమని పిలవాలి? అవినీతి ఎలాంటిదో అనైతికం అలాంటిదే. వేసుకున్న చొక్కా మార్చినట్టు, రాత్రికి రాత్రి ఏకంగా ఉత్తర దక్షిణాల వంటి రెండు పార్టీ కూటముల్లో ఒకదాన్ని ఒదిలి మరో దాంట్లో చేరిపోతే, దాన్ని సమర్థించడం ఏం ధర్మం.


అప్రజాస్వామిక పద్ధతిలో ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకోవడం గొప్పవిషయమూ కాదు, మన దేశానికి కొత్త విషయమూ కాదు. అలా గతంలో జరిగినప్పుడు ప్రజాస్వామ్య పునరుద్ధరణ పేరుతొ గగ్గోలు పెట్టిన వాళ్ళే ఈరోజు అలాంటి పనులకు పూనుకోవడం, అవినీతిపై చేస్తున్న యుద్ధంగా పేరుపెట్టుకుని వాటిని సమర్థించుకోవడం క్షంతవ్యం కాదు. అలా ఏర్పడ్డ ప్రభుత్వాలు అవినీతిరహిత పాలన అందివ్వవచ్చు. యేవో కొన్ని మంచి పనులు చేసి మంచి ప్రభుత్వాలు అనిపించుకోవచ్చు. కానీ ప్రజలెన్నుకున్న ప్రజాస్వామిక ప్రభుత్వాలు మాత్రం కానేరవు. లాలూ కానీ అతడి కుమారుడు కానీ చెడ్డవాళ్ళు అయితే వాళ్ళని తిరస్కరించాల్సింది ప్రజలే కాని వారి రాజకీయ ప్రత్యర్థులు కారు. ఇటువంటి నీతిబాహ్య చర్యలకు ప్రజాస్వామ్య ముసుగు తగిలించుకోవడం అంటే ఆ స్ఫూర్తిని అవహేళన చేయడమే. ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకోవడానికి అయినా, దించడానికి అయినా రాజ్యాంగంలో కొన్ని పద్ధతులు వున్నాయి. వాటిని తుచ తప్పకుండా పాటించడం వదిలేసి, వాటిల్లోని లొసుగులను వాడుకోవాలని చూస్తే తాత్కాలిక రాజకీయ ప్రయోజనాలు సిద్ధించవచ్చేమో కాని, శాశ్వతంగా అపకారం జరిగేది ప్రజాస్వామ్యానికే అనే అంశాన్ని గమనంలో వుంచుకోవాలి.

ఈరోజు గడిస్తే చాలు అనుకునేవాడు రాజకీయ నాయకుడు. రేపు ఎలా అని ఆలోచించేవాడు రాజనీతిజ్ఞుడు. బీహారు పరిణామాలు గమనిస్తుంటే మొదటి రకానికి దేశానికి లోటులేదనిపిస్తోంది.

– భండారు శ్రీనివాసరావు, హైదరాబాదు

వివక్షల భారతంలో విద్యాశిఖరం

ఎర్రటి ఎండల్లో ఎర్రదుబ్బ నేలల్లో పోడుగొట్టి, పాటిమట్టితో గట్టిన గుడిసెలో పాముల మధ్య తేళ్ళ మధ్య పారాడిన బాల్యం అది. తాతల తండ్రుల వలస బతుకుల్లో బ్రతుకు దెరువు కోసం ఎడ్ల కచ్చడం మీద ఉప్పమ్మా.. ఉప్పో.. గెనుసుగడ్డలో అని అరిచీ అరిచీ వంట్లో చమట ఉప్పు కని కెల్లా మార్చుకున్న బాల్యం అది. కట్టెగొట్టి, కంపగొట్టి, కట్టెలు నెత్తిన మోసి ఊడిపోయిన జుట్టుతో పాలి పోయిన జీవితంతో సోలెడు నూకల కోసం అగచాట్లు పడటం రాజూనాయక్ వారసత్వంగా పొందిన ఆస్తులు. సంచార జీవితాలు, వలస బ్రతుకులు ఆయన కుటుంబానివి. భూపాలపల్లి తండాకు చెందిన అతను ఆంగ్లమూ మరియు విదేశీ భాషల విశ్వవిద్యాలయం (ఇఫ్లూ)లో చదువు కోసం నమోదుచేసుకున్న రెండో ఆదివాసీ విద్యార్థి. రెండో గిరిజన అధ్యాపకుడూ అతడే. ఒక మారుమూల తండాలో పుట్టిన అతడు నేడు ప్రపంచంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఇన్‌స్టిట్యూట్ ఫర్ సౌత్ ఏసియన్ స్టడీ, యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాలో పోస్ట్ డాక్టోరల్ ఫెలోగా చదువు పూర్తి చేసుకొని భారతదేశానికి తిరిగి వచ్చాడు. ఈ సందర్భంగా ఆ గిరిజన పరిశోధకుడి పరిచయం ఈ తరానికి అవసరం అనిపించి ఈ ప్రయత్నం.



మాస్టర్స్ చేయడం కోసం ఇఫ్లూ మెట్లు ఎక్కాడు రాజూ నాయక్. ఇఫ్లూ వచ్చేనాటికి ఒంటిమీద ఒక జత, సంచిలో మరొక జత బట్టలు. హాస్టల్లో చోటు దొరకడానికి ముందు మూడునెలలు వారాసిగూడలో ఒక మిత్రుని ఇంట్లో ఉండి ఆ తర్వాత హాస్టల్లోకి వచ్చాడు. సగం గుడ్డలతో, చేతిలో సిగరెట్‌తో ఆడా మగా, అధ్యాపకుడూ–విద్యార్థి తేడా లేకుండా స్వేచ్ఛగా ఉండే అక్కడి వాతావరణంలో మొదటి తరం బడికిపోయిన ఎవరికయిన బెరుకు బెరుకుగానే ఉంటాది. విద్యపరంగా, ఆర్థికసామాజిక పరంగా రెండు ప్రపంచాల మధ్య అగాథాన్ని చూస్తాం అక్కడ. తెలుగు అన్నా, తెలంగాణ అన్నా అప్రకటిత వివక్ష పరివ్యాప్తం అయి ఉంటాది. విచిత్ర విపత్కరమైన ఆ వాతావరణంలో మొదటి ఏడాది పూర్తి చేయగలిగాడు కానీ రెండు నెలల సెలవుల్లో అందరూ ఇంటికి పోతుంటే బస్సు కిరాయికి డబ్బులు లేక హాస్టల్‌లో ఉండలేక ఇంటికి పోలేని సంకటిత స్థితి ఆయనది.

నాటి వరంగల్ జిల్లా భూపాలపల్లిలో డెబ్బయ్యో దశకం చివరి అంకంలో వెలమదొరల జీతగాడు అయిన విస్లావత్ లాలూనాయక్, కల్యా కడుపున రాజూ నాయక్ జన్మించాడు. తన తాత తండ్రులు వెట్టిలో బ్రతుకీడ్చారు. మహదేవపూర్ సమీప గిరిజన సంక్షేమ హాస్టల్లో పురుగుల జావతో బతుకు పోరాటం చేశాడు. ఒకవైపు అటవీ ప్రాంతంలో అన్నల పలకరింపులు. తరగతిగదిలో తనతో కలిసి చదువుకొన్న ఇరవై మంది అసహజంగా కనుమరుగయ్యారు. గ్రామంలో అంబేడ్కర్ సంఘాల సహచర్యం చదువు విలువ తనను వరంగల్‌కు పంపింది. సంక్షేమ హాస్టళ్ళ చదువులలో ఏరుకున్న పరిగగింజల్లాంటి నాలుగు అక్షరాల సంచిలో వేసుకొని వసతుల లేమి, కొరవడిన అధ్యాపకత్వం, నిర్దేశం లేని నిరర్థకం అయిన చదువులు కేవలం రాజూ నాయక్ మాత్రమే కాదు నాటికి ఎవరినీ సంస్కరించలేదు. ఆ వైఫల్యాలే ఎనభయ్యో దశకంలో వందలాది మంది తమ భవిష్యత్‌ను గ్రామాలకు తరలండిలో చూసుకున్నారు. కానీ రాజూ నాయక్ తన బ్రతుకు ప్రయాణం సీఫెల్ వైపు మళ్ళించాడు. కేంద్రీయ విశ్వవిద్యాలయం బహుళ సంస్కృతుల కలబోత. సంపన్న వర్గాల పిల్లలు స్వేచ్ఛగా తనువు పులకింతలతో అరేసుకొనిపారేసుకొని ట్విట్టర్ పిట్టల్లా ఎగిరిపోతారు. తండాల, గూడేల పిల్లలు వచ్చీరాని ఆంగ్లంతో, ట్విట్టర్ పిట్టల ముందు న్యూనతతో, నాలుగు ఇంగ్లీషు ముక్కలు జేబులో వేసుకుంటారు. అది పూడ్చలేని సాంస్కృతిక అఘాతం.

మండల్ కమిషన్ దేశ మేధో సమాజంలో ఉన్నత విశ్వవిద్యాలయాలలో ఒక నిట్టనిలువు చీలిక తెచ్చింది. ఉన్నత విశ్వవిద్యాలయాలలో వెనకబడిన కులాలకు తెగలకు రిజర్వేషన్ అనుకూల వ్యతిరేక వైరి వర్గాలుగా చీలిక ఏర్పడిన సంధి దశలో రాజూనాయక్ తన ఉన్నత విద్యను కేంద్రీయ విశ్వవిద్యాలయంలో మొదలు పెట్టాడు. అదే దశలో భంగ్యా భూక్యా, జంగం చిన్నయ్య, గుండెమెడ సాంబయ్య లాంటి వాళ్ళు ప్రపంచవ్యాప్తంగా పేరుమోసిన విశ్వవిద్యాలయాలలో తమదయిన ఒక సాహిత్య సాంస్కృతిక, పరిశోధనా ఒరవడిని వేస్తున్నారు. మరో వైపు గుజరాత్ నరమేధం లాంటి కాషాయ కుట్రలూ విశ్వవిద్యాలయాలను తాకాయి. ఒక విధంగా అది సంధి దశ, మరో రకంగా దళిత బహుజన విద్యార్థుల సంఘటిత, ప్రత్యామ్నాయ పోరాట రూపాలు విద్యార్థుల్లో మమేకం అవుతున్న దశ. ఇంకో వైపు ప్రాంతీయ, లింగ అస్తిత్వ వేదనలతో వచ్చిన చైతన్యం విశ్వవిద్యాలయాలలో ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఇంతటి సంక్షుభిత దశలో ఒక తరం ఉన్నత విద్యాలయాలలోకి ప్రవేశించింది.

ఆనాటికి సీఫెల్ ఒక వింత ప్రపంచం, ఎంతో మంది విదేశీయులతో అలరాలే నేల అది, నాడు యూరో సెంట్రిక్ ఆలోచనలతో కుళ్ళి కునారిల్లుతున్న దశ అది. యూరోపియన్ ఆధారిత చరిత్ర, సంస్కృతులతో అలరారుతూ కేవలం భాషా నైపుణ్యాలు మాత్రమే వండివార్చే ఒక యాంత్రిక అకడమిక్ వాతావరణంలో మా తరం అక్కడకివచ్చింది. సీఫెల్ ఒక ఏక ధ్రువ ప్రపంచం. దేశవాళి కళలూ, సంస్కృతులూ అంటరానివి. అక్కడ చదువుతున్న చదువు తెలుగు సమాజ లోకానికి వందేళ్ళ ముందు ఉంది. కానీ కోయ, లంబాడ, కులపురాణాలు, చిందు యక్షగానాలు, వీధిభాగవతాలు పరిశోధనా అంశాలుగా మార్చడానికి మాతరం యుద్ధమే చేసింది. అంతకాలం విశ్వవిద్యాలయాల్లో చదువుకుంటున్న పాఠాలు మనవి కాని మన చరిత్రలు. కోల్పోయిన పేజీల కోసం వెతుకులాటల మధ్య కుల చరిత్రలు, పురాగాథలు పరిశోధనాత్మక అంశాలుగా మారడానికి మేము యుద్ధమే చేసాం. లంబాడా కులగాథలు, ‘భాట్’ పురాగాథల మీద పరిశోధన చేసిన అతికొద్దిమంది ఆదివాసీ విద్యార్థి పరిశోధకుల్లో రాజూనాయక్ ఒకడు. ఈ రాష్ట్రంలో 1980ల తర్వాత మారిన అధికార మార్పిడి కొన్ని సంక్షోభాలను సృష్టించింది. కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ విద్యను కుదేలు చేసాయి. ఆ అసంతృప్తి కొందరు ప్రత్యామ్నాయ రాజకీయాల వైపు మళ్ళేలా చేసింది. విశ్వవిద్యాలయాలు పోరాట క్షేత్రాలు అయ్యాయి. ఆ మార్పుని పాలకులు జీర్ణం చేసుకోలేక పోయారు. వందలాది అధ్యాపక ఖాళీలు మా తరాన్ని వెక్కిరించాయి. మేము సాంస్కృతికంగా లేవనెత్తిన ప్రశ్నలను పాలకులు ప్రమాదకరంగా చూసారు. వీటి పర్యవసానమే కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో బలవన్మరణాలు, నిర్బంధాలు. ఇన్ని నిర్బంధాలలోనూ అననుకూల పరిస్థితులలోనూ నెత్తిన కత్తి వేలాడుతుండగా ఉన్నత విద్యనూ డాక్టరేట్ పట్టానూ పొందారు. వాళ్ళు కేవలం తరగతి గదికే పరిమితం కాలేదు, మండల్ వెలుగు, చుండూరు, కారంచేడు గాయాలు రగిల్చిన కసి విశ్వవిద్యాలయాలను మానవీయంగా మార్చేందుకు పోరాట రూపాలు అయ్యాయి. భూపాలపల్లి తండా వలస కూలీ కొడుకు సెంట్రల్ యూనివర్సిటీలో అధ్యాపకుడిగా, యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాలో పోస్ట్ డాక్టోరల్ ఫెలోగా మారడానికి, ముళ్ళ బాటను చదువుల బాటగా మార్చడానికి ఇంతటి విపత్కర పరిస్థితులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇది కేవలం ఒక తండా బాలుడి కథ కాదు. గడిచిన రెండు దశాబ్దాలుగా ఒక తరం బ్రతుకు యుద్ధంలో అనుభవించిన మానసిక ఉక్కపోత. గెలిచారో ఓడారో తెలియని అంతర్ బాహిర్ యుద్ధం వెనక ఉన్న కథ. నువ్వు, నీ కులం, నీ అస్తిత్వం, సంస్కృతి బహిష్కృతం అయినప్పుడు నిటారుగా నిలబడడమే గొప్ప అయిన సంక్షుభిత కాలంలో బ్రతుకు సమరంలో సొంత గొంతుకలతో మాట్లాడుతున్నారు. రాజూ నాయక్ దిగ్విజయంగా చదువును ముగించి వివక్షల భారతానికి సోమవారం రాత్రి తిరిగి వచ్చాడు. వాస్తవానికి అసలు యుద్ధం ఇప్పుడే మొదలయింది.

భూపాలపల్లి తండా వలస కూలీ కొడుకు సెంట్రల్ యూనివర్సిటీలో అధ్యాపకుడిగా, యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాలో పోస్ట్ డాక్టోరల్ ఫెలోగా మారడానికి, ముళ్ళ బాటను చదువుల బాటగా మార్చడానికి విపత్కర పరిస్థితులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇది కేవలం ఒక తండా బాలుడి కథ కాదు. గడిచిన రెండు దశాబ్దాలుగా ఒక తరం బ్రతుకు యుద్ధంలో అనుభవించిన మానసిక ఉక్కపోత.

■ డాక్టర్ గుర్రం సీతారాములు

నవ్య

కుటుంబ కదంబం

ప్రవాస కిరణం



అమెరికన్ తెలుగు పిల్లల నాద నీరాజనం



అమెరికాలోని అట్లాంటాలో అన్నమయ్య, త్యాగయ్య, పురందరదాసు, ముత్తుస్వామి దీక్షితార్ కీర్తనలు చిన్నారుల గళాల నుంచి వినపడుతున్నాయి ఇప్పుడు...! అదేంటి అని ఆశ్చర్యపోతున్నారా? నిజం. అక్కడ స్థిరపడ్డ మన తెలుగు కుటుంబాలకు చెందిన చిన్నారులు భారతీయ సంగీతాన్ని విదేశీ గడ్డపై విన సొంపుగా ఆలపిస్తున్నారు. ప్రశంసలు అందుకోవడమే కాదు... తిరుపతిలోని వెంకటేశ్వర స్వామి ఎదుట పాడే సువర్ణ అవకాశాన్ని చేజిక్కించుకున్నారు. ఎస్‌విబిసి చానల్ నిర్వహించే 'నాద నీరాజనం' కార్యక్రమంలో తమ కీర్తనలతో శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు. ఈ చిన్నారుల విజయం వెనుక ఉన్న వ్యక్తి ఎవరో తెలుసా... స్వాతి కరి. అమెరికాలో మన సంగీతం, సంస్కృతిని విస్తరింపజేస్తున్న ఆమె ప్రయాణం ఆసక్తికరం.

అట్లాంటా ఇంట... అన్నమయ్య పాట!



స్వాతి కరి

స్వాతి కరి తెలుగింటి ఆడపడుచు. ఆమెది హైదరాబాదు. చదువుకోసం అమెరికాకు వెళ్లిన ఆమె శ్రీకాంత్ కరిని వివాహం చేసుకుని అట్లాంటాలో స్థిరపడ్డారు. పదిహేను సంవత్సరాల నుంచి అక్కడే ఉంటున్నారు. గ్రీన్ కార్డు వచ్చిన కుటుంబం వాళ్లది. స్వాతి సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగిని. విదేశాల్లో ఉన్నా స్వదేశీ సంస్కృతి, సంగీతం, సంప్రదాయాలను ఆమె మరవలేదు. చదివింది ఇంజనీరింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అయినా.. సంగీతమంటే స్వాతికి ప్రాణం. ఆకాశవాణి సంగీత కళాకారిణి అయిన ఆమె బండి శ్యామల, బాలా త్రిపుర సుందరి, ప్రతిమ శశిరేఖల వద్ద ఎనిమిదేళ్ల పాటు సంగీతంలో శిక్షణ పొందారు.

సంగీతం మీద ఇష్టంతో...

చేస్తున్నది సాఫ్ట్‌వేర్ జాబ్... పైగా ఎంతో ఒత్తిడితో కూడుకున్న వృత్తి. మరోవైపు కుటుంబ బాధ్యతలు. ఖాళీ సమయం దొరకడం గగనం. అలాంటి పరిస్థితుల్లో స్వాతి చూపు సంగీతంపై ఎలా పడింది? "మొదటి నుంచి నాకు సంగీతంలో పైకి రావాలని కోరిక ఉండేది. అందుకే స్వదేశం వీడినా...సంగీతంపై నాకున్న దాహం మాత్రం పోలేదు. పైగా మొదటి నుంచి నాకు ఏదో చేయాలనే తపన బాగా ఉండేది. ఇక్కడ ఉద్యోగం, కుటుంబ బాధ్యతల ఒత్తిడితో నలిగిపోతున్న ఆడవాళ్లకు ప్రశాంతతను ఇచ్చే పని చేస్తే బాగుండుననిపించింది. అప్పుడే ఉద్యోగం, కుటుంబ బాధ్యతల వల్ల తలెత్తే ఒత్తిడి నుంచి ఆడవాళ్లకి సాంత్వన నిచ్చేది సంగీతమేనని అనిపించింది. అందుకే సంగీతాన్ని నాలాంటి ఆడవాళ్లకే కాకుండా చిన్నారులకు కూడా నేర్పిస్తే బాగుంటుందనిపించింది. నా భర్త శ్రీకాంత్ కూడా నా ఆలోచన బాగుందన్నారు. ఇద్దరం చర్చించుకున్నాం. పెద్దలతోపాటు పిల్లలకు కూడా సంగీతం 'రుచి' చూపించాలనుకున్నాం. ఆ ఆలోచనతోనే 'సరస్వతి మ్యూజిక్ అకాడమీ'ని 2013లో స్థాపించాను" అని స్వాతి చెప్పారు.

సర్టిఫికేట్లు కూడా ఇస్తారు..

సరస్వతీ మ్యూజిక్ అకాడమీకి 'సిలికాన్ ఆంధ్ర'కు చెందిన 'సంపద' సంస్థ గుర్తింపు ఉంది. హైదరాబాదులోని తెలుగు విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న 'సంపద' ద్వారా తమ దగ్గర సంగీతంలో శిక్షణ పొందిన వారికి అర్హతా సర్టిఫికేట్లను కూడా చిన్నారులకు స్వాతి అందిస్తున్నారు. అలా తానందిస్తున్న సంగీత శిక్షణకు ఒక ప్రామాణికతను కలుగజేయడంలో కూడా స్వాతి సక్సెస్ అయ్యారు.

అక్కడి పిల్లలకు సంగీతం నేర్పడానికి స్వాతి చాలానే కష్టపడ్డారు. "మొదటే శాస్త్రీయ సంగీతం మొదలెడితే పిల్లలు ఆసక్తి చూపరు. అందుకే లలిత సంగీతం పాటలను నేర్పించడం ప్రారంభించాను. వీకెండ్స్ పూర్తిగా ఈ పని మీదే మనసు లగ్నం చేసేదాన్ని. అలా పిల్లలకు భక్తిగేయాలు, వాగ్గేయకారులు సమకూర్చిన కీర్తనలు నేర్పించడం మొదలెట్టాను. ఇక్కడి మహిళలకు, పిల్లలకు సంగీతం నేర్పాలనే ఆలోచన రావడానికి మరో కారణం కూడా ఉంది. అమెరికాలో పండుగలు, పబ్బాలప్పుడు చాలామందిమి కలుస్తుంటాము. అప్పుడు నేను వినిపించే సంగీతం, వాగ్గేయకారుల కీర్తనలు విని చాలామంది మహిళలు స్వదేశంలో ఉన్నామన్న అనుభూతికి లోనయ్యేవారు. నాతోపాటు వాళ్లు కూడా ఉత్సాహంగా గళం కలిపేవారు. వారిలోని ఆ ఆసక్తి నాలో ఎంతో ఆనందాన్ని రేకెత్తించింది. నేను కూడా వారిని పాడమంటూ బాగా ప్రోత్సహించే దానిని. అప్పుడే నాకు ఇంకో ఆలోచన కలిగింది. ఇక్కడి తెలుగు పిల్లలకు సంగీతం నేర్పించడం ద్వారా మన సంస్కృతి, కళా సంపద గురించి వారికి తెలుస్తుందనిపించింది"అన్నారామె. అలా ఎనిమిదేళ్ల పాటు తాను తీసుకున్న కర్ణాటక సంగీత శిక్షణను ఒక సామాజిక లక్ష్యానికి ఉపయోగించాలని స్వాతి నిశ్చయించుకున్నారు. అక్కడి పిల్లల తల్లితండ్రులు కూడా తమ చిన్నారులకు సంగీతంలో శిక్షణ ఇవ్వవలసిందిగా స్వాతిని కోరారు. అలా పెద్దల్లోనే కాదు ఆబాలగోపాలంలో సంగీతంపై ఇష్టాన్ని పెంపొందించడంలో స్వాతి కృతకృత్యులయ్యారు.



ఇంగ్లీషులో రాసి...

సరస్వతి మ్యూజిక్ అకాడమీ ద్వారా ఆసక్తి ఉన్న అక్కడి తెలుగు మహిళలకు, చిన్నారులకు ఉచితంగా సంగీతాన్ని చెప్పడం ప్రారంభించారామె. "అమెరికాలోనే పుట్టి పెరిగిన తెలుగు పిల్లలకు తెలుగు భాష అంతంత మాత్రంగానే వస్తుంది. తెలుగు రాయలేరు. చదవలేరు. అందుకే వారికి సంగీతం నేర్పించడానికి చాలానే కష్టపడ్డాను. వాళ్లకి నేర్పించే కృతులను మొదట ఇంగ్లీషు లిపిలో రాసి, ఆ తర్వాత దాన్ని వారికి నేర్పించేదాన్ని. అంతేకాదు ఆ కృతిని చిన్నారులకు నేర్పించే ముందు దాని పూర్వాపరాలను, అర్థాలను, భావాలను, వాటి సృష్టికర్తల ప్రాముఖ్యాన్ని ఇంగ్లీషులో వారికి అర్థమయ్యేలా చెప్పి సాధన చేయించేదాన్ని. నా సంగీతం క్లాసు ఒక గంట ఉంటుంది. పిల్లల్లో సంగీతంపై ఆసక్తి పెరగడానికి తొలుత 15 నిమిషాలు లైట్ మ్యూజిక్ చెప్పేదాన్ని. తర్వాత45 నిమిషాలు శాస్త్రీయ సంగీతం నేర్పేదాన్ని. మొదట మా అమ్మాయి శ్రావణి మీద ఈ ప్రయోగం చేసాను. కారులో ప్రయాణిస్తూ తనకు సంగీతం నేర్పించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. మా అమ్మాయి విషయంలో సక్సెస్ కావడంతో మిగతా పిల్లలకు కూడా నేర్పించగలననే ఆత్మవిశ్వాసం వచ్చింది. చిన్నారులు కూడా చెప్పింది వెంటనే గ్రహించి ఎంతో కృషి చేసి కీర్తనలు, పాటలు నేర్చుకున్నారు. ఇప్పటి వరకూ 400 మందికి సంగీతంలో శిక్షణ ఇచ్చాను. వీళ్లల్లో 8 ఏళ్ల వయసు వారి నుంచి 55 సంవత్సరాల వారి వరకూ ఉన్నారు. తెలుగులో పట్టు లేకున్నా కూడా పిల్లలు సంగీతాన్ని బాగానే ఆకళింపుచేసుకున్నారు. నా శిష్యులతో కలిసి వివిధ వేదికలపై గళార్చనలు నిర్వహించాను. బృందగానాలను చేయించాను. అట్లాంటాలోని వివిధ ప్రాంతాల్లో దశగళార్చన, అర్ధశతగళార్చన, శతగళార్చన వంటివి చేయించా. తానా, నాటా, ఆటా వంటి సంస్థల సహాయసహకారాలతో పిల్లలు, పెద్దలతో బృందగానాలను పలు చోట్ల నిర్వహించాం. 'హిందూ టెంపుల్ ఆఫ్ అట్లాంటా' వంటి వాటిల్లో కూడా బృందగానాలు నిర్వహించి ఎందరో ప్రశంసలు పొందాం" అని స్వాతి చెప్పారు.

తిరుమలలో వాగ్గేయకార వైభవం

'నాద నీరాజనం' కార్యక్రమంలో 'వాగ్గేయకార వైభవం' థీమ్‌గా తీసుకుని పదకొండుమంది ప్రముఖ కంపోజర్ల కీర్తనలు పాడారు. ఉత్తుక్కాడు వెంకట సుబ్రమణ్య అయ్యర్, త్యాగరాజు, శ్యామ శాస్త్రి, దీక్షితార్, రామదాసు, పురందరదాసు, సదాశివ బ్రహ్మేంద్ర, అన్నమయ్య తదితరుల కీర్తనలు ఆలపించారు. వాటితోపాటు హిందుస్తానీ భజనను స్వాతి ప్రత్యేకంగా పాడారు.

సాధనతో సాధ్యం...

అమెరికా నుంచి వచ్చి తిరుమలలో ఈ కార్యక్రమంలో పాల్గొనడం నాకెంతో ఎగ్జయిటింగ్‌గా అనిపించింది. పాటలు నేర్చుకునేటప్పుడు లిరిక్స్ పలకడానికి బాగా కష్టపడ్డాను. పైగా కొన్ని కీర్తనలు, సంస్కృతంలో ఉండడం వల్ల సరిగా పాడగలనా అని భయమేసింది. ఎందుకంటే తెలుగే సరిగా రాదు. సంస్కృతం కదా... ఇంకా కష్టంగా ఉంటుంది. అయినా సాధనతో ఏదైనా సాధ్యమవుతుందని తెలుసుకున్నాను...

-**శ్రావణి**, అట్లాంటా

వెంకన్న ఎదుట అవకాశం...

స్వాతి చేస్తున్న నిర్విరామకృషికి తిరుమల తిరుపతి దేవస్థానం వారి ప్రోత్సాహం లభించింది. టిటిడి వారి శ్రీ వెంకటేశ్వర భక్తిఛానల్ (ఎస్‌విబిసి)లో నాద నీరాజనం కార్యక్రమంలో చిన్నారులు, మహిళలతో బృందగానం చేసే అపూర్వ అవకాశం లభించింది. 'వాగ్గేయకారుల వైభవం' పేరిట 11 మంది సంగీత విద్వాంసుల కృతులను స్వాతితో కలిసి 25 మంది ఆలపించారు. ఈ బృందంలో 17 మంది బాలబాలికలు ఉన్నారు. ఇటీవల ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారమై పలువురి ప్రశంసలను అందుకుంది. ఈ కార్యక్రమం కోసం అట్లాంటా నుంచి మొత్తం 18 కుటుంబాలు ఇక్కడకు తరలిరావడం విశేషం. "మేము చేసిన బృందగానాల వీడియోను ఎస్‌విబిఎస్ ఛానల్‌కు అందజేశాం. వాటిని చూసి మాకు తమ ఛానల్‌లో పాడే సదవకాశాన్ని ఇచ్చారు" అని స్వాతి తెలిపారు.

"ఈ కార్యక్రమంలో మొత్తం 13 కీర్తనలు పాడాం. దీని కోసం ఆరేడు నెలల పాటు పిల్లలు, పెద్దలు సుదీర్ఘ సాధన చేశారు. సాక్షాత్తు ఏడుకొండలవాడి ముంగిట పాడే మహాద్భాగ్యం కలగటం మా అందరికీ ఎంతో ఆనందంగా ఉంది. పిల్లల ఆనందం అయితే మాటల్లో చెప్పలేను. భవిష్యత్తులో కూడా సంగీత పరంగా మరిన్ని ప్రయోగాత్మక కార్యక్రమాలను చేపట్టాలనుకుంటున్నాను' అని స్వాతి చెప్పారు.

• **నవ్య డెస్క్**



దేవుడిచ్చిన అదృష్టం..

'నాద నీరాజనం' కార్యక్రమంలో పాల్గొనడం మా అదృష్టం. దైవ కృప వల్లే ఈ అవకాశం పొందగలిగాను. చిన్నప్పటి నుంచి సంగీతం వినేదాన్ని. ఆ ఆసక్తితో స్వాతి గారి దగ్గర లైట్ మ్యూజిక్ నేర్చుకోవడం మొదలెట్టాను. గమకాలు, స్వరాలు కొద్దిగా కష్టంగా అనిపిస్తుండేవి. స్వాతిగారు వాటిని ఎప్పటికప్పుడు కరెక్టు చేసి బాగా శిక్షణ ఇచ్చారు. మా కుటుంబం 10 సంవత్సరాల నుంచి అట్లాంటాలో ఉంటోంది. ఇక్కడే చదువుకున్నాను. లెక్కల టీచర్‌గా పనిచేస్తున్నాను.

- **గాయత్రి**, అట్లాంటా

బ్యూటీ

రంగేస్తున్నారా...

- స్టయిల్ కోసమని కొందరు, తెల్లజుట్టు కనబడకుండా మరికొందరు - ఇలా దాదాపుగా అందరూ జుట్టుకు రంగు వేయడం అనేది పెరిగిపోయింది. అంతా బాగానే ఉంది గానీ వీటివల్ల క్యూటికిల్ డ్యామేజ్ అవుతుంది. జుట్టు చిట్లిపోతుంది. చిక్కులు పడుతుంది. మెరుపు కోల్పోయి నిర్జీవంగా తయారవుతుంది.
- మరి దెబ్బతిన్న క్యూటికిల్‌ను బాగు చేయడం ఎలా? సింపుల్ పద్ధతి ఒకటి ఉంది. అదేంటంటే క్రమం తప్పకుండా నూనెతో తలకు మర్దన చేయాలి. దీన్నే డీప్ కండిషనింగ్ ట్రీట్‌మెంట్ అనొచ్చు. దీన్ని బ్యూటీపార్లర్‌లలో కూడా చేస్తారు.
- తలకు నూనె పెట్టకుండా తలస్నానం చేయడం వల్ల కూడా జుట్టు పొడిబారుతుంది. రంగు కూడా త్వరగా పోతుంది. అందుకని జుట్టుకు రంగు వేసుకునే వాళ్లు కొన్ని జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి.



కొత్తగా



హామ్ బర్గర్ స్ట్రా!

జపాన్‌లో 'హామ్ బర్గర్ స్ట్రా' ట్రెండ్ హల్‌చల్ చేస్తోంది. ఇదేమీ కొత్త విషయం కాదు. సాధారణంగా మనం కూల్ కాఫీ, మిల్క్‌షేక్స్, జ్యూస్‌లను స్ట్రా వేసుకుని తాగుతాం. అయితే తాజాగా గ్లాసుపైన ఓ బర్గర్‌ను ఉంచి.. ఆ బర్గర్ మధ్యలో స్ట్రా ఉంచి.. గ్లాసు లోపలి జ్యూస్ తాగుతున్నారు. ఓ తుంటరి చెఫ్ ఇలా వెరైటీగా బర్గర్ మధ్యలోంచి వచ్చిన స్ట్రా పుల్లతో మిల్క్‌షేక్ తాగాడట. కొందరు ఇలా సరదాగా ప్రయత్నించారు. జపాన్ యువత హామ్ బర్గర్ స్ట్రా ట్రెండ్‌ను ఫాలో అవుతుండటంతో ప్రముఖ హోటళ్లు, కాఫీ షాప్, పిజ్జా హట్స్.. ఇలాగే ఫాలో అవుతున్నాయట. మొత్తానికి ట్రెండ్‌కు వేళాపాళ, రీజన్ అంటూ ఉండవనే విషయం అర్థమవుతోంది.

కొత్త కోణం



బుద్ధం శరణం... అక్షరం!

"బుద్ధుడు నడిచిన నిర్వాణ (ముక్తి) పథంలో నాకు ప్రయాణించాల"ని ఉందంటోంది విలక్షణ నటుడు కమల్‌హాసన్ కూతురు అక్షరాహాసన్. అసిస్టెంట్ డైరెక్టర్‌గా, నటిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న అక్షర.. బౌద్ధ ధర్మంలో ప్రశాంతతను గుర్తించానని వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో ఆమె బౌద్ధ మతంలోకి మారిందన్న వార్తలు గుప్పుమన్నాయి. దీనిపై కమల్ సోషల్ మీడియాలో కూతురితో స్పందిస్తూ.. "హాయ్ అక్షూ! నువ్వు మతం మార్చుకున్నది నిజమేనా? అది నిజమైనా నిన్ను ప్రేమిస్తాను. మతం కన్నా ప్రేమ విశ్వజనీనమైనది. నీ జీవితాన్ని ఆస్వాదించు. లవ్ యువర్ బాపు" కామెంట్ చేశాడు.

అక్షర మాత్రం తానింకా మతం మార్చుకోలేదని క్లారిటీ ఇచ్చింది. అయితే బౌద్ధ మతాన్ని విశ్వసిస్తున్నట్టు తెలిపింది. బౌద్ధ ధర్మంలోని జీవన విధానం తనకు నచ్చిందని పేర్కొంది. "నా స్నేహితుడు బౌద్ధ ధర్మాన్ని పాటిస్తున్నాడు. అతనితో, మా తల్లితండ్రులతో చర్చించడం ద్వారా ఎంతో తెలుసుకోగలిగా!" అంటోంది అక్షర. తానింకా నాస్తికురాలిననే చెప్పుకున్న ఆమె. బౌద్ధం విషయంలో మాత్రం పట్టువిడుపులు ప్రదర్శిస్తోంది.

"గౌతమ బుద్ధుడు తనను తాను దేవుడిగా ప్రకటించుకోలేదు. ముక్తి సాధనకు ఒక ప్రత్యేకమైన పథాన్ని ఎంచుకున్నాడాయన! నా సొంత మార్గంలో నేనూ ఆ పథాన్ని చేరుకోవాలని అనుకుంటున్నాను" అని బౌద్ధంపై తనకున్న ఆసక్తిని తెలియజేసింది అక్షర. చేసిన తప్పుల నుంచి కొత్త పాఠాలు నేర్చుకుని ముందుకుసాగాలని అంటోందామె. "ఈ రోజు నేను చాలా ప్రశాంతంగా ఉన్నాను. బౌద్ధ ధర్మం నా జీవితాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతుంది. ఇప్పుడు నేను చాలా సంతోషంగా ఉన్నాను. బుద్ధుడిని దర్శిస్తానన్న నమ్మకం నాకుంది' అని చెప్పింది అక్షర.

ఆయుర్వేదం



"కాసేపు నడవగానే కాళ్లు గడగడా వణకడం, ఏ చిన్న బరువు లేపినా చేతులు జివ్వున లాగేయడం ఏమిటిదంతా?
ఏ రోజుకారోజు ఇక ముందు ఎందుకూ పనికి రానేమోననే భావన పెరిగిపోతోంది.
ఇలా అయితే ముందున్న జీవితాన్నంతా ఈడ్చేదెలా?"
నరాల పటుత్వం కోల్పోయిన వాళ్ల నరకం ఇలానే ఉంటుంది!

నరాల పటుత్వానికి ఏం చేయాలంటే...



...రెంటినీ కలిపి రక్తనాళాలు అంటారు. నిజానికి నరాలనేవి మెదడులో పుట్టి, వివిధ అవయవాల రక్త, మాంసాది వివిధ కణజాలాలకు చేరి, ఆయా అవయవాల పనులను నియంత్రిస్తూ ఉంటాయి.

ఎప్పుడొస్తుందీ బలహీనత?

మనిషికి బలం అనేది తాను తిన్న ఆహార సారాం నుంచి వస్తుంది. దీన్నే 'ఓజస్సు' అంటారు. ఏ పని చేయాలన్నా ఇది అవసరమే. ఓజస్సును సప్తధాతువుల సారంగా చూస్తాం కాబట్టి, అన్ని ధాతువుల పోషణకూ అవసరమైన పోషకాంశాలు ఆహారంలో ఉండితీరాలి. అలా తీసుకునే ఆహారాన్నే సమతులాహారం అంటాం. అయితే ఆహార...

...చేసే 'ఆమ్లకీ రసాయనం', కరక్కాయతో చేసే 'హరీతకీ రసాయనం', గుంటగలగరాకుతో చేసే 'భృంగరాజ రసాయనం', పిప్పళ్లతో చేసే 'చౌషష్ఠి పిప్పలీ రసాయనం' ముఖ్యమైనవి. ఇవి కాక, ఖనిజ మూల కాలతో చేసే 'ఆరోగ్య వర్ధనీ', 'ప్రవాళ పంచామృతం', 'గంధక రసాయనం', 'శిలాజిత్' మరికొన్ని ఇతర రసౌషధాలన్నీ 'రసాయనాలు'గా చెప్పబడతాయి, ఇవి పోగా అల్లం, నిమ్మకాయ రసంతో చేసిన 'మాదీఫల రసాయనం', 'అర్జునారిష్ట', 'దశమూలారిష్ట' వంటివి, లేహ్యరూపంలో ఉండే చ్యవనప్రాశ, అగస్త్య, భల్లాతక వంటి రసాయనాలు ఉన్నాయి.

...కూరగాయలతో కూడిన సాత్వికాహారం, అపక్వాహారానికి ప్రాధాన్యమిస్తూ, జీవనశైలిలో యోగాను జీవన విధానంగా చేసుకోవాలి. ప్రాణాయామంతో ఆక్సిజన్ సంపూర్ణంగా అంది, నరాలు ఉత్తేజంగా పనిచేస్తాయి. ఫలితంగా నరాల బలహీనత మటుమాయమవుతుంది.

● ప్రొఫెసర్ చిలువేరు రవీందర్

హోమియో

ఇక.. కొవ్వెక్కదు!

ఎంత స్థూలకాయం ఉంటే మాత్రం... ఎవరి శరీరాన్ని వాళ్లే మోసుకుంటారు తప్ప.. ఎదుటి వాళ్లేమీ మోయరు. అయినా "ఏమిటి విత్రమా! అలా పెంచేస్తున్నావ్! శరీరాన్ని పట్టించుకోవడం పూర్తిగా మానేశామిటి?" ఇలా ఏదో అనేస్తారు. ఎవరికి మాత్రం స్లిమ్‌గా ఉండాలని ఉండదు. కాకపోతే కొంతమంది ఆ విషయంలో బాగా నిర్లక్ష్యంగా ఉండిపోతారు. కొన్నాళ్ళకు ఆ స్థూలకాయం కూడా అలవాటైపోతుంది! ఈ సమస్యను ఎక్కువ కాలం నిర్లక్ష్యం చేస్తే, అధిక రక్తపోటు, మధుమేహం, మోకాళ్లనొప్పులే కాదు ఒక దశలో అంతకన్నా తీవ్రమైన రుగ్మతలే తలెత్తుతాయి. అవలీలగా బరువు తగ్గిపోయే అవకాశాలు ఏమైనా ఉన్నాయా అంటే.. ఏ మార్గమైనా ఏదో చాక్లెట్ తినేసినంత సులువుగా మాత్రం ఉండదు. నియమిత ఆహారం, నిరంతర వ్యాయామం, అవస...

...ఇమో ముందు తెలుసుకోవాలి. స్థూలకాయంతో వచ్చే సమస్యల్లో గుండె జబ్బులు ప్రధానం. వీటికి తోడు అధిక రక్తపోటు, మధుమేహ సమస్యలు కూడా వస్తాయి. దీనివల్ల కొలెస్ట్రాల్ పెరిగిపోయి, గుండె రక్తనాళాల్లో ఆటంకాలు ఏర్పడతాయి. అధిక బరువు కారణంగా కీళ్ల మీద భారం పెరిగి కీళ్లనొప్పులు మొదలవుతాయి. శారీరక సమస్యలే కాదు వీరు మానసిక ఒత్తిళ్లకూ లోనవుతారు.

అతి ఎప్పుడూ ముప్పే!

ఆహారం విషయంలో రెండు విపరీత ధోరణులు కనిపిస్తాయి. అతిగా తినేవారు ఒక వర్గమైతే, అతిగా తిండి తగ్గించేవారు మరో వర్గం. బరువును తగ్గించుకునే యత్నంలో కొందరు కనీస ఆహారం కూడా తీసుకోరు. తీసుకున్న ఆహారం జీర్ణమయ్యేలా వ్యాయామం...



...తలెత్తుతాయి. మొత్తంగా జీవనసామర్థ్యమే తగ్గిపోతుంది. ఎవరైనా చాలా వేగంగా బరువు తగ్గిపోవాలనుకోవడం ప్రమాదకరం. 15 రోజులకు 500 గ్రాముల కన్నా బరువు తగ్గకూడదు. వ్యక్తి ఎత్తును అనుసరించి అతని బరువు ఉండాలి. ప్రతి అడుగు ఎత్తుకూ పదికిలోల బరువు ఉండడం ఆరోగ్యరీత్యా సరియైనది. ఉదాహరణకు 6 అడుగుల వ్యక్తి 60 కిలోల బరువు ఉండాల్సిందే.

ఆహారం... వ్యాయామం

ఇలా చేయండి

భోజనానికి ఒక గంట ముందు కనీసం ఒక గ్లాసు నీళ్లు సిప్ చేయండి. ఇది అతిగా తినే మీ అలవాటును తగ్గిస్తుంది. క్రమంగా మీ బరువు తగ్గుతుంది.

...కేవలం ఆహార నియమాలు పాటించడం వల్ల ప్రయోజనం ఉండదు. స్త్రీలలో రుతుక్రమం నియమిత కాలంలో లేకపోవడానికి కూడా థైరాయిడ్ గ్రంధి లోపాలే కారణం. ఈ రుతు సమస్యలను నిర్లక్ష్యం చేస్తే క్రమంగా అది కూడా స్థూలకాయానికి దారితీస్తుంది. అందువల్ల స్థూలకాయానికి హార్మోన్ లోపాలు కారణమో, లేక అధిక ఆహారం కార...

...బరువు తగ్గడానికి కొందరు మరీ తక్కువగా ఆహారం తీసుకుంటూ, విపరీతంగా వ్యాయామం చేస్తారు. దీనివల్ల శరీరంలో గ్లూకోజ్ పరిమాణం పడిపోతుంది. రక్తహీనత ఏర్పడుతుంది. ఏ కాస్త జబ్బు చేసినా గ్లూకోజ్, రక్తం ఎక్కించవలసిన అవసరం ఏర్పడుతుంది. నరాలు బలహీనమవుతాయి. ఫలితంగా ఏకాగ్రత, జ్ఞాపక శక్తి తగ్గిపోతాయి. నిద్రలేమి ఏర్పడుతుంది. కాళ్లూ చేతుల్లో తిమ్మిర్లు, నొప్పులు...

...యంలో బాగా పనిచేస్తాయి. కాకపోతే ఈ మందులను హోమియో వైద్యుల పరిరక్షణలోనే తీసుకోవాలి.

● ప్రొఫెసర్ బి. సోహన్ సింగ్
రిటైర్డ్ సూపరింటెండెంట్
గవర్నమెంట్ హోమియో హాస్పిటల్, హైదరాబాద్

డాక్టర్



దంపతులిద్దరూ నిండు ఆరోగ్యంతో ఉంటారు. ఇద్దరిలోనూ ఎలాంటి లోపాలూ ఉండవు. అయినా ఏళ్లు గడిచినా వారికి పిల్లలు పుట్టరు. అలాంటప్పుడు ఇక ఈ జన్మలో తల్లితండ్రులమయ్యే భాగ్యం మాకు లేదనుకుని కుంగిపోనవసరం లేదంటున్నారు వైద్యులు. అకారణ వంధ్యత్వమైన 'ఈడియోపతిక్ ఇన్‌ఫెర్టిలిటీ'కి మెరుగైన ప్రత్యామ్నాయాలు ఉన్నాయంటున్నారు. వాటితో పండంటి బిడ్డను కనే వీలుందని భరోసా కూడా ఇస్తున్నారు.

సంతాన యోగం: కలుస్తున్నా.. కలగకపోతే?

పిల్లల కోసం ఎంతకాలం ఆగొచ్చు?

ఎలాంటి గర్భనిరోధక విధానం అవలంబించకుండా సంవత్సరంపాటు కాపురం చేసినా గర్భం దాల్చకపోతే దంపతుల్లో లోపం ఉందని అర్థం. ఇలాంటప్పుడు లోపం ఏ ఒకరిలోనో ఉండొచ్చు. లేదా ఇద్దరికీ ఉండొచ్చు. కాబట్టి ఇద్దరూ వైద్యులను కలిసి అవసరమైన పరీక్షలు చేయించుకోవాలి. ఈ పరీక్షలతో పురుషుల్లో శుక్ర కణాల సంఖ్య, వాటి కదలికలు, మార్ఫాలజీల గురించి తెలుస్తుంది. ఒకవేళ వీర్య కణాల సంఖ్య తగినంత లేకపోయినా, వాటి వేగం తక్కువగా ఉన్నా మందులతో సరిదిద్దవచ్చు.

వివరణకందని సమస్య!

స్త్రీలలో 'అండాల విడుదల ఎలా ఉంది? ఫాలోపియన్ ట్యూబ్స్ క్లియర్‌గా ఉన్నాయా, లేవా? ఎండోమెట్రియాసిస్ ఉందా? లేదా? ...అనేవి పరీక్షలతో తెలుసుకుని ఆ సమస్యలను కూడా చికిత్సతో వైద్యులు సరిదిద్దుతారు. ఒక్కోసారి ఈ పరీక్షల్లో కూడా దంపతులిద్దరికీ ఎలాంటి సమస్యా లేదని తేలుతుంది. మరి సమస్య లేనప్పుడు సహజంగానే గర్భం దాల్చాలి. అయినా అలా జరగలేదంటే ఆ దంపతుల విషయంలో వైద్యులు ఓ నిర్ధారణకు వస్తారు. ఆ...



పురుషుల్లోనే ఎక్కువ

దత్తత తర్వాత గర్భం


కొంతమంది ఇడియోపతిక్ ఇన్‌ఫెర్టిలిటీ కోవకు చెందిన దంపతులు ఐదేళ్లపాటు ఆధునిక చికిత్సలన్నీ ప్రయత్నించి విఫలమై చివరకు పిల్లల్ని...

ఇలాంటి వీర్య కణాలు 20 మిలియన్లు ఉన్నా ఉపయోగం ఉండదు. అలాగే వీర్య కణం కదలికలు కూడా చురుగ్గా ఉండాలి. ఈ లోపాలన్నిటినీ కొంతమేరకు సరిదిద్దే చికిత్సలున్నాయి. నోటి మాత్రలు, హెల్త్ సప్లిమెంట్ల ద్వారా వీర్య కణాల కదలికలు, వాటి సంఖ్యను పెంచవచ్చు.

స్త్రీలలోనూ వంధ్యత్వం

ప్రస్తుతం లోపం లేకున్నా..

30 లోపే మేలు!



స్త్రీల గర్భధారణకు అనువైన వయసు 24 నుంచి 30 ఏళ్లు. 35 ఏళ్ల వరకూ గర్భం దాల్చే వీలున్నా, 30వ సంవత్సరంలో పెళ్లైతే ఆరు నెలలలోపే గర్భం దాల్చే ప్రయత్నం చేయాలి. ఒకవేళ 30 ఏళ్ల వయసులో పెళ్లై 6 నెలలైనా గర్భం...

...ను వాయిదా వేస్తూ ఉంటారు. కానీ ఇలా ...దాల్చే అవకాశాలను చేతులారా నాశనం చేసు... ...గర్వం 35, 40 ఏళ్ల వయసులో కూడా పండంటి ...గేవాళ్లు. కానీ కాలక్రమేణా పర్యావరణంలో ...గర్భం దాల్చే అవకాశాలు సన్నగిల్లటం మొద... ...తర్వాత గర్భం దాల్చగలిగినా పుట్టే ...డే ప్రమాదం ఉంది. కాబట్టి ఆ ...కనే ప్రయత్నం చేయటం ...డా 35 ఏళ్ల వయసుకు ...ంచి వీర్య కణాల ...ంది.

చికిత్స మానసికం, శారీరకం

ఎటువంటి గర్భ నిరోధక సాధనాలూ వాడకుండా దంపతులు లైంగికంగా కలిస్తే చాలు పిల్లలు పుట్టేస్తారని సాధారణంగా అనుకుంటారు. కానీ లైంగిక కలయికతోపాటు మరెన్నో అంశాలు కూడా అనుకూలించాలి. అవేంటంటే...

పోషకాహారం: స్త్రీపురుషులిద్దరూ ఆరోగ్యాన్నందించే పోషకాహారం తీసుకోవాలి. పోషకాహారం వల్ల స్త్రీలలో అండాల ఉత్పత్తి పెరిగితే, పురుషుల్లో వీర్య కణాల నాణ్యత మెరుగవుతుంది. డ్రై ఫ్రూట్స్, ఆకుకూరలు, పళ్లు, ప్రొటీన్లు తీసుకోవాలి. రెడ్ మీట్ మానేయాలి.



దురలవాట్లు:

డ్రగ్స్:


జీవనశైలి:

ఒత్తిడి:

కాలుష్యం: వాతావరణ కాలుష్యం కూడా గర్భధారణ అవకాశాలను సన్నగిల్లేలా చేస్తుంది. వాయు కాలుష్యం నుంచి తప్పించుకోవటం కోసం ముఖానికి స్కార్ఫ్ కట్టుకోవాలి. కూరగాయలను ఎక్కువ నీటితో కడిగి వండాలి. తాగే నీరు పరిశుభ్రంగా ఉండాలి.

గర్భం దాల్చినా.. అబార్షన్.. ఎంబ్రియో అలర్జీ

ఈమధ్య కాలంలో స్త్రీలలో ఎక్కువగా కనిపిస్తున్న సమస్య 'ఎంబ్రియో అలర్జీ'. ఈ సమస్య ఉన్నవాళ్ల శరీరం పిండాన్ని రిజెక్ట్ చేస్తుంది. దాంతో గర్భం దాల్చినా వాళ్లకు తెలియకుండానే అది అబార్షన్ అయిపోతుంది. గర్భం దాల్చినప్పుడు ఆగిపోవలసిన నెలసరి ఆగిపోదు... గర్భం దాల్చినా, శరీరం ఆ పిండాన్ని రిజెక్ట్ చేయటంతో గర్భంలో పిండం నాటుకోలేక సాధారణ నెలసరి రూపంలో బయటికి వచ్చేస్తుంది. తమ శరీరంలో ఇలా జరుగుతోందని స్త్రీలు కూడా కనిపెట్టలేరు. ఎంతకాలమైనా పిల్లలు కలగక వైద్యులను సంప్రదించినప్పుడు అక్కడ చేసిన పరీక్షల్లో అసలు సమస్య తెలుస్తుంది. అయితే ఈ సమస్యను చక్కదిద్దే వైద్య చికిత్సలు కూడా ఉన్నాయి.



ప్రత్యేక వైద్య విధానాలు

...ఇన్‌సెమినేషన్: అండం ...గర్భాశయంలోకి ఇంజెక్ట్ ...ఫలదీకరణం చెంది, పిండంగా...

...మినేషన్: వీర్య కణాలను సర్విక్స్ (గర్భాశయ ...) ...రు.

...జెషన్: ఒకవేళ ఐయుఐ ఫెయిల్ అయితే ఈ పద్ధతి...

దత్తత ఎప్పుడు?

పైన చెప్పిన పద్ధతులన్నీ అనుసరించినా ఒక్కోసారి గర్భం నిలవకపోవచ్చు. పిండాన్ని శరీరం రిజెక్ట్ చేయొచ్చు. అంతమాత్రాన మరోసారి ప్రయత్నం చేయకూడదనేమీ లేదు. ఇయుఐ, ఐఐఎఫ్, ఐసిఐ, ఇట్సీ చికిత్సా విధానాలను ఐదేళ్లపాటు ప్రయత్నించవచ్చు. అప్పటికీ గర్భం నిలవకపోతే దత్తత తప్ప వేరే ప్రత్యామ్నాయం లేదు.



డాక్టర్ షర్మిలా మజుందార్,
కన్సల్టెంట్ సెక్సాలజిస్ట్,
ఏవిస్ హాస్పిటల్, జూబ్లీ హిల్స్,
చిరంజీవి బ్లడ్‌బ్యాంక్ దగ్గర
హైదరాబాద్.
(mili77@gmail.com)

ఆరోగ్యాహారం

తినండి..! బరువు తగ్గండి!!

ఏ రెండు పదార్థాలూ ఒకేలా ఉండనట్టే ఏ రెండు రకాల క్యాలరీలూ మన శరీరంలో ఒకేలా ఖర్చవవు. అయితే కొన్ని పదార్థాలు మన మెటబాలిజమ్‌ను పెంచే నెగిటివ్ క్యాలరీ ఎఫెక్ట్ కూడా కలిగి ఉంటాయి. అలాంటి పదార్థాలను ఆహారంలో చేర్చుకోగలిగితే బరువును అదుపులో ఉంచుకోవటం పెద్ద కష్టమేమీ కాదు.

పీచు పదార్థాలు: మొక్కల ఉత్పత్తులైన చిక్కుళ్లు, పళ్లు, అపరాలు, కొన్ని రకాల కూరగాయల్లో నీరు, పీచు శాతం ఎక్కువ. ఇవి తిన్నప్పుడు మన శరీరం వీటిలోని పీచును జీర్ణం చేసుకోవటానికి ఎక్కువ శక్తిని ఖర్చు చేస్తుంది. దీంతో మెటబాలిజమ్ పెరుగుతుంది. ఫలితంగా శరీరం బరువు తగ్గుతుంది.



యాపిల్:

బనానా: ...ఉంటుంది. ఒక అరటిపండులో 3 గ్రా... ఉంటుంది. కాబట్టి బరువును అదుపులో... నేవారు ఉదయాన్నే ఒక అరటిపండు తి...

మినుములు: ఒక కప్పు మినుముల్లో... ఉంటుంది. కాబట్టి అల్పాహారంగా మి... దోసె, ఇడ్లీలాంటివి తీసుకోవాలి.

బ్రోకోలి: రోజూ ఇతర కూరగా... నిసరిగా ఒక కప్పు బ్రోకో... సరిపడా ఫైబర్ అంద...

క్యాబేజీ: ఇందు... తోపాటు ఫైబర్... క్యాబేజీని సూ... రూపంలో తీ...

క్యారెట్స్: ...పీచు కూడా క్యారెట్లలో ఎక్కువ. పచ్చిగా కానీ, ఆవిరి మీద ఉడికించి కానీ తింటే దీన్లోని ఫైబర్‌ని పూర్తిగా పొందుతాం.

ఇదీ విషయం

నిమ్మ, కమలా పండ్ల వాసన మనలోని చైతన్యాన్ని రెట్టింపు చేస్తుంది. వాటిని తినడానికి ముందు కాసేపు ఆ వాసనను ఆస్వాదించం వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుంది. స్నానం చేసే నీళ్లల్లో నిమ్మరసాన్ని పిండుకుంటే కూడా ఎంతో లాభం.

కొత్త పరిశోధన

ఐస్‌క్రీం తింటే తలనొప్పా?

కొంత మందికి ఐస్‌క్రీం తినగానే ఉన్నట్టుండి తలనొప్పి వచ్చినట్టు అనిపిస్తుంది! ఇందుకు గల కారణాలను శాస్త్రవేత్తలు శోధించారు. అంగిలిలో ఉండే నరాలు చల్లదనానికి తట్టుకోలేకే అలా జరుగుతుందని తేల్చారు. ఈ స్థితిని 'బ్రెయిన్ ఫ్రీజ్'గా వారు పేర్కొన్నారు. అంగిలి భాగంలో ఉండే నరాలు చాలా సున్నితంగా ఉంటాయి. ఇక్కడి నుంచి మెదడుకు సంకేతాలు పంపే నరాల సమూహాన్ని...



...ఫ్రిజ్‌తో పాటు మైగ్రేన్, పార్శ్వపు తలనొప్పికి మూల కారణమని తమ పరిశోధనలో గుర్తించినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ తలనొప్పుల నివారణకు ఎస్‌పీజీపై లోతైన పరిశోధన సాగించినట్లు చెప్పారు.

డైలీ సుడోకు - 140

4	5	2	7	3				
	1	3		9		4	6	2
			1	2	4			
			3	8	7		5	
	4	8				7	2	
	9		5	4	2			
			6	7	8			
8	2	6		1		5	3	
				5	3	6	8	1

ఎలా పూరించాలి?

ప్రతి బాక్స్‌లోనూ 9 గళ్లు ఉంటాయి. నిలువుగానూ, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి. ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

నిన్నటి సుడోకు- 139 సమాధానం

నివేదన

గురుముఖతః నేర్చుకోవాలి


ఒకనొక పట్టణంలో ఒక చిరుద్యోగి ఉండేవాడు. అతడికి కొత్తగా పెళ్లి అయింది. భార్య కాపురానికి వచ్చిన రోజే.. ఆమెకు వంట రాదని తెలిసింది. ఆయనకూ వంట రాదు. ఏమి చేయాలో తోచక.. రోజూ పట్టణంలోని ఒక హోటల్‌లో భోజనం తెప్పించుకునేవారు. రోజులు గడుస్తున్నాయి. భోజనానికి అయ్యే ఖర్చు ఎక్కువైపోయింది. ఇలా లాభం లేదనుకు...



తెలుసా!

మన డీఎన్‌ఏలో 75% వ్యర్థమే!

మన జన్యువుల్లోని డీఎన్‌ఏల్లో దాదాపు 75శాతం వ్యర్థమైనవేనని, వీటివల్ల ఎలాంటి ఉపయోగమూ లేదని తాజా పరిశోధన వెల్లడించింది. జన్యువుల్లో ఉండే డీఎన్‌ఏ ఏదో ఒక పనిచేస్తుందని శాస్త్రవేత్తలు నమ్ముతూ...



నయా హవా

చారడేసి కళ్లద్దాలు!


చారడేసి కళ్ళ అందంగా ఉంటాయంటారు కవులు. చారడేసి కళ్లద్దాలు ఇపుడు ఫ్యాషన్ అయ్యాయి. పెద్ద ఫ్రేమ్ ఉండి బుగ్గల మీదికి వచ్చినట్టుండే ఈ కళ్లజోళ్లను 'అగ్లీ స్పెక్స్' అంటున్నారు. వాస్తవానికి 1980ల్లో ఈ...




స్మార్ట్ హోమ్

ఇంటికి కొత్త సొగసులు

కాలాన్ని బట్టి మనం మారుతున్నట్టే.. మన ఇంట్లోనూ మార్పులు రావాలి. అలాగని వేలకు వేలు వెచ్చించి కొత్త ఫర్నిచర్ తీసుకురావాల్సిన పని లేదు. వుడ్ వర్క్ మార్చాల్సిన అవసరమూ లేదు. మార్కెట్‌లో ఉన్న ట్రెండ్స్ ఫాలో అయిపోతే సరి. ప్రస్తుతం ఇంటీరియర్ దునియాలో రోజుకో ట్రెండ్ పుడుతోంది. వాటిలో నచ్చింది ఎంచుకోండి.





మీకు మీరే డాక్టర్

పిప్పళ్లతో పలు లాభాలు

సమాజంలో పిప్పళ్ల వాడకం చాలా ఎక్కువే. వీటివల్ల కలిగే ప్రయోజనాలు కూడా ఎక్కువే. స్థూలకాయాన్ని తగ్గించడం నుంచి మొదలుకుని, దగ్గు, ఆయాసం దాకా సమసిపోతాయి. పిప్పళ్ల ప్రయోజనాల్లో కొన్ని....

- 3 గ్రాముల పిప్పళ్ల చూర్ణాన్ని ప్రతి రోజూ వేడినీటితో తీసుకుంటే శరీరం బరువు తగ్గుతుంది. ఈ చూర్ణంతో పాటు మోడి (పిప్పలి వేరు) కలిపి తీసుకుంటే మరింత ప్రయోజనం ఉంటుంది. అయితే ఈ సమయంలో ఒక పూట జావా మాత్రమే తాగాలి. దప్పిక వేసినప్పుడు గోరు వెచ్చని నీరు తాగాలి.



కౌన్సెలింగ్

పీరియడ్స్ గురించి ముందే తెలుస్తుందా?

అందరిలా నాకు పీరియడ్స్ ఒక నిర్దిష్ట కాల వ్యవధిలో రావు. దీనివల్ల ప్రతిసారీ పలురకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నా. అలా కాకుండా పీరియడ్స్ రావడానికి ఒకటి రెండు...



● డాక్టర్ ఎం.వి. సీత, గైనకాలజిస్ట్



'సాహో' స్క్రిప్టులో అది కనిపించింది

– ప్రభాస్

ప్రభాస్ కథానాయకుడిగా సుజీత్ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'సాహో'. యు.వి. క్రియేషన్స్ పతాకంపై వంశీకృష్ణారెడ్డి, ప్రమోద్ ఉప్పలపాటి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోన్న ఈ చిత్రానికి ప్రముఖ హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్ కెన్నీ బేట్స్ పనిచేస్తుండటం విశేషం. 'ట్రాన్స్‌ఫార్మర్స్', 'డై హార్డ్', 'పెరల్ హార్బర్', 'జి-ఫోర్స్' తదితర బ్లాక్‌బస్టర్ సినిమాలకు ఆయన స్టంట్ కో-ఆర్డినేటర్‌గా పనిచేశారు. "ఇదివరకు విడుదల చేసిన 'సాహో' టీజర్ చూసి, దాన్ని చాలా మంది సైన్స్ ఫిక్షన్ సినిమాగా భావించారు. కానీ ఇది అత్యున్నత స్థాయి సాంకేతిక విలువలతో తీస్తున్న యాక్షన్ ఫిల్మ్" అని ప్రభాస్ తెలిపారు. హైదరాబాద్‌తో పాటు ముంబై, దుబాయ్, అబుదాబి, యూరప్‌లో ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నారు. "సుజీత్ చాలా మంచి స్క్రిప్టు రాశారు. 'బాహుబలి' చిత్రాల తర్వాత ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి తగ్గట్టు యూనివర్సల్ అప్పీల్ ఉండే కథ కావాలనుకున్నాం. 'సాహో' స్క్రిప్టులో అది కనిపించింది. అందరూ మాట్లాడుకొనే విధంగా యాక్షన్ సీన్స్ చేయాలనుకుంటున్నాం. అందుకే కెన్నీ బేట్స్‌ను తీసుకున్నాం" అని చెప్పారు ప్రభాస్.



రామ్

జిందగీ ఒకటే!

రామ్ కథానాయకుడిగా కిశోర్ తిరుమల దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రానికి 'ఉన్నది ఒకటే జిందగీ' అనే టైటిల్ ఖరారు చేసినట్లు సమాచారం. కృష్ణచైతన్య సమర్పణలో స్రవంతి మూవీస్, పి.ఆర్. సినిమాస్ పతాకాలపై స్రవంతి రవికిశోర్ నిర్మిస్తున్నారు. ఒక హీరోయిన్‌గా అనుపమ పరమేశ్వరన్ నటిస్తుండగా, మరో నాయిక పాత్రలో మొదట మేఘా ఆకాశ్‌ను తీసుకున్నారు. కొంత షూటింగ్ కూడా అయ్యాక తాజాగా ఆమె స్థానంలో లావణ్యా త్రిపాఠి వచ్చారు. ప్రస్తుతం రామ్, అనుపమ జంటపై నైట్ ఎఫెక్ట్‌లో ఓ పాటను చిత్రీకరిస్తున్నారు. మంగళవారంతో ఆ పాట పూర్తవుతుంది. 6 నుంచి 30వ తేదీ వరకు ఊటీలో షెడ్యూల్‌ను జరపనున్నారు. ఇప్పటివరకూ కనిపించని కొత్త రూపంలో రామ్ ఇందులో కనిపించనున్నారు. స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని 6న ఫస్ట్‌లుక్‌ను ఆవిష్కరిస్తారు. 'నేను.. శైలజ' వంటి హిట్ సినిమా తర్వాత రామ్, కిశోర్ కాంబినేషన్‌లో తయారవుతున్న ఈ రెండో చిత్రంపై మంచి అంచనాలు నెలకొన్నాయి. సీతారామశాస్త్రి సాహిత్యాన్నీ, దేవిశ్రీ ప్రసాద్ సంగీతాన్నీ అందిస్తోన్న ఈ చిత్రానికి సమీర్‌రెడ్డి ఛాయాగ్రాహకుడిగా పనిచేస్తున్నారు.



లావణ్యా త్రిపాఠి



మహేశ్

బూమ్.. బూమ్

మహేశ్ హీరోగా ఎ.ఆర్. మురుగదాస్ దర్శకత్వంలో ఎన్.వి.ఆర్. సినిమా, రిలయన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న డిఫరెంట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'స్పైడర్' చిత్రంలో తొలి పాట 'బూమ్.. బూమ్'ని బుధవారం విడుదల చేస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో రూపుదిద్దుకొంటున్న ఈ చిత్రాన్ని ఠాగూర్ మధు సమర్పణలో ఎన్.వి. ప్రసాద్ నిర్మిస్తున్నారు. మహేశ్ పుట్టిన రోజు సందర్భంగా ఈ నెల 9న స్పెషల్ టీజర్ విడుదల చేస్తారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి విజయదశమికి ఈ సినిమాని విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. రకుల్ ప్రీత్‌సింగ్ కథానాయికగా, దర్శకుడు ఎస్.జె.సూర్య విలన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: హారిస్ జయరాజ్, ఫొటోగ్రఫీ: సంతోష్ శివన్, ఎడిటింగ్: శ్రీకరప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్: రూపిన్ సుచక్, ఫైట్స్: పీటర్ హెయిన్.

జెమినీ కిరణ్‌కు మెగాస్టార్ అభినందనలు

తెలుగు ఫిల్మ్‌చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన నిర్మాత పి. కిరణ్ (జెమినీ కిరణ్)ను చిరంజీవి అభినందించారు. సోమవారం ఉదయం కిరణ్ చిరంజీవిని ఆయన స్వగృహంలో కలిశారు. ఆదివారం ఫిల్మ్ చాంబర్‌లో జరిగిన ఎన్నికల్లో నిర్మాతల విభాగం నుంచి నూతన అధ్యక్షునిగా నిర్మాత పి. కిరణ్ (జెమినీ కిరణ్) ఎన్నికైన విషయం తెలిసిందే. చాంబర్ కార్యదర్శులుగా ఎం. రాందాస్, కె. శివప్రసాదరావు ఎంపికయ్యారు. "2017-2018 సంవత్సరానికి సంబంధించి జరిగిన ఈ ఎన్నికల్లో నిర్మాతల సెక్టార్ నుంచి ఎన్నికైన జెమినీ కిరణ్ ఏడాదిపాటు అధ్యక్ష పదవిలో ఉంటారు. ఆ తర్వాతి ఏడాది అధ్యక్ష పదవిని డిస్ట్రిబ్యూటర్స్ సెక్టార్ నుంచి ఎన్నుకుంటారు" అని ప్రస్తుత చాంబర్ అధ్యక్షుడు సి.కల్యాణ్ తెలిపారు.



మిగతా నూతన కార్యవర్గం:

ఉపాధ్యక్షులు - వి.వీరినాయుడు, పి. శ్రీనివాసబాబు, కె. బసిరెడ్డి; సంయుక్త కార్యదర్శులు - మోహన్ వడ్లపట్ల, వి. రామకృష్ణ (ఆర్కే); కోశాధికారి - టి. రామసత్యనారాయణ; ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు: ప్రసన్నకుమార్, వి. సాగర్, సి. కల్యాణ్, బెక్కెం వేణుగోపాల్, మల్కాపురం శివకుమార్, సి.ఎన్. రావు, నట్టి కుమార్, ఆర్కే గౌడ్.



మై లిటిల్ ఏంజెల్!

నేటి స్టార్లు ఏమాత్రం తీరిక సమయం దొరికినా తమ పిల్లలతో గడిపేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. అందుకు అల్లు అర్జున్ ఏమాత్రం మినహాయింపు కాదు. కొడుకు అయాన్, కూతురు అర్హతో వీలైనప్పుడల్లా ఆడుకుంటూనే ఉన్నారు. తాజాగా తన ముద్దుల తనయ 'అర్హ'తో ఆడుకుంటూ ఫొటోకు పోజిచ్చారు. దాన్ని తన ట్విట్టర్ పేజీలో పోస్ట్ చేసి "నేను, నా లిటిల్ ఏంజెల్ అల్లు అర్హ!" అనే కాప్షన్ పెట్టారు. ప్రస్తుతం ఆయన వక్కంతం వంశీ దర్శకత్వంలో 'నా పేరు సూర్య.. నా ఇల్లు ఇండియా' సినిమాలో నటిస్తున్నారు.



'జయ జానకి నాయక' ఆడియో వేడుకలో శరత్‌కుమార్, రవీందర్‌రెడ్డి, వినాయక్, బోయపాటి, శ్రీనివాస్, రకుల్, దేవిశ్రీ, జగపతిబాబు

శ్రీనివాస్ రూపంలో మరో స్టార్ పుట్టాడు

– జగపతిబాబు

"ఈ చిత్రానికి సంబంధించి ఒక్కటి మాత్రం కచ్చితంగా చెప్పగలను.. సాయిశ్రీనివాస్ రూపంలో మరో స్టార్ పుట్టాడు. కొన్ని సన్నివేశాల్లో అతని ఎక్స్‌ప్రెషన్స్ చూసి, నరాలు తెగిపోతాయా అనే ఫీలింగ్ వచ్చింది నాకు. గొప్పగా చేశాడు" అని ప్రశంసించారు జగపతిబాబు. బోయపాటి శ్రీను దర్శకత్వంలో బెల్లంకొండ సాయిశ్రీనివాస్, రకుల్‌ప్రీత్ సింగ్ జంటగా నటించిన చిత్రం 'జయ జానకి నాయక'. ద్వారకా క్రియేషన్స్ పతాకంపై మిర్యాల రవీందర్‌రెడ్డి నిర్మిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ స్వరాలు కూర్చిన పాటలు సోమవారం విడుదలయ్యాయి. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో దర్శకుడు వి.వి. వినాయక్ ఆడియో సీడీలను ఆవిష్కరించారు. అంతకు ముందు థియేట్రికల్ ట్రైలర్‌ను బేబి మిర్యాల ద్వారక, మాస్టర్ బోయపాటి హర్షిత్ సంయుక్తంగా ఆవిష్కరించారు. జగపతిబాబు మాట్లాడుతూ "బోయపాటి శ్రీను మా హెడ్‌మాస్టర్. ఈ సినిమా మరో 'లెజెండ్' వంటిదవుతుంది. డీఎస్పీ హృదయం ఎంత స్వచ్ఛంగా ఉంటుందో, అతని సంగీతం కూడా అంత స్వచ్ఛంగా ఉంటుంది. నాకు మంచి కేరక్టర్ ఇచ్చాడు బోయపాటి. ఒకే ఒక్క చోట డైలాగ్ చెప్పలేకపోయా. మూడు రోజులు ప్రయత్నించాడు శ్రీను. 20 టేకులు తిన్నాను" అన్నారు. నిర్మాత రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ "బోయపాటి ఉన్నారనే నమ్మకంతో ఎంత బడ్జెట్ పెట్టినా పర్వాలేదనుకొని ఈ సినిమా నిర్మించాను" అన్నారు. బోయపాటితో ఇది తనకు నాలుగో సినిమా అనీ, 'అల్లుడు శీను'తో పోలిస్తే నటుడిగా సాయి చాలా ఎదిగాడనీ దేవిశ్రీ ప్రసాద్ చెప్పారు. బోయపాటి శ్రీను మాట్లాడుతూ "ఇవాళ సమాజానికి పనికొచ్చే క్యారెక్టరైజేషన్ హీరోది. స్త్రీల తరపున నిలిచే పాత్ర. ఇలాంటి కుర్రాళ్లు కావాలని సొసైటీ అనుకొనే పాత్ర. అద్భుతంగా చేశాడు శ్రీను. దేవి సంగీతం గురించి ఎంత చెప్పినా తక్కువే" అని చెప్పారు. హీరో సాయిశ్రీనివాస్ మాట్లాడుతూ "బోయపాటికి చాలా రుణపడి ఉంటాను. ఆర్టిస్ట్‌గా నాకు బూస్ట్‌నీ, కాన్ఫిడెన్స్‌నీ ఇచ్చారు. ఈ చిత్రానికి వండర్‌ఫుల్ ఆల్బమ్ ఇచ్చారు దేవి. ఈ సినిమా నాకు నిజంగా చాలా కీలకం" అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నటులు శరత్‌కుమార్, తరుణ్ అరోరా, వాణీ విశ్వనాథ్, గేయ రచయితలు చంద్రబోస్, శ్రీమణి, సినిమాటోగ్రాఫర్ రిషి పంజాబీ, ఇతర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.





వాళ్లు నన్ను హీరోను చేశారు

– అశోక్



సుకుమార్ రైటింగ్స్ పతాకంపై బీఎన్‌సీఎస్‌పీ విజయ్‌కుమార్, థామస్‌రెడ్డి ఆదూరి, రవిచంద్ర సత్తితో కలిసి దర్శకుడు సుకుమార్ నిర్మించిన చిత్రం 'దర్శకుడు'. హరిప్రసాద్ జక్కా దర్శకుడు. ఈ చిత్రం ద్వారా అశోక్ హీరోగా పరిచయమవుతున్నారు. శుక్రవారం 'దర్శకుడు' విడుదలవుతున్న సందర్భంగా అశోక్ మాట్లాడుతూ "హీరో అవుతానని ఏమాత్రం ఊహించలేదు. '1.. నేనొక్కడినే' సినిమాకు సుకుమార్ దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశాను. ఈ సినిమా డైరెక్టర్ హరిప్రసాద్, సుకుమార్ స్నేహితులు. 'దర్శకుడు'ను అశోక్‌తో చేస్తానని హరిప్రసాద్ చెప్పినప్పుడు సుకుమార్ షాకయ్యారు. ఎందుకంటే నాకు బాగా సిగ్గెక్కువ. అలాంటి నేను కెమెరా ముందు నటించగలనా?.. అనేది ఆయన సందేహం. ఆ విషయం తాను చూసుకుంటానని హరిప్రసాద్ అనడంతో, సుకుమార్ సరేనన్నారు. అలా వాళ్లిద్దరూ నన్ను హీరోను చేశారు. కథలో నేను సినిమా డైరెక్టర్‌ని అయితే, హీరోయిన్ ఈషా ఫ్యాషన్ డిజైనర్. సినిమా నేపథ్యంలో ఆ ఇద్దరి మధ్యా నడిచే అందమైన ప్రేమకథ ఇది. దర్శకుడు ఏం చెబితే దాన్ని చేయడానికి ప్రయత్నించాను. ఫస్ట్ కాపీ చూసుకున్నప్పుడు నేను బాగానే చేశాననిపించింది. సుకుమార్ సినిమా చూసి, ఫోన్ చేశారు. 'బాగానే చేశావ్‌రా. నీ వాయిస్ బాగుంది' అని మెచ్చుకోవడం హ్యాపీ. నేను బాగా చేశానంటే ఆ క్రెడిట్ అంతా హరిప్రసాద్‌గారిదే. సీన్ పేపర్ ఇచ్చి, నటించమనేవారు. తనకు కావాల్సిన విధంగా రాకపోతే, తనే చేసి చూపించేవారు. ఈ సినిమాతో చాలానే నేర్చుకున్నా. అసిస్టెంట్ డైరెక్టర్ నుంచి యాక్టర్‌ని అయ్యాను. మునుముందు నటుడిగానే కొనసాగుతానో, దర్శకత్వం వైపు అడుగులేస్తానో కచ్చితంగా చెప్పలేను. సుకుమార్, హరిప్రసాద్‌గార్లతో ప్రయాణిస్తున్నా కాబట్టి వాళ్లను ఫాలో అవడమే. కాకపోతే ఏదో ఒకరోజు డైరెక్టర్ని అవుతా" అని చెప్పారు.

మళ్లీ 'కుమారి 21 ఎఫ్' కాంబినేషన్

తక్కువ బడ్జెట్‌లో రూపొంది ఘన విజయం సాధించిన చిత్రాల్లో 'కుమారి 21ఎఫ్' ఒకటి. దర్శకుడు సుకుమార్ కథ అందించగా పల్నాటి సూర్యప్రతాప్ దర్శకత్వం వహించారు. రాజ్ తరుణ్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రానికి సుకుమార్ నిర్మాతకాగా దేవి శ్రీప్రసాద్ సంగీతం అందించారు. తాజాగా ఇదే కాంబినేషన్‌లో మరో చిత్రం తెరకెక్కనుంది. సుకుమార్ రైటింగ్స్, రేష్మాస్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా రూపొందించనున్న ఈ చిత్రానికి విజయప్రసాద్ బండ్రెడ్డి సునీత-రాజ్‌కుమార్ నిర్మాతలు. "సుకుమార్ వైవిధ్యమైన కథ అందించారనీ, పల్నాటి సూర్యప్రతాప్ దర్శకత్వంలో త్వరలో షూటింగ్ ప్రారంభిస్తామనీ తెలిపారు.



సూర్యప్రతాప్



రాజ్‌తరుణ్

'డేర్'గా పాటలు..!

ప్రవీణ క్రియేషన్స్ పతాకంపై రూపొందుతున్న చిత్రం 'డేర్'. ఎస్.కరణ్‌రెడ్డి సమర్పిస్తున్నారు. ఎస్.రామారావు నిర్మాత. నవీన్ హీరోగా నటించారు. కె.కృష్ణప్రసాద్ దర్శకుడు. జి.ఆర్.నరేన్ అందించిన సంగీతాన్ని ఇటీవల హైదరాబాద్‌లో విడుదల చేశారు. అమ్మ రాజశేఖర్ ఆడియో సీడీలను విడుదల చేశారు. తొలి సీడీని వీరశంకర్ అందుకున్నారు. చిత్ర దర్శకుడు మాట్లాడుతూ "ఆద్యంతం ఆసక్తికరంగా సాగే చిత్రమిది. పాటలు, ఫైట్లు సినిమాకు హైలైట్ అవుతాయి" అని చెప్పారు. నిర్మాత మాట్లాడుతూ "కథానుగుణంగా చక్కటి పాటలు కుదిరాయి. జీవా, సుమన్ శెట్టి నటన సినిమాకు అదనపు బలం" అని అన్నారు. సినిమా అందరికీ నచ్చుతుందని హీరో నవీన్ చెప్పారు.



పల్లవి, నవీన్

పల్లెలో.. బ్రేకింగ్!



శ్రీ లక్ష్మీనరసింహ సినిమా పతాకంపై రూపొందిన 'బుడ్డారెడ్డి పల్లి బ్రేకింగ్ న్యూస్' ఈ నెల 4న విడుదల కానుంది. నరసింహ నంది దర్శకుడు. బూచేపల్లి తిరుపతి రెడ్డి నిర్మాత. ఈ చిత్ర యూనిట్ బుధవారం హైదరాబాద్‌లో విలేకరులతో సమావేశమైంది. దర్శకుడు మాట్లాడుతూ "ఇదొక వినూత్న తరహా చిత్రం. ఇలాంటి సినిమా తెలుగులో రావడం ఇదే మొదటిసారి. ఇందులో గేదె పాత్ర ప్రధానంగా సాగుతుంది. ప్రాణం మీద తీపి... మనుషులకే కాదు, అన్నీ జీవరాశులకూ సమానమేనని చూపించాం. మీడియా మీద పాజిటివ్‌గా మా చిత్రంలో ఓ పాట ఉంటుంది. చల్లా భాగ్యలక్ష్మి రాసిన ఈ పాటకు చాలా మంచి స్పందన వస్తోంది" అని చెప్పారు. మంచి పాటలు కుదిరాయని సంగీత దర్శకుడు సుక్కు తెలిపారు.

'గిల్లీ దండా' ఆట నేపథ్యంలో...



నటరాజ్, రోణికసింగ్ జంటగా అరుంధతీ శ్రీను దర్శకత్వంలో 'గిల్లీ దండా' చిత్రం శనివారం అన్నపూర్ణ స్టూడియోలో ప్రారంభమైంది. దర్శకుడు మాట్లాడుతూ "గ్రామీణ నేపథ్యంలో 'గిల్లీ దండా' ఆట నేపథ్యంలో సాగే కథ ఇది. చక్కని ప్రేమకథకు కమర్షియల్ అంశాల్ని జోడించి తెరకెక్కిస్తున్నాం" అని అన్నారు. "మంత్రాలయం, అనంతపురం, గుత్తి, బెంగుళూరు, హైదరాబాద్ ప్రాంతాల్లో చిత్రీకరణ చేస్తాం" అని నిర్మాత తెలిపారు. సత్యప్రకాశ్, జీవా, షకీల, తిరుపతి ప్రకాశ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: రఘు కుంచె, కెమెరా: జి.జె.కృష్ణ.

ఆంధ్రజ్యోతి బిజినెస్
నిజామాబాద్
మంగళవారం 1 ఆగస్టు 2017

▲ 205.06 సెన్సెక్స్ 32514.94	▲ 62.60 నిఫ్టీ 10077.10	▲ 100 బంగారం (ముంబై) 28,690 10 గ్రాములు (99.9 స్వచ్ఛత)	▼ 380 వెండి 38,355 కిలో (రూపాయల్లో)	▼ రూపాయి Vs డాలర్ 64.19	▼ ముడి చమురు 52.47 బ్యారెల్ ధర (డాలర్లలో..)

సైయెంట్‌కు ఐఎసిసి అవార్డు



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): హైదరాబాద్‌కు చెందిన ఐటి, ఇంజనీరింగ్ సర్వీసుల సంస్థ సైయెంట్.. ఇండో-అమెరికన్ చాంబర్ ఆఫ్ కామర్స్ (ఐఎసిసి) నుంచి ప్రతిష్ఠాత్మకమైన లీడర్స్ ఇన్ కార్పొరేట్ ఇన్నోవేషన్ అవార్డును అందుకుంది. ఐఎసిసి నిర్వహించిన 13వ ఇండో-అమెరికన్ కార్పొరేట్ ఎక్సలెన్స్ (ఐఎసిఇ) అవార్డుల కార్యక్రమంలో సైయెంట్ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ కృష్ణ బోదనపు ఈ అవార్డును అందుకున్నారు. కంపెనీ ఇన్నోవేషన్, పనితీరుకు ఈ అవార్డుతో మరింత గుర్తింపు లభించినట్లయిందని సైయెంట్ ఎండి, సిఇఒ కృష్ణ అన్నారు.

తెలుగు రాష్ట్రాల్లో ఎలక్ట్రానిక్ క్లస్టర్లు

హైదరాబాద్(ఆంధ్రజ్యోతి): తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రెండు ఎలక్ట్రానిక్ మానుఫాక్చరింగ్ క్లస్టర్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఈ మేరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో రెండు ఎలక్ట్రానిక్ మానుఫాక్చరింగ్ క్లస్టర్‌లను స్థాపించేందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ సమీపంలో దాదాపు 600 ఎకరాల్లో తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక వసతుల కల్పనా సంస్థ (టిఎస్ఐఐసి) ద్వారా రూ.667 కోట్ల వ్యయంతో ఈ క్లస్టర్‌ను ఏర్పాటు చేసేందుకు కేంద్రం ఆమోదముద్ర వేసింది. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక వసతుల కల్పనా సంస్థ (ఎపిఐఐసి) ద్వారా చిత్తూరు జిల్లాలో దాదాపు 500 ఎకరాల విస్తీర్ణంలో సుమారు రూ. 340 కోట్ల వ్యయంతో ఎలక్ట్రానిక్ మానుఫాక్చరింగ్ క్లస్టర్‌ను అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతించింది.

ఇన్వెకాస్ చేతికి లాటిస్, సింప్లే లాబ్స్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): నాస్‌డాక్‌లో నమోదైన లాటిస్ సెమికండక్టర్ కార్పొరేషన్ హెచ్‌డిఎంఐ డిజైన్ టీమ్, దాని అనుబంధ సంస్థ సింప్లే లాబ్స్‌ను చిప్ డిజైన్ స్టార్టప్ ఇన్వెకాస్ చేజిక్కించుకుంది. ఈ లావాదేవీకి ఇరు కంపెనీల బోర్డులు ఏకగ్రీవంగా ఆమోదం తెలపగా ఆగస్టు నెలలో ఈ డీల్ పూర్తికావచ్చని అంచనా వేస్తున్నారు.

డామిట్.. కథ అడ్డం తిరిగింది!

భారత్-చైనా మధ్య రగులుతున్న సరిహద్దు ఉద్రిక్తతలు హైదరాబాద్ ఫార్మా కంపెనీ భారీ డీల్‌ను దెబ్బతీశాయి. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న గ్లాండ్ ఫార్మాలో 86 శాతం వాటాను సుమారు 8,400 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసేందుకు చైనా ఫార్మా దిగ్గజం షాంఘై ఫోసన్ ఫార్మా కొన్ని నెలల క్రితం ముందుకు వచ్చింది. రెండు సంస్థల మధ్య చర్చలు జరిగి స్థూల అంగీకారానికి వచ్చాయి. దేశీయ ఫార్మా రంగంలో చైనా కంపెనీలు ఈ స్థాయిలో ఇన్వెస్ట్ చేయడం ఇదే మొదటిసారి కావడంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న బడా ఫార్మా కంపెనీల దృష్టి ఈ డీల్‌పై పడింది. ప్రభుత్వ అనుమతులు రావడమే తరువాయి అనుకుంటున్న సమయంలో ప్రభుత్వం ఈ డీల్‌కు రెడ్ సిగ్నల్ ఇవ్వనున్నట్టు తెలుస్తోంది.

చైనా కంపెనీ ఫోసన్ ఫార్మాకు చేదు అనుభవం
రూ. 8,400 కోట్ల గ్లాండ్ ఫార్మా డీల్‌కు నో చెప్పిన ప్రభుత్వం



గ్లాండ్ ఫార్మా డీల్‌కు ఎదురుదెబ్బ తగిలింది. గ్లాండ్ ఫార్మా ప్రమోటర్లు, కెకెఆర్ అండ్ కో వంటి ఇతర ఇన్వెస్టర్ల నుంచి కంపెనీలో 86 శాతం వాటాను 130 కోట్ల డాలర్లకు (సుమారు 8,400 కోట్ల రూపాయలు) కొనుగోలు చేసేందుకు చైనా ఫార్మా దిగ్గజం షాంఘై ఫోసన్ ఫార్మ కొద్ది నెలల క్రితం కుదుర్చుకున్న ఒప్పందాన్ని కేంద్ర ప్రభుత్వం తిరస్కరించినట్టుగా తెలిసింది. పూర్తివివరాలు తెలియలేదు. గ్లాండ్ ఫార్మాలో మెజార్టీ వాటాల కొనుగోలుకు సంబంధించి యాంటి ట్రస్ట్ ఫైలింగ్స్ ఇప్పటికే పూర్తయ్యాయి. ఆ తర్వాత విదేశీ పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎఫ్ఐపిబి) అనుమతి కోసం పంపించారు. ఎఫ్ఐపిబిని ప్రభుత్వం కొద్దిరోజుల క్రితం ఎత్తివేసింది. దాంతో ఈ ప్రతిపాదనను కేబినెట్ ఆమోదంకోసం పంపించారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో, గ్లాండ్ ఫార్మాలో 86 శాతం వాటా కొనుగోలుకు షాంఘై ఫోసన్ ఫార్మా నుంచి వచ్చిన ప్రతిపాదనను నిర్ద్వంద్వంగా తిరస్కరించాలని నిర్ణయించినట్టుగా బ్లూమ్‌బర్గ్ వార్తా సంస్థ వెల్లడించింది. దీనికి సంబంధించి ప్రధాని కార్యాలయం అధికారులు, కేంద్ర కేబినెట్ సెక్రటరీ ప్రదీప్ కుమార్ సిన్హా నుంచి వివరణ కోసం చేసిన ప్రయత్నాలు ఫలించలేదని కూడా బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది. అయితే భారత్, చైనా సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్తవాతావరణమే ప్రభుత్వ నిర్ణయానికి కారణంగా చెబుతున్నారు. షాంఘై ఫోసన్ ఫార్మా కొద్ది రోజుల క్రితం హాంకాంగ్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు అందజేసిన సమాచారంలో , గ్లాండ్ ఫార్మా డీల్‌కు చైనా ప్రభుత్వం నుంచి అనుమతులు లభించాయి. భారత్ నుంచి అనుమతులు రావడమే ఆలస్యం.. అని పేర్కొన్నారు. భారత్-చైనా మధ్య కొద్ది వారాలుగా హిమాలయ పర్వతప్రాంత సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొని ఉన్న విషయం తెలిసిందే. 1962 యుద్ధం తర్వాత ఇరు దేశాల మధ్య ఈ స్థాయిలో ఉద్రిక్తతలు నెలకొనడం ఇదే మొదటిసారి. ఈ ఉద్రిక్తతల ప్రభావం ఇప్పటి వరకు ద్వైపాక్షిక వాణిజ్యంపై పడలేదు. పడే అవకాశం లేదని కూడా భారత్, చైనా ప్రతినిధులు వేర్వేరు సందర్భాల్లో చెప్పారు. ఇప్పుడు భారత్ తీసుకున్న నిర్ణయం చైనాకు తీవ్రమైన హెచ్చరికగా భావిస్తున్నారు. దక్షిణాసియాలో చైనాకు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా భారత్‌ను చెప్పవచ్చు. ఉభయదేశాల వాణిజ్యంలో చైనాదే పైచేయిగా ఉండటం వల్ల భారత్ వాణిజ్య లోటును ఎదుర్కొంటున్నది కూడా. ఇప్పుడు చైనాకు చెందిన ఫార్మా దిగ్గజాన్ని భారత్‌లోకి అడుగుపెట్టకుండా నిరోధించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం తీవ్రమైన హెచ్చరిక జారీచేసినట్టుగా భావించాల్సి ఉంటుందని నిపుణులు అంటున్నారు. ఒకరకంగా దీనిని "వాణిజ్య ఆంక్షలు"గా చెప్పవచ్చు.

చైనా మిన్నకుంటుందా?

ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాన్ని వాణిజ్య అంక్షల్లో భాగంగా, హెచ్చరికగా తీసుకున్న పక్షంలో చైనా కూడా ప్రతికార చర్యలకు దిగే అవకాశం ఉంది. ఉభయదేశాల వాణిజ్యం ఇటీవల కాలంలో భారీగా పెరిగిపోయింది. ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు తీసుకోని కారణంగా కొన్ని రకాల అత్యవసరమైన యాంటిబయోటిక్ ముడిపదార్థాల దిగుమతికి పూర్తిగా చైనాపై ఆధారపడే పరిస్థితికి భారత్ చేరుకుంది. పెన్సిలిన్ ఉత్పత్తి పూర్తిగా తగ్గిపోవడంతో ఇప్పుడు పెన్సిలిన్ కోసం చైనా దిగుమతులపైనే భారత్ ఆధారపడుతోంది. మరికొన్ని కీలకమైన బల్క్‌డ్రగ్స్ విషయంలో కూడా చైనా నుంచి దిగుమతులే కీలకమని అంటున్నారు. అంతర్జాతీయ మార్కెట్లను ముఖ్యంగా అమెరికా మార్కెట్లను ఆక్రమించుకునే వ్యూహంలో భాగంగా చైనా కంపెనీలు భారత్‌వైపు దృష్టిసారించాయి. ఉత్పత్తి కేంద్రాలకు, ఔషధాలకు అమెరికా ఎఫ్‌డిఎ అనుమతులున్న కంపెనీలను కొనుగోలు చేయడం ద్వారా నేరుగా అమెరికాలో కాలుపెట్టవచ్చని ఆశించాయి.

విలీనం లేదు..

- ఫ్లిప్‌కార్ట్‌తో చర్చలు నిలిపివేసిన స్నాప్‌డీల్
- ఒంటరిగానే వ్యాపారం నిర్వహించాలని నిర్ణయం
- సరికొత్త స్నాప్‌డీల్ 2.0 వ్యూహంతో ముందడుగు



న్యూఢిల్లీ: ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్‌లో మరో ఇ-కామర్స్ సంస్థ స్నాప్‌డీల్ విలీనానికి సంబంధించిన చర్చలు అర్ధాంతరంగా ముగిశాయి. ఈ విలీన చర్చలను నిలిపివేస్తున్నట్టు సోమవారంనాడు స్నాప్‌డీల్ ప్రకటించింది. తమ కార్యకలాపాలను ఒంటరిగానే నిర్వహించుకోనున్నట్టు వెల్లడించింది. 90-95 కోట్ల డాలర్ల (సుమారు రూ.6,000 కోట్లు)కు తన వ్యాపారాన్ని ఫ్లిప్‌కార్ట్‌కు విక్రయించేందుకు సంబంధించిన డీల్‌పై గత మార్చి నుంచి చర్చలు జరుగుతున్నాయి. పలుమార్లు చర్చలు జరిగినా అవి ఫలించలేదు. అయితే డీల్‌లో సంక్లిష్టత, వాల్యుయేషన్, అనేక షరతులు వంటి అంశాల విషయంలో భేదాభిప్రాయాలు రావడం వల్లనే డీల్ కుదరలేదని తెలుస్తోంది. ఈ డీల్ కుదిరి ఉంటే దేశీయ ఇ-కామర్స్ రంగంలో అతిపెద్ద డీల్‌గా అవతరించి ఉండేది.

గత కొన్ని నెలలుగా వ్యూహాత్మక అంశాలను అన్వేషిస్తున్నామని, ఇప్పుడు ఇండిపెండెంట్‌గానే ముందుకు సాగాలని నిర్ణయించి చర్చలను రద్దు చేసినట్టు స్నాప్‌డీల్ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. ఈ విషయాన్ని ఆయన ఇ-మెయిల్ ద్వారా వెల్లడించించారు. ఇందులో ఎక్కడా ఫ్లిప్‌కార్ట్ పేరును ప్రస్తావించలేదు.


ఏడాదిలో రూ.150 కోట్ల స్థూల లాభం

ఫ్రీచార్జ్ విక్రయం ద్వారా వచ్చిన సొమ్ముతో స్నాప్‌డీల్ కార్యకలాపాలు యథాతథంగా కొనసాగనున్నట్టు సంస్థ వ్యవస్థాపకులు కునాల్ బహల్, రోహిత్ బన్సాల్ తెలిపారు. వచ్చే పన్నెండు నెలల కాలంలో 150 కోట్ల రూపాయల స్థూల లాభాన్ని సాధించాలన్న లక్ష్యంతో ముందుకుసాగుతున్నట్టు వారు చెప్పారు. వ్యయాలను కట్టడి చేస్తూ నిర్వహణ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ మేరకు కంపెనీ ఉద్యోగులకు ఉమ్మడిగా ఒక లేఖను రాశారు. గత కొన్ని నెలలుగా కంపెనీ మంచి పురోగతి సాధిస్తోందని, ఇప్పటికే స్థూల లాభాన్ని నమోదు చేసుకుంటున్నట్టు పేర్కొన్నారు. ఫ్రీచార్జ్ విక్రయం ద్వారా వచ్చిన సొమ్ము లాభాలను సాధించే స్థాయికి చేరుకోవడానికి సరిపోతుందని, అదనంగా నిధుల అవసరం ఉండదని వారు చెప్పారు. విలీన డీల్‌ను పక్కన బెట్టి ఒంటిరిగానే ముందుకు సాగాలన్న నిర్ణయం తీసుకోవడానికి అనేక కారణాలు ఉన్నాయన్నారు. స్నాప్‌డీల్ 2.0 ద్వారా ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్‌లో స్టోర్‌ను కొన్ని నిమిషాల వ్యవధిలోనే ఏర్పాటు చేసుకునే అవకాశాన్ని కల్పించాలనుకుంటున్నామని, మంచి ధరలతో వినియోగదారులకు ఉత్పత్తులను అందించాలన్న లక్ష్యంతో ఉన్నామని వారు తెలిపారు. ఇ-కామర్స్ రంగంలో అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ నుంచి తీవ్రమైన పోటీ ఎదురుకావడం వల్ల స్నాప్‌డీల్ రాబడులు గణనీయంగా తగ్గిపోతున్న విషయం తెలిసిందే.

సరికొత్తవ్యూహంతో..

స్నాప్‌డీల్ వ్యూహాత్మకంగా ముందడుగు వేస్తోంది. స్నాప్‌డీల్ 2.0 పేరుతో సరికొత్త, సమగ్ర వ్యూహాలను నిర్దేశించుకుని మెరుగైన పురోగతిని సాధిస్తోంది. పటిష్ఠవంతంగా వ్యూహాలను అమలు చేయడం ద్వారా ఈ నెలలో స్థూల లాభాన్ని సాధించినట్టు పేర్కొంది. నాన్‌కోర్ అసెట్స్‌ను విక్రయించడం ద్వారా ఆర్థికంగా స్వయం సమృద్ధిని సాధించనున్నట్టు తెలిపింది. కాగా గత వారం స్నాప్‌డీల్ 385 కోట్ల రూపాయలకు తన పేమెంట్ ప్లాట్‌ఫామ్ ఫ్రీచార్జ్‌ను యాక్సిస్ బ్యాంక్‌కు విక్రయించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఫ్లిప్‌కార్ట్‌తో విలీనానికి సంబంధించిన డీల్‌ను రద్దు చేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

సర్వీసులకు 'టైమ్ ఆఫ్ సప్లయ్'



గొండాల రాంబాబు

వస్తు సరఫరాకు సంబంధించి టైమ్ ఆఫ్ సప్లయ్ ఎలా నిర్ధారించాలో తెలుసుకున్నాం. ఇక సర్వీసులకు సంబంధించి టైమ్ ఆఫ్ సప్లయ్ ఎలా నిర్ధారణ చేసుకోవాలో తెలుసుకుందాం. సర్వీసుల ఇన్వాయిస్ గరిష్ఠంగా సర్వీస్ జరిగిన తేదీ నుంచి 30 రోజులలోపు ఇవ్వాల్సి ఉంటుంది. బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగం వారికి ఈ గడువు 45 రోజులు. సర్వీసులకు సంబంధించి టైమ్ ఆఫ్ సప్లయ్ నిర్ధారణకు రెండు రకాల పద్ధతులున్నాయి. (1) సర్వీస్ అందించిన వ్యక్తి గరిష్ఠ గడువులోపు ఇన్వాయిస్ ఇచ్చినట్లయితే, ఇన్వాయిస్ ఇచ్చిన తేదీ/కొనుగోలుదారుని నుంచి నగదు అందిన తేదీ.. ఈ రెండింటిలో ఏది ముందైతే అది టైమ్ ఆఫ్ సప్లయ్‌గా భావించాలి. (2) ఒకవేళ గరిష్ఠ సమయంలోపు ఇన్వాయిస్ ఇవ్వలేదనుకుంటే సర్వీస్ అందించిన తేదీ లేదా డబ్బు అందిన తేదీ.. ఈ రెండింటిలో ఏది ముందైతే అది. ఒక చిన్న ఉదాహరణ చూద్దాం... ముకేష్ అనే వ్యక్తి ఇంజనీరింగ్ సర్వీస్ రంగంలో ఉన్నాడు. ఇతను ఒక పరిశ్రమకు తన సర్వీస్ జూలై 30న అందజేశాడు. ఆగస్టు 10న ఆ పరిశ్రమ నుంచి తన సర్వీస్‌కు సంబంధించిన నగదును అందుకున్నాడు. ఇప్పుడు ముకేష్ ఇన్వాయిస్ ఇవ్వటానికి గరిష్ఠ సమయం ఆగస్టు 29 (సర్వీస్ జరిగిన తేదీ నుంచి గరిష్ఠంగా 30 రోజులు). ఇక్కడ ముకేష్ ఆగస్టు 15న ఇన్వాయిస్ ఇచ్చాడనుకుంటే పైన (1) చూపినట్లు ఆగస్టు 10 టైమ్ ఆఫ్ సప్లయ్ అవుతుంది. దీనికి సంబంధించిన టాక్స్‌ను ముకేష్ సెప్టెంబరు 20లోపు కట్టాల్సి ఉంటుంది. ఒకవేళ ముకేష్ ఆగస్టు 29 లోపులో ఏ కారణం చేతనో ఇన్వాయిస్ ఇవ్వకుంటే పైన చూపిన (2) ప్రకారం టైమ్ ఆఫ్ సప్లయ్ జూలై 30 అవుతుంది. అప్పుడు తాను టాక్స్‌ను ఆగస్టు 20 లోపు చెల్లించాల్సి ఉంటుంది. కాబట్టి ఈ విషయాన్ని సర్వీస్ రంగంలో ఉన్నవారు తప్పక గుర్తు పెట్టుకోవాలి.

అలాగే రివర్స్ చార్జ్ కింద సర్వీస్ తీసుకున్న వ్యక్తి పన్ను చెల్లించాల్సిన సందర్భంలో కూడా టైమ్ ఆఫ్ సప్లయ్ ఏమిటనేది గమనించాలి. ఇలాంటప్పుడు సర్వీస్‌కు సంబంధించిన పేమెంట్ వివరాలు సర్వీస్ గ్రహీత తన పుస్తకాల్లో నమోదు చేసిన తేదీ, తన బ్యాంకు ఖాతా నుంచి డబ్బు డెబిట్ అయిన తేదీ లేదా సర్వీస్ అందించే వ్యక్తి ఏదేనీ ఇన్వాయిస్, బిల్ ఇస్తే ఆ తేదీ నుంచి గరిష్ఠంగా 60 రోజులు ఈ మూడింటిలో ఏది ముందైతే అది టైమ్ ఆఫ్ సప్లయ్ కింద భావించాలి.

కొన్నిసార్లు పెద్ద వ్యాపార సంస్థలు తమ వినియోగదారులకు వోచర్స్ ఇస్తుంటాయి. ఇవి రెండు రకాలు. జనరల్ పర్పస్ వోచర్స్.. వీటితో కస్టమర్స్ తమకు ఇష్టమైనవి కొనుక్కోవచ్చు. అలాకాకుండా ఒక విభాగానికి సంబంధించిన వోచర్స్.. వీటిలో కస్టమర్స్ తమ ఇష్టమైన వస్తువు కాకుండా వోచర్స్‌లో తెలిపిన వస్తువునే కొనాల్సి ఉంటుంది. ఉదాహరణకు ఒక పెద్ద సూపర్ మార్కెట్ 2,000 రూపాయల వోచర్ తన వినియోగదారులకు విక్రయించింది. దీన్ని ఉపయోగించి కస్టమర్ తన షాప్‌లో ఏ వస్తువునైనా రెండు వేల రూపాయల మేర కొనుగోలు చేయవచ్చని తెలిపింది. వోచర్ విక్రయించే సమయంలో కస్టమర్ తన వోచర్‌ను ఏ వస్తువును కొనుగోలు చేయటానికి ఉపయోగిస్తాడో ఆ సూపర్ మార్కెట్‌కు తెలియదు. కాబట్టి కస్టమర్ ఆ వోచర్ ఉపయోగించి ఏ తేదీన వస్తువులు కొనుగోలు చేస్తాడో ఆ తేదీని టైమ్ ఆఫ్ సప్లయ్ కింద భావించాల్సి ఉంటుంది. అలాకాకుండా ఒక పెద్ద వస్త్ర దుకాణం.. తన కస్టమర్స్‌కు వోచర్ ఇచ్చి దీని మీద ఏదైనా షర్ట్ తీసుకోవచ్చని చెప్పిందనుకుందాం. అంటే వోచర్ మీద ఏ వస్తువు కొనాలో ముందే నిర్ణయమైంది. కాబట్టి వోచర్ ఇచ్చిన తేదీని టైమ్ ఆఫ్ సప్లయ్ కింద భావించాల్సి ఉంటుంది. సర్వీసులకు సంబంధించిన వోచర్‌కు కూడా ఇదే నియమాలు వర్తిస్తాయి. జిఎస్‌టి చట్టంలో టైమ్ ఆఫ్ సప్లయ్ అనేది ముఖ్య విషయం అనే అంశాన్ని ప్రతి వ్యాపారస్తుడు గుర్తు పెట్టుకోవాలి. ఎందుకంటే టాక్స్ చెల్లించటం ఎంత ముఖ్యమో సరైన సమయానికి పన్ను చెల్లించడం కూడా అంతే ముఖ్యమని గుర్తుపెట్టుకోవాలి.

గమనిక: ఈ వ్యాసాలతో ఇస్తున్న సమాచారం అవగాహన కోసం మాత్రమే. పాఠకులు ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత చట్టాలు/నిబంధనలను కూలంకషంగా పరిశీలించాలి.

ఇది జీఎస్‌టీ


రూ.2400 కోట్లతో బిర్లా సిమెంట్ ప్లాంట్

కోల్కతా: ఎంపి బిర్లా గ్రూప్‌నకు చెందిన బిర్లా కార్పొరేషన్ నాగపూర్ సమీపంలోని ముకుత్‌బన్ వద్ద కొత్త సిమెంట్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించింది. కొత్తగా ఏర్పాటు చేసే ఈ ప్లాంట్‌పై 2400 కోట్ల రూపాయలు ఇన్వెస్ట్ చేస్తామని కంపెనీ ఎజిఎం అనంతరం కంపెనీ చైర్మన్ హర్ష్ వి లోధా విలేకరులకు తెలిపారు. దీనిపై బోర్డు అనుమతి కోరనున్నట్టు ఆయన చెప్పారు. ఈ ప్లాంట్ ఏర్పాటుతో తమ సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యం 1.55 కోట్ల టన్నుల నుంచి 2 కోట్ల టన్నులకు పెరుగుతుందని ఆయన అన్నారు. అలాగే కొద్ది కాలం క్రితం తాము రిలయన్స్ సంస్థ నుంచి కొనుగోలు చేసిన సిమెంట్ ప్లాంట్లపై కూడా అదనంగా కొంత ఇన్వెస్ట్ చేయనున్నట్టు చెప్పారు. ఆ ప్లాంట్లకు సొంత విద్యుత్ ప్లాంట్లు లేనందు వల్ల 125 కోట్ల రూపాయల వ్యయంతో విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్టు ఆయన తెలిపారు.

ఈ ఏడాది 20 శాతం వృద్ధి లక్ష్యం

- ఐఐఎల్ ఎండి రాజేష్ అగర్వాల్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): క్రిమిసంహారక మందులను తయారు చేస్తున్న ఇన్‌సెక్టిసైడ్స్ ఇండియా లిమిటెడ్ (ఐఐఎల్) ప్రస్తుత ఆర్థిక సంవత్సర వ్యాపారంలో భారీ వృద్ధిని లక్ష్యంగా చేసుకుంది. గత ఆర్థిక సంవత్సరంలో 1,100 కోట్ల రూపాయల అమ్మకాలు నమోదయ్యాయని, ఈ ఆర్థిక సంవత్సరంలో 15-20 శాతం వృద్ధిని లక్ష్యంగా చేసుకున్నామని ఐఐఎల్ మేనేజింగ్ డైరెక్టర్ రాజేష్ అగర్వాల్ సోమవారంనాడిక్కడ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈసారి వర్షాలు ఆశించిన స్థాయిలో ఉంటాయన్న అంచనాలతో వ్యాపారం మెరుగ్గా ఉంటుందని భావిస్తున్నామన్నారు. గత రెండు ఆర్థిక సంవత్సరాల్లో దేశీయ ఆగ్రో కెమికల్స్ పరిశ్రమ సగటున 3-4 శాతం వృద్ధిని మాత్రమే నమోదు చేసుకుందని, ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడం, పెద్ద నోట్ల రద్దు వంటి అంశాలు ఇందుకు కారణమని ఆయన చెప్పారు. ప్రస్తుతం ఈ పరిశ్రమ పరిమాణం 250-300 కోట్ల డాలర్ల స్థాయిలో ఉందని తెలిపారు. వచ్చే ఐదారేళ్ల కాలంలో ఏటా ఐదారు ఉత్పత్తులను విడుదల చేయాలన్న లక్ష్యంతో ఉన్నామని చెప్పారు. 30 కోట్ల రూపాయలతో దహెజ్‌లోని ప్లాంట్ ఉత్పత్తి సామర్థ్యాన్ని విస్తరించే సన్నాహాల్లో ఉన్నామన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో అగ్రో కెమికల్స్ మార్కెట్ పరిమాణం 3,000 కోట్ల రూపాయలుగా ఉందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇది 3,300 కోట్ల రూపాయలకు చేరుకోవచ్చని ఆయన చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంలో ఎపి, తెలంగాణలో తమ కంపెనీ 190 కోట్ల రూపాయల అమ్మకాలను నమోదు చేసుకుందని, ఈ ఆర్థిక సంవత్సరంలో 215 కోట్ల రూపాయల వ్యాపారంపై దృష్టిసారించామన్నారు.



కాయకల్ప్‌ను విడుదల చేస్తున్న రాజేష్ అగర్వాల్

తెలుగు రాష్ట్రాల్లోకి 'కాయకల్ప్'

భూసారాన్ని పెంచి, రసాయనిక ఎరువుల వినియోగాన్ని 25 శాతం వరకు తగ్గించేందుకు ఉపయోగపడే 'కాయకల్ప్' ఉత్పత్తిని ఐఐఎల్ ఎపి, తెలంగాణ మార్కెట్లోకి విడుదల చేసింది. నాలుగు బాటిళ్లు ఉండే కాయకల్ప్ ధర 2,000 రూపాయలు.

టిటిడికి ఒఎన్‌జిసి విరాళం

తిరుపతి: తిరుమల తిరుపతి దేవస్థానాని (టిటిడి)కి ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఒఎన్‌జిసి) భారీ విరాళాన్ని అందజేసింది. స్వచ్ఛ భారత్‌లో భాగంగా తిరుమలలో టిటిడి చేపడుతున్న కార్యక్రమాలకు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కింద రూ.6,78,25,800 నిధులను అందించింది. ఈ మొత్తాన్ని చెక్ రూపంలో సోమవారం టిటిడి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అనీల్ కుమార్ సింఘాల్‌కు ఒఎన్‌జిసి అధికారులు అందజేశారు. తిరుమలలో అమలు చేస్తున్న స్వచ్ఛభారత్ కార్యక్రమాలను ఒఎన్‌జిసి అధికారులకు వివరించారు.

తెలంగాణ ప్రభుత్వం - రెవెన్యూ విభాగము
[illegible]
లేఖ సంఖ్య : సి/86/16 తేది: 25.07.2017
గెజిట్ నెం. 18/17 తేది: 25.07.2017
భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహారం హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహారం నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారం
ఫారం-6: ప్రాథమిక ప్రకటన
[illegible]
DIPR No. 816/LA/PP/2017-18

తెలంగాణ ప్రభుత్వం
లేఖ సంఖ్య: ఎ/910/2017 తేది: 21.07.2017
[illegible]
DIPR RO No.812/LA/PP/2017-18

కుదేలైన ఇన్‌ఫ్రా

- **జూన్‌లో 0.4 శాతానికి క్షీణత**

న్యూఢిల్లీ: ఆర్థిక రంగానికి కీలకమైన ఎనిమిది మౌలిక వసతుల రంగాల్లో వృద్ధి రేటు జూన్ నెలలో 0.4 శాతానికి క్షీణించింది. బొగ్గు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, సిమెంట్ రంగాల్లో తిరోగమనం ఇందుకు



కారణం అయింది. గత ఏడాది జూన్‌లో ఇన్‌ఫ్రా వృద్ధిరేటు 7 శాతం ఉండగా.. ఈ జూన్‌లో 0.4 శాతానికే పరిమితమైంది. ఈ ఏడాది మే నెలలో ఇన్‌ఫ్రా వృద్ధి రేటు 4.1 శాతం ఉంది. దీంతో పారిశ్రామిక రంగాన్ని పురోగమన పథంలోకి తెచ్చేందుకు ఆర్‌బిఐ రెపో రేటును తగ్గిస్తుందన్న ఆశలు ఇనుమడించాయి. ద్రవ్యోల్బణం గణనీయంగా తగ్గి నిర్దేశిత స్థాయి కన్నా చాలా దిగువకు చేరినందు వల్ల ఆర్‌బిఐ వడ్డీరేట్ల తగ్గుదలకు చర్యలు తీసుకోవాలని పారిశ్రామిక వర్గాలు, ప్రభుత్వం కూడా కోరుతున్నాయి. ఈ ఎనిమిది కీలక రంగాల్లో పై మూడు విభాగాలు కాకుండా క్రూడాయిల్, సహజ వాయువు, ఉక్కు, విద్యుత్ విభాగాలున్నాయి.

మొత్తం పారిశ్రామికోత్పత్తి సూచీలో 41 శాతం వాటా ఈ ఎనిమిది రంగాలదే. జూన్ నెలలో బొగ్గు 6.7 శాతం, రిఫైనరీ ఉత్పత్తులు 0.2 శాతం, ఎరువులు 3.6 శాతం, సిమెంట్ 5.8 శాతం ప్రతికూల వృద్ధిని నమోదు చేశాయి. అయితే క్రూడాయిల్ ఉత్పత్తి 06 శాతం, సహజవాయువు ఉత్పత్తి 6.4 శాతం పెరిగాయి. గత జూన్ నెలతో పోల్చితే ఉక్కు ఉత్పత్తి 8.8 శాతం నుంచి 5.8 శాతానికి, విద్యుత్ ఉత్పత్తి 9.8 శాతం నుంచి 0.7 శాతానికి భారీ క్షీణత చవి చూశాయి. ఈ విభాగాల్లో వృద్ధిరేటు క్షీణత ప్రభావం మొత్తం పారిశ్రామికోత్పత్తి సూచిపై (ఐఐపి) కూడా పడుతుంది.



ధర రూ.13.06 లక్షలు

హోండా 1000 సిసి ‘ఆఫ్రికా ట్విన్’

న్యూఢిల్లీ: భారత మార్కెట్లో 1000 సిసి సామర్థ్యం కలిగిన సిఆర్‌ఎఫ్ 1000ఎల్ ఆఫ్రికా ట్విన్ మోటార్‌సైకిల్ డెలివరీలను ప్రారంభించినట్లు హోండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా (హెచ్‌ఎంఎస్‌ఐ) వెల్లడించింది. భారత్‌లో కంపెనీ తయారు చేసిన తొలి 1 లీటర్ ఇంజన్ సామర్థ్యం గల మోటార్‌సైకిల్ ఇదని హోండా ప్రకటించింది. దేశీ మార్కెట్లోకి విడుదల చేసిన రెండు నెలల్లోనే భారీగా బుకింగ్‌లు వచ్చాయని, తొలి 50 బుకింగ్‌లకు ఆఫ్రికా ట్విన్ బైక్‌లను అందజేసినట్లు హెచ్‌ఎంఎస్‌ఐ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ యద్వీందర్ సింగ్ గులేరియా తెలిపారు. డ్యూయల్ క్లచ్ ట్రాన్స్‌మిషన్ (డిసిటి) సిస్టమ్, సెలక్టబుల్ టార్క్యూ కంట్రోల్, స్విచబుల్ యాంటీ లాకింగ్ బ్రేకింగ్ సిస్టమ్ (ఎబిఎస్) వంటివి ఆఫ్రికా ట్విన్ ప్రత్యేకతలు. దేశవ్యాప్తంగా ఉన్న 22 హోండా వింగ్ వరల్డ్ డీలర్‌షిప్‌ల్లో ఈ బైక్‌లు అందుబాటులో ఉంటాయని తెలిపింది. ఈ బైక్ ధర 13.06 లక్షల రూపాయలు (ఢిల్లీ ఎక్స్‌షోరూమ్).

విలీనం ప్రణాళికకు మాక్స్ ఇండియా గుడ్‌బై

న్యూఢిల్లీ : మాక్స్ లైఫ్ బీమా రంగంలోని హెచ్‌డిఎఫ్‌సి స్టాండర్డ్ లైఫ్ ఇన్సూరెన్స్‌తో మాక్స్‌లైఫ్, మాక్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ విలీనం ప్రణాళికను ఉపసంహరించుకుంటున్నట్టు ప్రకటించింది. విలీన ప్రక్రియలో అసాధారణమైన జాప్యం జరుగుతున్న కారణంగా వైదొలగుతున్నట్టు తెలిపింది. విలీనం కోసం తమ మధ్య కుదిరిన అంగీకారం గడువు ఈ రోజుతో ముగిసిందని, ఇక దాన్ని పునర్ నవీకరించేది లేదని బిఎస్‌ఇకి పంపిన సందేశంలో తెలిపింది. ఈ నెల ప్రారంభంలోనే హెచ్‌డిఎఫ్‌సి స్టాండర్డ్ లైఫ్ ఈ విలీనం ఒప్పందాన్ని హోల్డ్‌లో పెడుతూ పబ్లిక్ ఇష్యూకు రానున్నట్టు ప్రకటించిన విషయం విదితమే.



టెక్ మహీంద్రా లాభం రూ.799 కోట్లు

న్యూఢిల్లీ : ఐటి సంస్థ టెక్‌మహీంద్రా అంచనాలకు మించిన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ఈ సంస్థ నికర లాభం జూన్‌తో ముగిసిన మొదటి త్రైమాసికంలో 6.5 శాతం వృద్ధి చెంది 798.6 కోట్ల రూపాయలకు చేరుకుంది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో కంపెనీ 749.3 కోట్ల రూపాయలకు చేరుకుంది. సమీక్షా త్రైమాసికంలో కంపెనీ రాబడి 6 శాతం పెరిగి 6,920.9 కోట్ల రూపాయల నుంచి 7,336.1 కోట్ల రూపాయలకు చేరింది. డాలర్ రూపంలో అయితే జూన్ త్రైమాసికంలో కంపెనీ నికర లాభం 11.2 శాతం వృద్ధితో 12.38 కోట్ల డాలర్లకు చేరుకోగా.. రాబడి 10.3 శాతం వృద్ధితో 113 కోట్ల డాలర్లకు చేరింది. మార్చి త్రైమాసికంతో (రూ.7,495 కోట్లు) పోల్చితే జూన్ త్రైమాసికంలో రాబడి 2.1 శాతం తగ్గింది. తాము సరైన దిశగానే వెళుతున్నట్టు జూన్ త్రైమాసిక లాభాలు స్పష్టం చేస్తున్నాయని, మార్కెట్ డిమాండ్‌ను బట్టి తమ వ్యాపారంలో మార్పులు చేర్పులు చేస్తామని కంపెనీ వైస్ చైర్మన్ వినీత్ నయ్యర్ తెలిపారు.

కొన్ని రకాల సవాళ్లు ఎదురైనప్పటికీ జూన్ త్రైమాసికంలో డిజిటల్ వ్యాపారం మెరుగైన వృద్ధిని సాధించినట్టు కంపెనీ సిఇఒ, ఎండి సిపి గుర్నానీ తెలిపారు. జూన్ త్రైమాసికంలో కంపెనీ 21 మంది క్లయింట్లను సంపాదించుకుంది.



అదే జోరు

బ్యాంక్ స్టాక్‌ల పరుగులు

ఇండెక్స్‌ల కొత్త రికార్డులు

ముంబై : ఆర్‌బిఐ బుధవారం ప్రకటించనున్న ద్వైమాసిక పరపతి విధాన సమీక్షలో రెపో రేటును తగ్గిస్తుందన్న ఆశలతో పాటు కార్పొరేట్ సంస్థలు ప్రకటించిన ఆకర్షణీయమైన ఫలితాలతో స్టాక్ ఇండెక్స్‌లు కదం తొక్కాయి. ఉత్తర కొరియా క్షిపణి కార్యక్రమం పట్ల సర్వత్రా ఆందోళనలు చెలరేగుతున్నా ఆసియా, యూరోపియన్ మార్కెట్లు మంచి వృద్ధిని నమోదు చేయడం కూడా దేశీయ మార్కెట్‌లో ర్యాలీకి ఊతం ఇచ్చింది. స్టాక్ ఇండెక్స్‌లు గత కొద్ది వారాలుగా బలమైన ర్యాలీ సాధించినందువల్ల కన్సాలిడేషన్ లేదా టెక్నికల్ కరెక్షన్ ఉండవచ్చుననే మార్కెట్ పండితుల అంచనాలన్నింటినీ తలకిందులు చేస్తూ ఇండెక్స్‌లు కొత్త రికార్డులకు చేరుకున్నాయి. సర్వత్రా సానుకూల సంకేతాలతో సెన్సెక్స్ 205.06 పాయింట్లు పెరిగి కొత్త గరిష్ఠ స్థాయి 32,514.94 పాయింట్ల వద్ద క్లోజ్ కాగా నిఫ్టీ 62.60 పాయింట్ల లాభంతో 10,077.10 పాయింట్ల వద్ద ముగిసింది. కార్పొరేట్ దిగ్గజాలు ప్రకటించిన ఆకర్షణీయ ఫలితాలు ఇన్వెస్టర్లను మురిపించగా ఎస్‌బి ఖాతాలపై స్టేట్ బ్యాంకు వడ్డీరేట్ల కోత నిర్ణయం బ్యాంకింగ్ షేర్లపై ఇన్వెస్టర్లలో మోజును తెచ్చిందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ అన్నారు. ద్రవ్యోల్బణం ఆర్‌బిఐ అంచనాల కన్నా చాలా దిగువన ఉండడం మరో రెండు రోజుల్లో జరుగనున్న సమీక్షలో ఆర్‌బిఐ వడ్డీరేట్లు మరింతగా తగ్గిస్తుందన్న ఆశలను మరింతగా పెంచడం కూడా బ్యాంకింగ్ షేర్లపై ఇన్వెస్టర్లు మోజు చూపడానికి కారణమని విశ్లేషకులంటున్నారు. ఇన్వెస్టర్లలో రిస్క్ సెంటిమెంట్ బలపడిందని, బలమైన లిక్విడిటీ, దేశవిదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు కూడా ఇండెక్స్‌లకు ఇంధనం అందిస్తున్నాయని వారన్నారు. లాభపడిన షేర్ల లో ఎస్‌బిఐ 4.46 శాతం లాభంతో అగ్రస్థానంలో నిలిచిం ది. ప్రోత్సాహక ఫలితాల కారణంగా ఎల్ అండ్ టి కూడా 2.85 శాతం లాభపడింది.

5న బిఎస్‌ఇలో మాక్ ట్రేడింగ్

ఆగస్టు ఐదో తేదీన ఈక్విటీ, కరెన్సీ డెరివేటివ్స్, ఈక్విటీ డెరివేటివ్స్ విభాగాల్లో మాక్ ట్రేడింగ్ నిర్వహిస్తున్నట్టు బిఎస్‌ఇ ప్రకటించింది. సాఫ్ట్‌వేర్ సంబంధిత అంశాలు, రిస్క్‌-నిర్వహణను పరీక్షించేందుకు ఈ సెషన్ నిర్వహిస్తున్నట్టు తెలిపింది.

హట్సన్ ఆగ్రో రూ.500 కోట్ల క్యుఐపి

డెయిరీ రంగంలోని హట్సన్ ఆగ్రో ప్రాడక్ట్స్ క్యుఐపి ద్వారా 500 కోట్ల రూపాయలు సమీకరించేందుకు షేర్‌హోల్డర్ల అనుమతి కోరింది. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఇందుకు షేర్‌హోల్డర్ల అనుమతి కోరినట్టు తెలిపింది.

టాటా టెలి రూ.1300 కోట్ల సమీకరణ

ప్రిఫరెన్షియల్ షేర్లు, డిబెంచర్ల జారీ ద్వారా 1,300 కోట్ల రూపాయల సమీకరణకు సోమవారం నాటి సమావేశంలో డైరెక్టర్ల బోర్డు అనుమతి ఇచ్చిందని టాటా టెలీ (మహారాష్ట్ర) ప్రకటించింది.

ఇండ్ అకౌంటింగ్ ప్రమాణాలతో పెరిగిన విలువ

భారత అకౌంటిండ్ ప్రమాణాల అమలుతో బిఎస్‌ఇ 100 ఇండెక్స్‌లోని 55 కంపెనీల మార్కెట్ విలువ 1,34,400 కోట్ల రూపాయల మేరకు పెరిగిందని కన్సల్టెన్సీ సంస్థ ఎర్నెస్ట్ అండ్ యంగ్ తెలిపింది.

కొనసాగిన డాక్టర్ రెడ్డీస్ పతనం

అత్యంత నిరుత్సాహపూరితమైన ఫలితాల కారణంగా డాక్టర్ రెడ్డీస్ షేరు పతనాన్ని కొనసాగించి 3 శాతానికి పైగా క్షీణించింది. సోమవారం బిఎస్‌ఇలో ఈ షేరు 3.11 శాతం నష్టపోయి 2385.50 రూపాయల వద్ద ముగిసింది. ఇంట్రాడేలో ఈ షేరు 52 వారాల కనిష్ఠ స్థాయి 2,378 రూపాయలను కూడా తాకింది. మూడు రోజుల్లో ఈ షేరు 12 శాతం నష్టపోవడంతో కంపెనీ మార్కెట్ విలువ 5,398.96 కోట్ల రూపాయల మేరకు తుడిచిపెట్టుకుపోయింది.

తగ్గిన పి-నోట్ల పెట్టుబడులు

పార్టిసిపేటరీ (పి-నోట్ల) నోట్ల రూపంలో దేశీయ స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు జూన్ నెతతో 1.65 లక్షల కోట్ల రూపాయలకు క్షీణించినట్టు సెబి గణాంకాలు తెలుపుతున్నాయి. స్టాక్ మార్కెట్లలోకి అక్రమ నిధుల రాకను నిలువరించేందుకు సెబి తీసుకున్న చర్యల ఫలితంగానే ఇవి తగ్గాయంటున్నారు. మే నెలలో పి నోట్ల పెట్టుబడులు ఏడు నెలల గరిష్ఠ స్థాయి 1,80,718 కోట్లుండగా గత అక్టోబర్‌లో గరిష్ఠంగా 1,99,987 కోట్ల రూపాయలున్నాయి.

తదుపరి నిరోధం 10100

టెక్ వ్యూ

నిఫ్టీ మైనర్ రియాక్షన్‌లో ప్రారంభమైనా 10000 పైనే నిలిచి రెండో సెషన్‌లో నిలకడగా పురోగమిస్తూ 70 పాయింట్ల లాభంతో డే గరిష్ఠ స్థాయిలో క్లోజయింది. టెక్నికల్‌గా అప్‌ట్రెండ్‌లోనే ఉన్నా ఓవర్ బాట్ స్థితికి చేరుతోంది. తదుపరి నిరోధం 10100 వద్ద మైనర్ టాప్ ఏర్పడింది. స్వల్ప రియాక్షన్ కూడా కనిపిస్తోంది. 10100 వద్ద రెండో పరీక్ష ఎదుర్కోబోతోంది.

మంగళవారం స్థాయిలివే...

నిరోధం: 10100 మద్దతు: 10000

- మరింత అప్‌ట్రెండ్ కోసం 10100 పైన నిలదొక్కుకుని బలంగా క్లోజ్ కావాలి.
- రియాక్షన్ సాధించినా భద్రత కోసం మద్దతు స్థాయి 10000పైన తప్పనిసరిగా నిలదొక్కుకోవాలి. అంతకన్నా దిగజారితే స్వల్పకాలిక కరెక్షన్‌లో పడుతుంది.
- బ్యాంక్ నిఫ్టీ కీలక స్థాయి 25000 పైనే ముగిసింది. మరింత అప్‌ట్రెండ్ కోసం వచ్చే రెండు రోజుల్లో ఈ స్థాయి కన్నా పైన నిలదొక్కుకోవాలి.

■ వి.సుందర్ రాజా

ద్వితీయార్థం బేరిష్

ఆస్ట్రో వ్యూ

తిథి: శ్రావణ శుక్ల నవమి, దశమి
నక్షత్రం: విశాఖ, అనూరాధ

అశ్విని, మఖ, మూల (ఉదయం), భరణి, పుబ్బ, పూర్వాషాఢ (మధ్యాహ్నం) నక్షత్ర జాతకులు, ధనుస్సు, మేష రాశులవారు అప్రమత్తంగా ఉండాలి.

నిఫ్టీ: 10077.10 (+62.60)

ట్రెండ్ మార్పు వేళలు: 12.19

ధోరణి: గ్రహగతులను బట్టి మెరుగ్గా ప్రారంభమై 10 గంటల వరకు మెరుగ్గా ట్రేడయి ఆ తర్వాత 12.30 వరకు నిలకడగా ఉంటూ 12.30 నుంచి నిస్తేజంగా మారే ఆస్కారం ఉంది.

ట్రేడింగ్ వ్యూహం...

నిఫ్టీ ఫ్యూచర్స్ 9.30 సమయానికి ప్రారంభ స్థాయి/సగటు (ఎటిపి) కన్నా పైన ట్రేడవుతుంటే తగు స్టాప్‌లాస్‌తో లాంగ్ పొజిషన్లు తీసుకుని 10.15 సమయానికి క్లోజ్ చేసుకోవాలి. ఒంటి గంట సమయానికి ఎటిపి కన్నా దిగువకు వస్తే షార్ట్ పొజిషన్లు తీసుకుని ముగింపు సమయానికి క్లోజ్ చేసుకోవాలి.

ఇంట్రాడే ట్రేడింగ్‌కు ప్రారంభ స్థాయి కీలకం. అంతకన్నా దిగువన మాత్రమే షార్ట్ పొజిషన్లు శ్రేయస్కరం.

నిరోధ స్థాయిలు: 10115, 10150

మద్దతు స్థాయిలు: 10035, 10000

బులియన్

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	ప్రొద్దుటూరు	ముంబై	చెన్నై
24 క్యారెట్లు	29,330	29,650	29,500	28,690	--
క్రితం ముగింపు	29,410	29,600	29,550	28,590	--
22 క్యారెట్లు	28,740	27,500	27,460	28,540	27,350
క్రితం ముగింపు	28,820	27,500	27,440	28,440	27,360
వెండి (కిలో)	39,400	39,600	39,500	38,355	--
క్రితం ముగింపు	39,350	39,300	39,600	37,975	--

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	65.00	గోదావరి	62.00
కరీంనగర్	65.00	విజయవాడ	65.00
వరంగల్	65.00	గుంటూరు	66.00
మహబూబ్‌నగర్	65.00	ఒంగోలు	67.00
కర్నూలు	65.00	చిత్తూరు	77.00
విశాఖపట్నం	55.00	నెల్లూరు	77.00

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 3.70 నెక్ (100 గుడ్లు)



హైదరాబాద్	310.00	వరంగల్	312.00
విజయవాడ	308.00	చెన్నై	372.00
గోదావరి	308.00	నమక్కల్	360.00
బెంగళూరు	360.00	చిత్తూరు	365.00
విశాఖపట్నం	318.00	ముంబై	360.00

ఫారెక్స్ (థామస్‌కుక్ రేట్లు) (రూపాయల్లో...)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
యుఎస్ డాలర్	58.35	67.66
పౌండ్	76.57	88.83
యూరో	68.46	79.41
ఆస్ట్రేలియా డాలర్	46.51	53.81
బహ్రెయిన్ దినార్	158.10	181.08
కువైట్ దినార్	175.51	218.63
ఒమని రియాల్	154.70	177.04
సౌదీ రియాల్	15.51	18.39
సింగపూర్ డాలర్	42.96	50.90
యుఎఇ దిరమ్	15.88	18.56



ఎన్‌ఎస్‌ఇ-500

షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా

AARTIDRUGS 565.85(565.7)10955
AARTIIND 972.05(984.35)10103
ABAN 184.5(183.55)442422
ABB 1421(1418.7)20511
ABFRL 172.5(168)443876
ABGSHIP 13.3(13.8)26201
ACC 1733.2(1731.2)315048
ADANIENT 137.9(138.7)1735603
ADANIPORTS 395.9(395.75)1581010
ADANIPOWER 33.5(33.7)4606408
ADANITRANS 125.05(126.3)254183
AEGISCHEM 189.65(188.05)152249
AHLUCONT 279.35(275.8)10450
AIAENG 1450.3(1455.3)9522
AJANTPHARM 1397.15(1420.9)94343
AKZOINDIA 1786.05(1802.1)8647
ALBK 74.85(74.95)6169831
ALLCARGO 171.6(171.1)98567
ALOKTEXT 3.65(3.8)5321815
AMARAJABAT 834.4(840.5)178063
AMBUJACEM 263.15(262.6)1524550
AMTEKAUTO 28.45(29.05)1046057
ANANTRAJ 63.45(63.8)1086371
ANDHRABANK 57.15(56.65)2132286
APARINDS 784.75(782.6)13067
APLLTD 530.4(542.45)152022
APOLLOHOSP 1259(1273.65)230943
APOLLOTYRE 266.5(263.2)4278814
ARVIND 365.9(361.15)1277017
ASHIANA 183.5(182.2)38629
ASHOKA 185.55(184.3)73422
ASHOKLEY 109.5(109.4)10272829
ASIANPAINT 1161.7(1153.25)777721
ASTRAL 624.7(629.65)42078
ASTRAZEN 922.25(928.7)4509
ATUL 2198.85(2229.25)26284
AUROPHARMA 718.6(723.9)2192788
AVANTIFEED 1635.75(1599.8)50418
AXISBANK 519.8(515.1)7245884
BAJAJ-AUTO 2808.55(2828.15)173664
BAJAJCORP 401.9(401.15)84650
BAJAJELEC 327.7(335.7)72669
BAJAJFINSV 4991.85(4926.3)147439
BAJAJHIND 15.9(15.65)6762091
BAJAJHLDNG 2420.9(2385.5)15093
BALKRISIND 1625.7(1613.3)74414
BALLARPUR 16.6(17.25)1546832
BALMLAWRIE 250.35(249.5)258267
BALRAMCHIN 165.4(155)8767682
BANKBARODA 166.05(161.55)15878051
BANKINDIA 166(162.25)7993428
BASF 1480.5(1509.5)39765
BATAINDIA 588.15(575.4)865791
BBTC 876.2(882.75)34870
BEML 1726.15(1673.8)1128428
BERGEPAINT 247.8(251.4)438764
BFUTILITIE 380.55(383.6)179472
BGRENERGY 150.25(147.9)113807
BHARATFIN 844.8(849.05)2718509
BHARATFORG 1148.7(1151.1)701556
BHARTIARTL 418.95(413.3)2662076
BHEL 145.1(143.8)2098191
BHUSANSTL 73.15(71.4)1560313
BIOCON 384.7(390.65)1931685
BIRLACORPN 950.1(945.8)76476
BLISSGVS 163.95(160.45)316963
BLUEDART 4263.2(4288.3)6565
BLUESTARCO 700.65(699.4)52334
BOMDYEING 83.6(83.3)1179689
BOSCHLTD 24178.1(23804.4)9832
BPCL 471.15(475.6)3000612
BRFL 151.65(146.75)521513
BRIGADE 279.8(278.7)39384
BRITANNIA 3921.6(3906.65)127968
CADILAHC 543.65(545.85)280081
CANBK 368.1(364)2322450
CANFINHOME 3088.9(3107.25)55737
CAPF 772.65(766.25)517398
CARERATING 1618.55(1626.35)14618
CASTEXTECH 7(7.1)414377
CASTROLIND 400.65(402.6)676321
CCL 283.55(284.05)23829
CEATLTD 1877.15(1852.2)426337
CENTRALBK 90.55(91.25)3510322
CENTURYPLY 295.2(299.65)237494
CENTURYTEX 1188.2(1176.6)464183
CERA 2942.65(2975.2)2723
CESC 942.75(930.7)802360
CHAMBLFERT 135.45(133.9)1046400
CHENNPETRO 387(383.4)297788
CHOLAFIN 1198.2(1179.85)631015
CIPLA 560.1(566.1)753415
CLNINDIA 676.35(679.6)28774
COALINDIA 249.1(251.55)3580763
COLPAL 1079.55(1070.75)188132
CONCOR 1143.85(1141.25)206389
COROMANDEL 449.55(436.8)304314
CORPBANK 50.65(51)448235
COX&KINGS 284.85(289.75)264772
CRISIL 1857.8(1872.45)7283
CUB 176.35(167.55)908766
CUMMINSIND 987.75(989.9)189836
CYIENT 524.85(525.6)8209
DABUR 310(310.5)745445
DALMIABHA 2659.35(2649.55)55419
DBCORP 374.45(376.7)17389
DBREALTY 44.35(44.45)2014881
DCBBANK 195.5(194.05)1057815
DCMSHRIRAM 369.05(348.1)289371
DEEPAKFERT 359.35(357.05)418233
DELTACORP 170.75(172.75)2429116
DEN 84.45(83.4)83633
DENABANK 34(34)2546161
DHANUKA 749.35(750.3)27221
DHFL 456.75(460.4)1630032
DISHTV 83.3(81.6)3628671
DIVISLAB 672.9(674.3)733178
DLF 193.35(191.25)9598130
DREDGECORP 626.7(640.55)114670
DRREDDY 2383.2(2464.95)1525068
DYNAMATECH 2396.95(2370.9)952
ECLERX 1298.05(1282.75)32511
EDELWEISS 204.95(201.7)1169888
EICHERMOT 30081.2(29388.4)56838
EIDPARRY 336.85(329.05)362629
EIHOTEL 138.75(137.15)126267
ELECTCAST 32.9(32.25)706748
ELGIEQUIP 236.4(248.95)78657
EMAMILTD 1108.1(1104.55)141630
ENGINERSIN 158.85(159.45)747730
EROSMEDIA 221.9(234.4)1395018
ESCORTS 669.35(669.1)1081740
ESSDEE 39.1(39.5)34421
ESSELPACK 246.2(253.3)50209
EVEREADY 307.8(316.35)153357
EXIDEIND 217.5(216.45)2551709
FAGBEARING 4540.05(4656.35)5037
FCONSUMER 42.2(42.2)2727760
FDC 180.95(182.5)22203
FEDERALBNK 115.25(113.75)10095171
FINCABLES 466.8(476.4)57536
FINPIPE 607.15(609.7)141014
FLFL 313.1(319.4)48772
FORTIS 155.55(159.1)3445199
FSL 36.45(35.4)12483586
GAIL 376.75(379.95)1916744
GATI 121.2(121.8)303879
GDL 274.1(275.5)141161
GEPIL 715.55(705.8)37584
GESHIP 397.6(393.05)47231
GET&D 394.6(395.65)230287
GILLETTE 5243.4(5222.9)1747
GLAXO 2400.95(2443.15)9029
GLENMARK 697.05(717.45)1416845
GLOBOFFS 37.6(38.55)23951
GMDCLTD 142.3(142.65)402813
GMRINFRA 18.8(18.9)20709764
GODFRYPHLP 1130.6(1163.2)88620
GODREJCP 1037.25(1053.55)1645597
GODREJIND 663(664.6)240011
GODREJPROP 522.15(521.75)122052
GPPL 147.1(148)709030
GRANULES 136.2(138.7)676685
GREAVESCOT 160.8(161.45)86466
GREENPLY 267.55(272.45)32551
GRINDWELL 423.6(421.5)9966
GRUH 491.05(474.75)321116
GSFC 137.7(138.2)3542102
GSKCONS 5469.65(5536.05)2427
GSPL 194.75(191.85)741654
GUJFLUORO 777.55(786.65)111650
GUJGASLTD 758.75(760.5)13226
GULFOILLUB 818(824)11153
GVKPIL 12.85(12.45)31404565
HATHWAY 32.35(32.9)234598
HAVELLS 472.8(478.35)1303559
HCC 41(41.6)2580848
HCL-INSYS 48.6(48.8)1156646
HCLTECH 892.9(893.1)947283
HDFC 1789.25(1785.35)4669583
HDFCBANK 1784.4(1778.5)1842285
HDIL 86.75(85.85)8071160
HEIDELBERG 128.65(130.1)254058
HEROMOTOCO 3655.75(3630.3)504658
HEXAWARE 261.95(260.25)1592712
HFCL 18.15(18.75)8841166
HIMATSEIDE 354.65(358.45)71373
HINDALCO 219.65(215.85)5389040
HINDCOPPER 69.65(69.75)639938
HINDPETRO 383.2(374.45)4094352
HINDUNILVR 1155.75(1153.85)955459
HINDZINC 282.9(277.85)1290299
HMT 37.5(37.4)4235
HMVL 276.4(281.7)11623
HONAUT 12518.2(12450.5)759
HOTELEELA 22.85(22.75)875158
HSIL 378.45(375.55)51987
HTMEDIA 92.15(87.95)1603801
IBREALEST 227.2(223.85)7357243
IBULHSGFIN 1175.25(1175.5)767230
ICICIBANK 302.6(296.15)21526493
ICRA 3939.45(3958.3)780
IDBI 59.45(59.25)2672853
IDEA 92.45(95.55)12961089
IDFC 58.75(59.55)5510634
IFBIND 709.1(718.8)10253
IFCI 27.05(27.1)3475842
IGARASHI 1012.15(1015)6722
IGL 1179.1(1190.65)453377
IIFL 598.2(600)226177
IL&FSTRANS 92(89.5)1064092
INDHOTEL 124.65(123.3)244183
INDIACEM 203.95(202.9)4974017
INDIANB 313.35(308.5)1704915
INDOCO 200.05(200.3)9249
INDUSINDBK 1645.75(1628.35)1287974
INEOSSTYRO 1082.3(1073.55)14198
INFRATEL 401.4(403.9)3107036
INFY 1011.2(997.35)9579124
INGERRAND 861.95(853.95)8934
INOXLEISUR 256.65(251.9)166873
INOXWIND 137.55(139.1)244533
INTELLECT 110.15(111)324826
IOB 24.95(25.35)1222487
IOC 367.65(367.8)2537096
IPAPPM 320.25(316.9)81637
IPCALAB 478.6(481.5)686024
IRB 225.3(225.75)2773280
ITC 285.25(291.55)21247233
J&KBANK 83.25(84.9)334009
JAGRAN 176.05(176.05)32375
JAICORPLTD 85.85(86.2)682623
JBCHEPHARM 309.9(313.6)21377
JBFIND 209.3(225.4)764457
JCHAC 2033.55(2038.85)4501
JETAIRWAYS 596.7(596.25)1119540
JINDALPOLY 378(372.25)68300
JINDALSTEL 153.4(149.85)13711466
JISLJALEQS 106.05(107.55)2419049
JKCEMENT 1018(1012.25)11907
JKIL 290.25(296.35)112599
JKLAKSHMI 457.65(443.3)44736
JKTYRE 161.9(162.35)1928001
JMFINANCIL 120.15(122.35)406096
JPASSOCIAT 29.4(29.55)83972263
JPINFRATEC 21.85(22.55)4523554
JPPOWER 7.4(7.4)15067039
JSWENERGY 70.45(72.05)21450066
JSWHL 1733.2(1752)1850
JUBILANT 714.95(724.95)134931
JUBLFOOD 1317.75(1312.6)1182849
JUSTDIAL 378.55(373.25)1492540
JYOTHYLAB 370.6(372.4)129822
KALPATPOWR 348.55(342.65)25930
KANSAINER 457.5(450.05)139245
KEC 304.6(303.7)339944
KESORAMIND 141.1(141.1)112944
KIRLOSENG 403.7(400)33657
KITEX 262.05(280.2)488015
KOLTEPATIL 168.05(169.2)33844
KOTAKBANK 1021.65(1012.7)2464607
KPIT 127.95(127)1488227
KRBL 459.3(466.2)111772
KSCL 692.35(683.5)1274075
KSK 8.55(8.6)1121129
KTKBANK 153.9(153.05)1473795
KWALITY 145.75(149.15)478801
L&TFH 175(170.4)11666200
LAKSHVILAS 178.45(179.5)614320
LAOPALA 515(511.9)7104
LAXMIMACH 5913.5(5754.3)20190
LICHSGFIN 690.45(720.9)6657351
LITL 1.25(1.2)55558998
LT 1193.95(1161.4)5000536
LUPIN 1032(1063.9)4692583
M&M 1403.3(1392.2)510904
M&MFIN 401(401.65)2947094
MAGMA 168.95(169.7)79854
MAHINDCIE 250.35(251.7)94063
MAHLIFE 422.3(423.25)26757
MANAPPURAM 106.75(105.15)3125189
MANPASAND 799.4(807.15)94169
MARICO 334.7(332.4)838780
MARKSANS 42.45(44.6)2072584
MARUTI 7750.05(7630.45)505371
MAYURUNIQ 361.35(363.15)18068
MCDOWELL-N 2535.7(2560.1)253196
MCLEODRUSS 176(174.4)340101
MERCK 1233.95(1247.8)8629
MHRIL 407.95(408.9)34274
MINDACORP 105.35(107.2)112299
MINDTREE 477.45(479.5)150644
MMTC 61.25(61.8)582099
MOIL 353.95(331)766362
MONSANTO 2733.35(2730.15)4010
MOTHERSUMI 325(324.9)2114927
MOTILALOFS 1067.65(1102.1)98763
MPHASIS 604.6(594.45)142284
MRF 69198.75(69119.7)8841
MRPL 124.25(124.15)1265717
MTNL 20.75(21)699285
MUTHOOTFIN 474.15(467.5)889969
NATCOPHARM 972.85(977.8)89979
NATIONALUM 69.85(69.6)4382136
NAUKRI 993.9(993.25)52983
NAVKARCORP 202.95(202.65)23109
NCC 88.9(89.85)2432412
NETWORK18 55.6(57.1)503522
NHPC 30.35(30.2)3430985
NIITTECH 515.5(517.9)319095
NITINFIRE 6.3(6.55)2180089
NLCINDIA 101(100.8)135222
NMDC 126.75(122.9)4481370
NTPC 164.2(163.9)9432683
OBEROIRLTY 386.35(391.7)188916
OFSS 3622.65(3603.45)11170
OIL 287.5(281.75)761903
OMAXE 204.6(206.2)503976
ONGC 169.4(164.75)13899095
ORIENTBANK 148.05(146.45)4390019
ORIENTCEM 156.05(157.8)373750
ORISSAMINE 1984.1(1954.25)8519
PAGEIND 16378.45(16500.75)41874
PARSVNATH 23.35(22.7)465715
PCJEWELLER 255.1(248.1)2377103
PEL 2952.5(2930.7)250116
PERSISTENT 646.6(644.95)111197
PETRONET 203.95(202.45)11862219
PFC 124.4(123.4)2007125
PFIZER 1782.6(1791.15)23913
PFS 40.05(39.8)704649
PGHH 8041.95(7968.2)1606
PHOENIXLTD 487.4(491.1)15429
PIDILITIND 795.85(787.9)591799
PIIND 765.75(765.1)99741
PNB 162.3(158.85)13159766
POLARIS 230.55(233.1)55658
POWERGRID 223.3(214.65)9789646
PRAJIND 76.95(76.25)148136
PRESTIGE 268.7(255.85)631756
PRISMCEM 119.8(120.25)115980
PTC 120.5(114.45)3480688
PUNJLLOYD 21.25(21.75)2556344
PURVA 75.7(75.2)106934
PVR 1340.55(1340)133803
RADICO 141.5(139.35)1520546
RAIN 129.85(129.95)1542146
RAJESHEXPO 711.2(699.85)250215
RALLIS 240.85(242.4)79707
RAMCOCEM 678.7(668.9)214546
RAMCOSYS 431.85(438)65865
RATNAMANI 820.4(818.95)7278
RAYMOND 791.75(786.25)533556
RCF 87.2(87.1)2726371
RCOM 26.25(26.45)18081784
RDEL 62.25(62.85)1269991
RECLTD 175.05(175.4)3051597
REDINGTON 149.05(148.45)301909
RELAXO 475.4(479.1)12248
RELCAPITAL 724.4(718.65)5764372
RELIANCE 1615.2(1594.45)3787034
RELINFRA 528.65(526)1725572
RENUKA 18.15(18.55)8783723
REPCOHOME 741.45(756.15)134441
RIIL 465.7(461.95)286051
RKFORGE 526.7(521.55)7021
ROLTA 58.1(57.35)787799
RPOWER 45.35(45.4)3526670
RTNPOWER 6.65(6.7)2063937
RUCHISOYA 23.3(24.05)501862
SADBHAV 293.4(291.35)211429
SADBHIN 104.6(105.05)3652
SAIL 63.25(62.55)5526155
SANOFI 4304.5(4265)1491
SBIN 312.5(299.1)41547584
SCHNEIDER 131.6(132.85)75620
SCI 82.8(82.25)623040
SHARDACROP 473.4(483.35)45392
SHILPAMED 660.35(645.15)131228
SHK 264.65(270.65)32968
SHOPERSTOP 348.7(346.1)24066
SHREECEM 18601.7(17495.4)61360
SHRIRAMCIT 2298.1(2250.4)110277
SIEMENS 1455.15(1446.3)511432
SIMPLEXINF 484.55(495.95)9820
SINTEX 37.2(36.2)42764345
SITINET 25.9(25.9)684753
SJVN 33.3(33.05)1219257
SKFINDIA 1555.9(1548.85)7100
SMLISUZU 1125.9(1134.15)11286
SNOWMAN 56.1(56.15)215238
SOBHA 399.3(396.55)81399
SOMANYCERA 802.25(792.05)71982
SONATSOFTW 166.75(166.5)110298
SOUTHBANK 30.15(30.35)9854533
SPARC 378.75(374.1)574390
SREINFRA 117.05(119)1530380
SRF 1518.75(1540.6)175486
SRTRANSFIN 1017(970.1)3737467
STAR 1058.9(1083.9)182616
STCINDIA 178.4(181.6)205444
SUNDARMFIN 1677.2(1689.3)20041
SUNDRMFAST 414.5(408.3)329879
SUNPHARMA 531.65(550.8)5404990
SUNTV 780.35(797.1)690147
SUPREMEIND 1120.8(1120.7)92383
SUVEN 166.7(168.5)189318
SUZLON 18.95(19.2)59278304
SWANENERGY 132.55(132.15)143965
SYMPHONY 1448.55(1461.2)22482
SYNDIBANK 73.7(75)6420706
SYNGENE 474.2(483.8)66244
TAKE 149.3(152.65)103566
TATACHEM 619.9(623.8)537150
TATACOFFEE 129.2(129.1)354729
TATACOMM 671.1(674.5)277116
TATAELXSI 1753.15(1746.5)427479
TATAGLOBAL 169.55(169.15)1896521
TATAMOTORS 444.6(445.85)3804621
TATAMTRDVR 260.5(261.95)1387083
TATAPOWER 82(82.15)2681618
TATASPONGE 833.95(828.5)182289
TATASTEEL 567.1(551.9)5624650
TBZ 109.95(107.9)1614344
TCS 2491.8(2484.3)1009831
TECHM 385.85(381.3)1535812
TECHNO 367.55(370.25)16615
TEXRAIL 93.45(91.35)677022
THERMAX 870.25(890.6)22721
THOMASCOOK 224.95(225.35)602253
TIDEWATER 5884.55(5891.75)1009
TIMKEN 719.95(734.7)19365
TITAN 544.25(533.15)1113439
TNPL 371.95(386)229004
TORNTPHARM 1318.05(1245.75)1000076
TORNTPOWER 181.95(182.2)513209
TREEHOUSE 16.1(16.6)76738
TRIDENT 82.55(83.9)441782
TRITURBINE 142.65(144.2)27919
TTKPRESTIG 6382.25(6384.25)820
TTML 7.85(7.7)5822821
TUBEINVEST 775.6(771.25)19035
TV18BRDCST 40.05(39.85)3487346
TVSMOTOR 582.1(582.95)354678
TVSSRICHAK 3611.5(3681.05)8656
TVTODAY 241.3(241.85)59221
UBL 820.6(817.2)108734
UCOBANK 33.1(33.85)951531
UFLEX 444.2(446.35)164030
ULTRACEMCO 4056.9(4024.2)198206
UNICHEMLAB 265.45(266.75)24620
UNIONBANK 158.05(157)4245041
UNITECH 8.7(8.85)26920061
UPL 877.15(868.5)2020713
VAIBHAVGBL 532.55(523.75)4912
VAKRANGEE 441.25(452.75)1033126
VEDL 279.85(274.6)6227981
VIDEOIND 24.7(24.95)675989
VIJAYABANK 70(70.35)1413272
VINATIORGA 1037.75(1029.6)11812
VIPIND 172.45(175.1)151675
VOLTAS 504.25(510.8)769126
VRLLOG 327.25(326.85)36394
VSTIND 3100.5(3118.95)1554
VTL 1218.65(1209.85)28500
WABAG 610.05(611.2)141197
WABCOINDIA 5463.7(5387.65)7898
WELCORP 129.25(129.8)446122
WELSPUNIND 82.2(84.7)869236
WHIRLPOOL 1170.65(1156.25)23586
WIPRO 288.45(289.05)2550406
WOCKPHARMA 607(617.75)275129
WONDERLA 351.9(357.15)23483
YESBANK 1809.5(1841.85)4353547
ZEEL 541.75(540.6)1133189
ZEELEARN 43.3(44.05)424277
ZENSARTECH 800.25(798.25)2911
ZYDUSWELL 892.65(881.95)3172

బిఎస్‌ఇలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు

ACI INFOCOM 6.97(7.12)132
ADITYA SPIN. 9.03(9)840
AGRO TECH FO 512(522.75)477
AISHWARYA TE 4.51(4.7)900
ALPHAGEO (I) 854.35(851.8)4490
ALU FLUORIDE 59.95(58.85)3631
AMAR RAJA BA 834.5(839)12913
ANDHRA BANK 57(56.7)150549
ANDHRA CEMEN 9.91(9.86)27815
ANDHRA PETRO 26.8(26.6)48618
ANJANI PORTL 223.15(221.75)3239
ASTRA MICRO 134.2(138.25)105108
AUROB.PHARMA 719.4(724.05)240908
AVANTEL LTD 241.35(247)3105
AVANTI FEEDS 1638.6(1601.3)4746
B.N.RATHI SE 36.9(36.9)2978
BALAJI AMINE 330.2(331.5)2898
BAMBINO AGRO 199(193.85)4832
BARTRONICSIN 15.46(15.42)7604
BHAGIRA.CHEM 187.2(182.75)35394
BHAGYA INL 24.8(25.05)7170
BHARATFIN 845.9(845.95)166391
BNR UDYOG 38.25(42.3)1379
CAMBRIDGE 77.4(78.95)1727
CAT TECHN. .59(.57)2065
CCHHL 14.86(14.74)22316
CCL PRODUCTS 283(282.3)1278
CELESTIAL 24.8(23.15)42707
CIL SECURITS 39.6(37.85)3485
COROM INTER 448.7(437)36036
CUBEX TUBING 18.5(19)1949
CYBERMATE 3.41(3.36)92579
CYIENT 525(524)1003
DANLAW TECH. 54.75(49.1)10470
DECAN CEMENT 1159.95(1169.9)622
DIAMONPOWER 26.85(27.4)24135
DIVI'S LAB. 671.9(673)80966
DIVYA.GRANIT 104(107.5)8009
DQ ENT 14.16(13.96)4118
DR.REDDY'S 2385.5(2462.05)90443
EMPEE SUGARS 5.66(5.81)27357
EVEREST ORG. 100(99.5)286
FACOR ALLOYS 4.08(4.17)153321
FIRSTOBJ 16.3(16.6)4299
GATI LTD. 120.9(121.45)58992
GAYATRI BIO 12.35(13)1150
GAYATRI PROJ 169.35(167.55)9656
GENNEX LAB 4.46(4.42)112708
GMR INFRASTR 18.75(18.85)2190307
GODAVARI DRU 40.15(40.45)4405
GOLDST INFRA 70.15(70.85)18127
GOLDSTONE EN 8.2(7.85)9795
GRANULES (I) 136.1(138.4)68888
GVK POWERINF 12.83(12.45)7119104
HBL P SYS 47.7(48.95)33578
HERITGFOOD 1239(1229.1)1024
HIND.FLUROCA 15.39(15.39)1367
HINDUSTN BIO 1.02(1.02)1000
I.C.S.A. IND 3.3(2.75)34839
IKF TECHNO .68(.65)186647
INCAP LTD. 42.85(44.7)1175
IPAPPM 321(316.3)19174
IVRCL LTD 6.77(7.23)990139
KAKATIYA CEM 384.9(385.15)4608
KALLAM SPG. 28(27.95)17536
KARAN WOO-SN 1.09(1.14)100
KAVERI SEED 691.95(683.25)75844
KCP LTD 103.65(104.5)17855
KERNEX MICRO 36.15(36.9)11839
KNR CONST 211.25(208.75)2077
KREBS BIOCHM 101(100)3150
LANCO INFRA 1.21(1.16)19788826
LOKESH MACH 81.05(81.15)4628
MADHUCON PRJ 32.05(32.95)29554
MOLD-TEK TEC 49.8(50.3)501
MOSCHIP SEMI 46.55(47.5)47042
MSR INDIA 25.75(26.95)109554
N C L IND. 196.25(204.95)14306
NAGAR.AGRICH 38.4(38)45642
NATCO PHARM 973.55(977.75)27540
NCC 88.85(89.9)286082
NEHA INTER. 6.09(6.41)37978
NETTLINX LTD 92.85(93.05)14709
NEULAND LAB. 1446.4(1453.5)837
NIHAR INFO 17.6(17.5)4462
NILE LTD. 623.1(640.65)11763
NTL 4.96(4.95)25801
OIL COUNTRY 46.85(46.05)2761
PADMALAYA TE 9.04(8.61)30359
PALRED 110.95(112.4)28029
PANYAM CEMEN 66.6(64.9)5009
PENNAR STEEL 54.75(54.75)55885
PFL INFOTECH 5.77(5.77)3550
PHYTOCHEM I. 59.9(58.25)1584
PITTI LAMIN. 54.95(53.1)18519
POKARNA LTD 1294.65(1326.75)1079
PRAJAY ENGS. 9.33(9.47)13465
PREMIER EXPL 487.15(503)4325
PRISM CEMENT 119.75(120.05)28418
RAIN 129.9(130)181391
RAJ PACKAGIN 57.85(59.95)22038
RAJVIR IND 43(41.45)1
REG.CERAMIC 5.9(5.8)4508
RESTILE CER. 5.5(5.69)12247
SAAMYA BIO 1.8(1.79)824
SAGAR CEM. 839.3(825)754
SAMKRG PIST. 296.45(293.65)7543
SAMPRE NUTRI 46.5(44.3)13047
SANGHI IND. 89.5(92.2)63852
SATVAH.ISPAT 42.05(42.8)14792
SAVEN TECHNO 22.8(22.85)11810
SIBAR AUTO 12.6(13.25)60
SMPL 2.13(1.9)296167
SMS PHARMACE 77.55(79.3)5049
SREE RAYALA 134.6(137.55)3073
STEEL EXCH 94.1(89)190252
SUJANA INDUS 1.29(1.28)71879
SURANATP 5.15(5.32)7760
SURYACHAKRA 1.68(1.69)88765
SURYAMBA SP 58(59)40
SURYAVA SPIN 9.28(8.84)350
SURYLAK.COTT 110.4(108.55)1082
SUVEN LIFE S 166.4(168.3)66511
TAJ GVK HOTL 163.45(159.55)9744
TANLA 39.05(38.7)250238
TRANSCORP IN 19.1(18.25)7706
TRANSGENE BI 2.76(2.9)35659
TRANSPORT CO 313.7(311.7)2787
USHER AGRO 8.07(8.07)14398
VICEROY HOTE 19.25(19.45)28183
VIJAY TEXTIL 60(63.15)43893
VIMTA LABS 150.1(146.45)13517
VIRAT CRANE 36.5(36.15)1888
VIRINCHI 88.4(87.25)31933
VISAKA IND. 473.9(482.45)7596
VISTA PHARMA 32.1(32.95)25814
VIVIMED LABS 124.85(125)224161
VST INDUS. 3097.65(3139.25)228
WATERBASE 106.3(106.1)42251
XLENERGY 1.95(1.96)2360
YBRANTDIGI 7.3(7.3)179107
ZEN TECH 57.1(56.6)4358
ZENOTECH 54.8(52.2)10934

బడి మూత.. నిలిపివేత

(మొదటి పేజీ తరువాయి)

అంశాన్ని అనవసరంగా రాద్ధాంతం చేయవద్దని సూచించారు. తక్కువ మంది విద్యార్థులున్న స్కూళ్లను విలీనం చేయాలనుకుంటే, పక్కనే ఉన్న స్కూళ్ల వివరాలు, పక్క గ్రామంలో ఉంటే రవాణా సౌకర్యం? స్కూల్ ఎన్ని కిలో మీటర్ల దూరంలో ఉంది? తదితర పూర్తి సమాచారాన్ని పాఠశాల విద్య డైరెక్టర్ కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు. ఈ వివరాల ఆధారంగా ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకున్న తర్వాతనే తదుపరి చర్యలు ఉంటాయని ఆదేశాల్లో పేర్కొన్నారు

బదిలీలను అడ్డుకునేందుకు బోగస్ ఎన్‌రోల్‌మెంట్

మూసివేత, సర్దుబాటు నుంచి స్కూళ్లను కాపాడుకునేందుకు కొన్నిచోట్ల టీచర్లు అక్రమాలకు పాల్పడుతున్నారు. బోగస్ ఎన్‌రోల్‌మెంట్ చూపిస్తున్నారు. 10 మంది లోపున్న ప్రైమరీ స్కూళ్లు, 20 మంది లోపున్న యూపీఎస్‌లు, 50 మంది విద్యార్థుల కంటే తక్కువగా ఉన్న ఉన్నత పాఠశాలలను సర్దుబాటు చేసేందుకు ఇప్పటికే కొన్ని జిల్లాల్లో ప్రక్రియ చేపట్టారు. 2016-17 విద్యా సంవత్సరం డైస్ లెక్కల ఆధారంగా ఈ ప్రక్రియ చేపట్టారు. కానీ, కొన్ని జిల్లాల్లో 2017-18 విద్యా సంవత్సరం బడిబాటలో విద్యార్థుల నమోదు ఆధారంగా విలీన ప్రక్రియ ఉంటుందని జిల్లా కలెక్టర్లు స్థానికంగా ఆదేశాలు జారీ చేశారు. దాంతో, బదిలీల నుంచి తమను తాము కాపాడుకోవడానికి కొంతమంది టీచర్లు విద్యార్థుల సంఖ్యను పెంచి చూపిస్తున్నారు. ఇప్పటికే బడిబాట కార్యక్రమం పూర్తి కావడంతో స్కూళ్లలో ప్రవేశాలు పొందిన విద్యార్థులతోపాటు ఇప్పటికే ఉన్న విద్యార్థుల అడ్మిషన్ నంబరుకు ఆధార్ నంబర్ అనుసంధానం చేసి చైల్డ్ ఇన్ఫోకు వివరాలు అప్‌లోడ్ చేయాలని విద్యా శాఖ ఆదేశాలు జారీ చేసింది. బోగస్ ఎన్‌రోల్‌మెంట్‌కు చెక్ పెట్టేందుకు ఆధార్ లింకు పెట్టింది. కానీ, వేరే స్కూల్లో అడ్మిషన్ పొందిన విద్యార్థులు కూడా తమ స్కూల్లోనే చదువుతున్నారని కొందరు చూపిస్తున్నారు. విద్యార్థులు టీసీ తీసుకుని వెళ్లిపోయినా మరికొందరు వారి వివరాలను చైల్డ్ ఇన్ఫోకు అప్‌లోడ్ చేస్తున్నారు. ఇటువంటి సందర్భాల్లో రెండోసారి వివరాలను అప్‌లోడ్ చేద్దామంటే కుదరడం లేదు. ఉదాహరణకు, కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నల్లగొండ జడ్పీ హైస్కూల్‌లో సౌమ్య అనే విద్యార్థిని రెండు నెలల కిందట అడ్మిషన్ తీసుకుంది. ఆమె వివరాలను చైల్డ్ ఇన్ఫోకు అప్‌లోడ్ చేస్తే వెబ్‌సైట్ స్వీకరించలేదు. ఇందుకు కారణం.. ఆమె గతంలో వరంగల్ జిల్లా కమలాపూర్ మండలం అంబాల స్కూల్లో చదువుకున్నారు. అక్కడి నుంచి ఇక్కడికి వచ్చారు. కానీ, అంబాల స్కూలు హెడ్మాస్టరు సౌమ్య పేరు తొలగించలేదు. పైగా, ఆమె పేరు, అడ్మిషన్, ఆధార్ వివరాలను ఈ ఏడాది కూడా ముందుగానే అప్‌లోడ్ చేశారు. దాంతో, నల్లగొండ స్కూలు నుంచి ఆమె ఎన్‌రోల్‌మెంట్‌ను తీసుకోలేదు. ఫలితంగా, భవిష్యత్తులో మధ్యాహ్న భోజనం, ఇతర ప్రభుత్వ పథకాలకు సౌమ్య అనర్హురాలు అవుతుందని సంబంధిత స్కూల్ యాజమాన్యం అంటోంది. ఇలా చాలా జిల్లాల్లో విద్యార్థుల బోగస్ ఎన్‌రోల్‌మెంట్ పెంచి చూపిస్తూ తమ స్థానాలు పదిలం చేసుకునేందుకు కొంత మంది, స్కూళ్లు మూతపడకుండా ఉండేందుకు మరికొంత మంది టీచర్లు అందుబాటులో ఉన్న అన్ని ప్రయత్నాలు చేస్తున్నారని విద్యా శాఖ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు.

బస్ షెల్టర్ నుంచి భవనంలోకి..



- కష్టాలు గట్టెక్కిన మెట్టుతాండా విద్యార్థులు
- కలెక్టర్ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం
- 'ఆంధ్రజ్యోతి'కి తల్లిదండ్రుల కృతజ్ఞతలు

మెదక్ రూరల్: ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ మూడేళ్లుగా బస్ షెల్టర్‌లో చదువులు సాగిస్తున్న విద్యార్థులు ఎట్టకేలకు సోమవారం పక్కా భవనంలోకి అడుగిడారు. మెదక్ జిల్లా హవేళీఘణపూర్ మండలం వాడి పంచాయతీ పరిధిలోని మెట్టుతండాలోని దుస్థితిపై 'ఆంధ్రజ్యోతి' జూలై 29న 'బస్‌షెల్టర్‌లో బడి' అన్న కథనాన్ని ప్రచురించింది. స్పందించిన జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి విద్యాశాఖాధికారులు, కాంట్రాక్టర్‌తో చర్చించారు. రూ.20 లక్షలతో నిర్మితమైన భవనం అధికారుల సమన్వయం లోపంవల్ల తెరుచుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు పూర్తయిన వరకు కాంట్రాక్టర్‌కు హామీ పత్రం రాసిచ్చి స్కూల్ భవనాన్ని స్వాధీనం చేసుకోవాలని ఆదేశించడంతో విద్యాశాఖాధికారులు.. కాంట్రాక్టర్, గ్రామసర్పంచ్‌తో మాట్లాడి స్వాధీనం చేసుకున్నారు. 'ఆంధ్రజ్యోతి' కథనం వల్లే అధికారుల్లో స్పందన వచ్చిందని విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.



లిఖిత్‌రెడ్డిని పరీక్షిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో ప్రవీణ్‌చందర్, చేర్యాల తహసిల్దారు విజయ్‌సాగర్

పేదింటి 'గుండెకు' కొండంత భరోసా

- సీఎం కేసీఆర్ ఆరా.. కలెక్టర్‌కు పురమాయింపు
- పోతిరెడ్డిపల్లిని సందర్శించిన తహసీల్దారు, డాక్టర్
- లిఖిత్‌రెడ్డి దీనస్థితిపై నివేదిక.. శస్త్ర చికిత్సకు కలెక్టర్ ఆదేశాలు

చేర్యాల: పేదింటి బాలుడి గుండె ఆపరేషన్‌కు భరోసా లభించింది. ఆర్థిక స్థోమత లేక తల్లడిల్లుతున్న నిరుపేద తల్లిదండ్రులకు ప్రభుత్వం మనోధైర్యం కల్పించింది. హృద్రోగ సమస్యతో బాధపడుతున్న పోతిరెడ్డిపల్లి బాలుడి దీన స్థితిపై సీఎం కేసీఆర్ ఆరా తీశారు. ఆపరేషన్ కోసం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకట్రామారెడ్డిని ఆదేశించారు. నాలుగేళ్లుగా గుండె సంబంధిత వ్యాధితో సతమతమవుతున్న ఏడేళ్ల బాలుడు బోకూరి లిఖిత్‌రెడ్డి దీన స్థితిపై సోమవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన "సీఎం గారూ.. స్పందించరూ.." కథనానికి సీఎం కేసీఆర్ కార్యాలయ అధికారులు స్పందించారు. లిఖిత్‌రెడ్డి ఆపరేషన్‌కు చర్యలపై నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం చేర్యాల తహసీల్దార్ విజయ్‌సాగర్, జిల్లా వైద్యాధికారి ప్రవీణ్‌చందర్ పోతిరెడ్డిపల్లికి వెళ్లారు. లిఖిత్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై తల్లిదండ్రులు బాల్‌రెడ్డి, లావణ్యలను అడిగి తెలుసుకున్నారు. వైద్య పరీక్షలు నిర్వహించిన యశోద ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి ఆపరేషన్‌కు రూ.40 లక్షలకు పైగా ఖర్చవుతుందని తెలుసుకున్నారు. విషయాన్ని జిల్లా కలెక్టర్‌కు తెలపగా.. బాలుణ్ని యశోద ఆస్పత్రికి తీసుకెళ్లి శస్త్ర చికిత్స చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. దీనికయ్యే ఖర్చును ప్రభుత్వం భరిస్తుందన్నారు. దీంతో ఆదుకున్న సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు.. లిఖిత్‌రెడ్డి దీనస్థితిని వెలుగులోకి తీసుకొచ్చిన 'ఆంధ్రజ్యోతి'ని అభినందించారు.



చెన్నూరు చేనేత కార్మికులకు బతుకమ్మ చీరల ఆర్డర్!

హైదరాబాద్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): చెన్నూరు చేనేత సహకార సంఘం కార్మికులకు బతుకమ్మ చీరల తయారీ అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం రానున్న విజయదశమి (దసరా) పండుగకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దాదాపు 85 లక్షల మంది మహిళలకు బతుకమ్మ చీరల కిట్‌లను బహుమతిగా అందించాలని నిర్ణయించిన విషయం విదితమే. అయితే బతుకమ్మ చీరల తయారీ మొత్తం సిరిసిల్ల ప్రాంతంలోని చేనేత కార్మికులకే అప్పగించారు. మాకు అవకాశం కల్పించాలని చెన్నూరు చేనేత సహకార సంఘం నేత కార్మికులు రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ అంశంపై 'మమ్మల్ని బతికించండి ' అని చెన్నూరు చేనేత కార్మికులకు సంబంధించి సోమవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన వార్తకు ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించారు. ఈ మేరకు చెన్నూరు ప్రాంత చేనేత కార్మికులకు సైతం బతుకమ్మ చీరల తయారీ ఆర్డర్ ఇవ్వాలని అధికారులను ఆదేశించినట్టు సమాచారం.

గిరిజన ప్రాంతాల్లో రోడ్లకు మూడేళ్ల ప్రణాళిక

- తొలిఏడాది రూ.250 కోట్లతో 432 ప్రాంతాల్లో రోడ్లు
- దొంగచింత-సోనాపూర్ రహదారికి రూ.89 లక్షలు
- 'ఆంధ్రజ్యోతి' కథనంపై సీఎం కేసీఆర్ స్పందన

హైదరాబాద్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): గిరిజన ప్రాంతాల్లో రహదారులపై 'ఆంధ్రజ్యోతి' ప్రచురించిన కథనం ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావును కదిలించింది. 'ఆపదొస్తే కాటికే దారి' అనే శీర్షికన సోమవారం ఆదిలాబాద్ జిల్లాలోని 243 గ్రామ పంచాయతీల పరిధిలోని 1257 గిరిజన గూడెలపై ప్రచురించిన కథనంపై ఆయన స్పందించారు. రోడ్ల పరిస్థితి దారుణంగా ఉండటంతో గిరిజనులు పడే అవస్థలను కథనం వెలుగులోకి తేవడంతో రాష్ట్రంలోని గిరిజన ఆవాస ప్రాంతాలకు రోడ్ల సౌకర్యం కల్పించడానికి మూడేళ్ల ప్రణాళికను సిద్ధం చేసి... ఈ ఏడాది నుంచే పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆదిలాబాద్ జిల్లాలో రోడ్లపై ప్రచురించిన కథనానికి స్పందించి... సీఎంవో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి భూపాల్‌రెడ్డితో పాటు ఇతర అధికారులతో సీఎం మాట్లాడారు. ఉట్నూరు ప్రాంతంలోని దొంగచింత-సోనాపూర్ రహదారిని వెంటనే నిర్మించాలని, మొదటి ఏడాది నిర్మించతలపెట్టిన రహదారుల జాబితాలో దీన్ని చేర్చాలని ముఖ్యమంత్రి సూచించారు. మిగతా ఎస్టీ ఆవాస ప్రాంతాల రహదారుల విషయంలో కూడా వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి బెనహర్ మహేష్ దత్ ఎక్కా, కమిషనర్ లక్ష్మణ్‌తో సీఎంవో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి భూపాల్ రెడ్డి సమావేశమయ్యారు. రాష్ట్రంలో 1200 ఎస్టీ ఆవాస ప్రాంతాలకు రహదారి సౌకర్యం కల్పించే ప్రణాళికపై చర్చించారు. తొలి ఏడాది రూ.250 కోట్లతో 432 ఆవాస ప్రాంతాలకు రహదారి సౌకర్యం కల్పించాలని నిర్ణయించారు. మొదటి విడతలో రూ.89 లక్షల వ్యయంతో దొంగచింత-సోనాపూర్ రహదారిని నిర్మించాలని స్పష్టం చేశారు.

ఏకీకృతం ఆగింది

- నిబంధనల అమలుపై యథాతథ స్థితి
- హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

హైదరాబాద్, జూలై 31(ఆంధ్రజ్యోతి): పంచాయతీ రాజ్, ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఒకే సర్వీసు నిబంధనల కింద పదోన్నతులు ఇవ్వాలన్న తెలంగాణ ప్రయత్నం నిర్ణయంపై హైకోర్టు స్టే ఇచ్చింది. సవరించిన రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వగా, యథాతథస్థితి(స్టేటస్‌కో) కొనసాగించాలని ఉమ్మడి హైకోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ మేరకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేష్ రంగనాథన్, జస్టిస్ ఉమాదేవిల ధర్మాసనం సోమవారం ఉత్తర్వులిచ్చింది. దీనిపై పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని సర్కారును ఆదేశించింది. ఏకీకృత సర్వీసు నిబంధనల కోసం రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ పలువురు ఉపాధ్యాయులు దాఖలు చేసిన పిటిషన్లను ధర్మాసనం మరోసారి విచారించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 371(డి)కి విరుద్ధంగా ఏకీకృత సర్వీసు నిబంధనలను ఆమోదిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారని పిటిషనర్ల తరఫు న్యాయవాది ఎస్.రామచందర్‌రావు వాదించారు. మండల, జిల్లా పరిషత్ పాఠశాలల ఉపాధ్యాయులు స్థానిక సంస్థల నియంత్రణలో ఉంటారని, వారిని ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పరిగణించడం నిబంధనలకు విరుద్ధమని చెప్పారు. రాష్ట్రపతి ఉత్తర్వుల ఆధారంగానే పదోన్నతులు కల్పిస్తున్నారని, ఆ ఉత్తర్వులే రాజ్యాంగ విరుద్ధమని వివరించారు. అయితే ఆర్టికల్ 371(డి) ప్రకారం రాష్ట్రపతికి ఉత్తర్వులు ఇచ్చే అధికారం ఉందని అదనపు ఏజీ జె.రామచందర్‌రావు పేర్కొన్నారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టాల్సి ఉందని ధర్మాసనం అభిప్రాయపడింది. విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది.

ఈ ఏడాది పదోన్నతులు డౌటే

హైకోర్టు స్టేటస్‌కో ఉత్తర్వులు ఇవ్వడంతో ఏకీకృత సర్వీస్ రూల్స్‌కు మరోసారి బ్రేక్ పడింది. దీంతో ఉమ్మడి సీనియార్టీ జాబితా ఆధారంగా పదోన్నతులు పొందుదామని ఆశపడ్డ టీచర్ల ఆశలపై నీళ్లు చల్లినట్లయింది. 12 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం పంచాయతీరాజ్ టీచర్లను లోకల్ కేడర్‌గా అసైన్ చేసుకునేందుకు తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలు ప్రతిపాదనలు సిద్ధం చేసి, కేంద్రానికి పంపించాయి. పంచాయతీరాజ్ టీచర్లు, హెచ్ఎం, ఎంఈఓ, డైట్ సీనియర్ లెక్చరర్ పోస్టులను లోకల్ కేడర్‌లో పొందుపర్చాలన్న 2 రాష్ట్రాల విజ్ఞప్తి మేరకు రాష్ట్రపతి ఇటీవల ఆమోదం తెలిపారు. వెంటనే కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. దానికి అనుగుణంగా విద్యాశాఖ నిబంధనల రూపకల్పనలో నిమగ్నమయింది. రేపో మాపో విద్యాశాఖ సర్వీసు నిబంధనల ఉత్తర్వులు జారీ చేస్తుందని, దసరాలోపు పదోన్నతులు లభిస్తాయని టీచర్లు ఆశపడ్డారు. హైకోర్టు ఆదేశంతో సర్వీసు రూల్స్ జీవో జారీకి బ్రేక్ పడింది. కేసు విచారణ పూర్తయ్యేందుకు సమయం పట్టే అవకాశం ఉండటం, ఫార్మేటివ్ 1 పరీక్షలు కూడా పూర్తి కావడంతో ఈ విద్యా సంవత్సరంలో పదోన్నతుల ప్రక్రియ జరిగేలా కనిపించడం లేదు.

వెలుగింట్లో చీకటి బతుకులు!

(మొదటి పేజీ తరువాయి)

పాలక మండళ్లు తీసుకున్నాయి. వెనువెంటనే ఉత్తర్వులు అందించి... కొలువుల్లో చేర్చుకున్నాయి. ఇది క్రమబద్ధీకరణ కాదని, కేవలం కాంట్రాక్టర్లతో సంబంధం లేకుండా ఉద్యోగులకు న్యాయంచేసే ప్రక్రియ మాత్రమేనని తెలంగాణ విద్యుత్ జేఏసీ వాదిస్తోంది. 20,903 మందిలో చాలామంది 28 ఏళ్లుగా పని చేస్తున్నారని, 51 శాతం మంది రానున్న పదేళ్లలో పదవీ విరమణ చేస్తున్నారని ప్రస్తావించింది. సగం జీవితకాలం చాలీచాలని జీతానికే పని చేశారని గుర్తు చేసింది. కాంట్రాక్టర్లు కమీషన్ల కోసమే ఇబ్బందులు సృష్టిస్తున్నారని సంఘాల నేతలు మండిపడుతున్నారు. వీరికి విపక్షాల సహకారం కూడా కొంత ఉందని ఆక్షేపిస్తున్నారు. "20 ఏళ్ల కిందట ఉద్యోగంలో చేరా... విలీనమైనా మరో 14 ఏళ్లలో రిటైరవుతా. జీవితంలో ఒకే ఒక ఆశ ఉంది... రెగ్యులర్ ఉద్యోగిగా జీతం అందుకోవాలని. దానికే ఎసరు పెడితే బతికేదెట్లా" అని ఓ కాంట్రాక్టు ఉద్యోగి ఆంధ్రజ్యోతి ప్రతినిధి ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ విలీనం చేసుకుంటామని ఆర్నెల్ల కిందట ప్రకటించిన నిర్ణయంపై ప్రధానంగా కాంట్రాక్టర్లు గుర్రుగా ఉన్నారని కార్మిక సంఘాలు మండిపడుతున్నాయి.

నాలుగు విద్యుత్ సంస్థల్లో 1100 మంది ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్టర్లు రిజిస్టర్ అయి ఉన్నారు. వీరికింద 23,667 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. ప్రతీనెల ఉద్యోగి పేరు మీద రూ.1000-1100ల దాకా విద్యుత్ సంస్థలు కాంట్రాక్టర్లకు ఇస్తున్నాయి. ఉద్యోగుల నుంచి నెలకు మరో రూ.1000 దాకా అందుతున్నాయని సంఘాలు చెబుతున్నాయి. కొద్దిమంది ఉద్యోగి ఖాతాలో జమ చేయాల్సిన పీఎఫ్ సొమ్మును కూడా దిగమింగేస్తున్నారని సంఘాలు ఆక్షేపిస్తున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో ఓ కాంట్రాక్టర్ పదేళ్లుగా రూ.78 లక్షలకు పైగా కార్మికుల పీఎఫ్ సొమ్ము మాయం చేశారని, ఉద్యోగి వాటా, సంస్థ వాటా రెండూ జేబులో వేసుకున్నారని మండిపడ్డారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు సంస్థలో విలీనమైతే ప్రతీ నెల రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్ల దాకా ఆదాయం మాయమవుతుందనే కుట్రలు చేస్తున్నారని కార్మికులు విచారం వ్యక్తం చేస్తున్నారు. పలువురు కాంట్రాక్టర్లు కొందరు నేతలకు బినామీలుగా ఉన్నారని, వెనకున్న నేతలే వీరిని నడిపిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. వారం రోజులకు ఒక కాంట్రాక్టు కార్మికుడు విధుల్లో బలిదానం అవుతున్నారు. తెలంగాణ వచ్చాక మూడేళ్ల కాలంలో 150 మందికి పైగా ఔట్ సోర్సింగ్ కార్మికులు కరెంట్ షాక్‌తో చనిపోయారు. జూన్ 23 తర్వాత కూడా నలుగురు చనిపోయారు. కనురెప్ప వాల్చకుండా కరెంట్ ఇస్తున్న కాంట్రాక్టు కార్మికుల విలీనాన్ని వ్యతిరేకించడం భావ్యం కాదని సంఘాలు సూచిస్తున్నారు.

రెగ్యులరైజేషన్ కాదు

– శివాజీ, విద్యుత్ జేఏసీ

అబ్జార్షన్ అనేది సంస్థకు, కార్మికుడికి మధ్య కాంట్రాక్టర్ లేకుండా నేరుగా వేతనం ఇచ్చే ప్రక్రియ మాత్రమేనని తెలంగాణ విద్యుత్ జేఏసీ ప్రతినిధి శివాజీ అన్నారు. అబ్జార్షన్ అనేది రెగ్యులరైజేషన్ కిందికి రాదని చెప్పారు. పర్సంటేజీలతో కాంట్రాక్టర్లు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని దోచుకోకుండా అడ్డుకునే విధానాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారని, దీన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. "ఉద్యోగ భద్రత కల్పించడానికి ఒక ప్రాసెస్ మాత్రమే జరిగింది. దీనివల్ల కొద్ది మందికి జీతాలు కూడా తగ్గాయి. దీన్ని అడ్డుకోవడం మంచి పరిణామం కాదు" అని చెప్పారు.

కాంట్రాక్టు ఉద్యోగుల విలీనంపై వ్యాజ్యం

- నేడు హైకోర్టులో విచారణ

తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న దాదాపు 20 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులను ఆయా సంస్థల్లో విలీనం చేసేందుకు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను సవాలుచేస్తూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని మంగళవారం విచారించేందుకు హైకోర్టు అంగీకరించింది. ప్రభుత్వ ఉత్తర్వులను సవాల్ చేస్తూ నిరుద్యోగి ఎం.శ్రావణ్ కుమార్ ఈ పిటిషన్ వేశారు. జూన్ 29న విచారించిన ధర్మాసనం మధ్యంతర ఆదేశాలు ఇవ్వడానికి నిరాకరించింది. ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీచేసిన నేపథ్యంలో పిటిషనర్ సోమవారం మరోసారి న్యాయస్థానాన్ని అభ్యర్థించారు.

'రియల్' డ్రాఫ్ట్ విడుదల

- నిబంధనలు ఖరారు చేసిన సర్కారు
- 15 రోజులపాటు అభ్యంతరాల స్వీకరణ

హైదరాబాద్, హైదరాబాద్ సిటీ, జూలై 31 (ఆంధ్రజ్యోతి): రియల్ ఎస్టేట్ (నియంత్రణ, అభివృద్ధి) చట్టం-2016 (రెరా) అమలు నిబంధనలను తెలంగాణ ప్రభుత్వం ఖరారు చేసింది. నిబంధనల అమలు ముసాయిదాను సోమవారం రాత్రి సీఎం కేసీఆర్‌కు పంపించగా.. ఆయన ఆమోదముద్ర వేశారు. అనంతరం అర్ధరాత్రి పురపాలన శాఖ ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది. వీటిపై 15 రోజులపాటు అభ్యంతరాలు స్వీకరిస్తారు. సెప్టెంబరు 1 నుంచి యాక్ట్‌ను అధికారికంగా అమల్లోకి తేనున్నారు. రాష్ట్రంలో ఈ చట్టం ఇంకా అమల్లోకి రాకపోయినా, కొన్ని కంపెనీలు ఇప్పటికే రెరా కాంప్లయెన్స్ ఆఫీసర్లను నియమించుకున్నాయి. మార్గదర్శకాలను తూచా తప్పకుండా అమలు చేయడం ఇతని బాధ్యత.

ఏమిటీ రెరా చట్టం!?

రియల్టర్లకు ముకుతాడు వేసే ఒకే ఒక చట్టం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రియల్ ఎస్టేట్ రెగ్యులేషన్ యాక్ట్ (రెరా). రియల్టర్ల ధనాశకు బలవుతున్న వినియోగదారులకు రక్షణ కల్పించడమే లక్ష్యంగా దీనిని రూపొందించారు. కనీసం 500 మీటర్లు లేదా ఎనిమిది అపార్ట్‌మెంట్లతో కూడిన అన్నిరకాల నిర్మాణ కార్యక్రమాలు; గృహ, వాణిజ్య కార్యకలాపాలు రెరా చట్ట పరిధిలోకి వస్తాయి. డబ్బులు తీసుకుని రెండేళ్లయినా భవనం కట్టలేదని, కట్టిన భవనానికి నాణ్యత లేదని, కట్టిన భవనాన్ని మధ్యలోనే వదిలేశాడని, ఇలా రియల్ ఎస్టేట్ రంగంలో అక్రమాలపై ఎన్నో ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రియల్ ఎస్టేట్ రంగాన్ని క్రమబద్ధీకరించడానికి కేంద్రం రెరా చట్టాన్ని తీసుకొచ్చింది. రియల్ ఎస్టేట్‌లో కీలక భాగస్వాములైన వినియోగదారులు, డెవలపర్లు, ఏజెంట్ల హక్కులు, బాధ్యతలకు సంరక్షణగా రెరాను ప్రభుత్వం భావిస్తోంది. పార్లమెంటు ఉభయ సభలతోపాటు రాష్ట్రపతి ఆమోదం ఈ ఏడాది మార్చిలో లభించింది. దేశవ్యాప్తంగా ఈ ఏడాది మే ఒకటో తేదీ నుంచి ఇది అమల్లోకి వచ్చింది. దీని అమలుకు ప్రతి రాష్ట్రం తమ సొంత రెగ్యులేటరీ అథారిటీ (ఆర్ఏ)ని ఏర్పాటు చేసుకోవాలని కేంద్రం నిర్దేశించింది. ఇప్పటివరకూ 7 రాష్ట్రాలు మాత్రమే దీనిని నోటిఫై చేశాయి. మిగిలిన రాష్ట్రాలు పట్టించుకోకపోవడంతో ఈనెల 31వ తేదీలోగా రూల్స్‌ను ఖరారు చేయాలని కేంద్రం అల్టిమేటం జారీ చేసింది.

పూర్తయిన ప్రాజెక్టులూ రెరాలోకే!!

రెరా చట్టం అమలుకు తెలంగాణ రాష్ట్రంలో డిమాండ్లు పెరుగుతున్నాయి. కొత్త ప్రాజెక్టులకే కాకుండా ఇటీవల పూర్తయిన ప్రాజెక్టులను కూడా రెరాలో చేర్చాలంటూ కొంతమంది నగరవాసులు ఆన్‌లైన్‌లో పిటిషన్లను నిర్వహిస్తున్నారు. నగరంలో ప్రఖ్యాత బిల్డర్లు కూడా తమను మోసం చేశారంటూ విదేశాల్లో ఉన్న నగరవాసులు సైతం ఈ పిటిషన్లపై సంతకాలు చేస్తున్నారు. "మూడేళ్లగా తిరగని చోటు లేదు. ఫ్లాట్ మా చేతికి రాక అద్దెలు కట్టడమూ తప్పడం లేదు. ఎప్పటి నుంచో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను సైతం రెరా పరిధిలోకి తీసుకువస్తే మాలాంటి ఎంతోమందికి ప్రయోజనం కలుగుతుంది" అని రాజు అనే కొనుగోలుదారుడు కోరారు.

ఇది గేమ్ ఛేంజర్

రెరా కచ్చితంగా రియల్ ఎస్టేట్ రంగంలో గేమ్ ఛేంజర్ కానుంది. పకడ్బందీగా అమలైనప్పుడు కస్టమర్‌కు, బిల్డర్‌కు ప్రయోజనం కలుగుతుంది. రెరా అమలు తర్వాత మార్కెట్ ఒడిదుడుకులకు అనుగుణంగా ధరలు కొద్దిగా పెరగవచ్చు తప్ప.. భయపడినంతగా ఉండకపోవచ్చు. కానీ, గతం కన్నా వేగంగా ప్రాజెక్టులు ప్రారంభమవుతాయి. జీఎస్టీ అమలు తర్వాత బిల్డర్లకు సిమెంట్, స్టీల్ వంటి మెటీరియల్ ధరలు తగ్గే అవకాశం ఉంది. ఆ ప్రయోజనం వినియోగదారులకు అందిస్తే ధరలు తగ్గుతాయి.

– ఆశీష్ ఆర్ పూర్వాంకర, మేనేజింగ్ డైరెక్టర్, పూర్వాంకర లిమిటెడ్



వాషింగ్ మెషిన్లను పరిశీలిస్తున్న మంత్రులు ఈటల, జోగు

ఆగస్టులోనే వాషింగ్ మెషిన్లు

- రజకులకు రూ.250 కోట్లు: ఈటల, జోగు

హైదరాబాద్, జూలై 31(ఆంధ్రజ్యోతి): రజకులకు వాషింగ్ మిషన్లను ఆగస్టు నెలలోనే అందిస్తామని ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ ప్రకటించారు. వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో సోమవారం రవీంద్రభారతిలో నిర్వహించిన 'ఆధునిక వాషింగ్ మిషన్ల ప్రదర్శన - అవగాహన' కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ.. కులవృత్తులను కొనసాగించేందుకు బ్యాంకులతో సంబంధం లేకుండా రుణాలను, పరికరాలను అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రజకులకు ప్రభుత్వం అందించే అధునాతన పరికరాల కొనుగోలుకు, వ్యక్తిగత రుణాల మంజూరుకు, ఇతరత్రా కులవృత్తుల నిధులకు ఆర్థిక శాఖ సహకరిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. వెనుకబడిన వర్గాల సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ.. రజకులకు వాషింగ్ మిషన్లు అందించేందుకు రూ.250 కోట్లు కేటాయించామన్నారు.

35 వేల యూనిట్ల గొర్రెల పంపిణీ: తలసాని

రాష్ట్రంలో సోమవారం నాటి వరకు 35 వేల యూనిట్ల గొర్రెలు పంపిణీ చేశామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ ఏడాది గ్రామపంచాయతీ చెరువుల నుంచి రిజర్వాయర్ల వరకూ 70 కోట్ల చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. గొర్రెల పంపిణీ పథకం, చెరువుల్లోకి చేపపిల్లలను ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో వదిలే కార్యక్రమాలపై మంగళవారం సచివాలయం నుంచి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తారు.

మరో 10 మాతా శిశు సంరక్షణ ఆస్పత్రులు

- మేడ్చల్ జిల్లాలో 100 పడకల ఆస్పత్రి: లక్ష్మారెడ్డి

రాష్ట్రంలో మరో 10 మాతా శిశు సంరక్షణ ఆసుపత్రులను ఏర్పాటు చేస్తామని ఆరోగ్య శాఖ మంత్రి సి.లక్ష్మారెడ్డి ప్రకటించారు. అలాగే మేడ్చల్ జిల్లాలో కొత్తగా 100 పడకల ఆస్పత్రిని నిర్మించే ప్రతిపాదనను పరిశీలిస్తున్నామన్నారు. మాతా శిశు ఆస్పత్రుల ఏర్పాటుపై ఆయన సోమవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో అమలులో ఉన్న జాతీయ ఆరోగ్య మిషన్ పథకం కింద రాష్ట్రంలో కొత్తగా 10 మాతా శిశు ఆస్పత్రులను ఏర్పాటు చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. ఇప్పటికే 5 ఆస్పత్రుల ఏర్పాటుకు కేంద్రం అనుమతించిందని, మరో ఐదింటిని కొత్తగా చేర్చాలన్నారు. ఒక్కో ఆస్పత్రి ఏర్పాటుకు రూ.7.5 కోట్లు అవుతుందని, నిధుల విషయంలో ఇబ్బంది లేదని మంత్రి ప్రకటించారు. అలాగే మేడ్చల్ జిల్లాలో 100 పడకల ఆస్పత్రి ఏర్పాటుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

మరో 10 ట్రామాకేర్ సెంటర్లు: మహేందర్

జాతీయ, రాష్ట్ర రహదారుల పక్కన మరో 10 ట్రామాకేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రోడ్డు ప్రమాదాల నివారణకు స్టేట్ హైపవర్ అథారిటీని ఏర్పాటు చేస్తారు. రోడ్డు భద్రతపై మంత్రి మహేందర్‌రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. 2016లో 22,815 రోడ్డు ప్రమాదాలు జరిగాయని, వీటిలో 7,227 మంది చనిపోయారని, 23 వేల మంది గాయపడ్డారని అధికారులు వివరించారు. హైదరాబాద్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, కామారెడ్డిలలో ట్రామాకేర్ సెంటర్లు ఉన్నాయని, మరో 10 చోట్ల ఏర్పాటు చేసేందుకు ప్రదేశాలను గుర్తించామన్నారు. ప్రతి 50 కి.మీలకు ఒక 108 వాహనం అందుబాటులో ఉండేలా చూడాలని మంత్రి అన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (LA) శాఖ

ఫారం - VI
(చట్టం 30/2013 లోని సెక్షన్ -11(1)
మరియు రూల్ -19 యొక్క సబ్ రూల్(1) ని చూడగలరు
కలెక్టర్ / జాయింట్ కలెక్టర్ ప్రాథమిక ప్రకటన

నం.జి/1748/2017 తేది: 24-07-2017
గెజిట్‌నెం.57/2017 తేది: 24-07-2017

ప్రజోపయోగార్థం అనగా వట్టెం గ్రామం వద్ద పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం క్రింద వట్టెం బ్యాలెన్సింగ్ రిజర్వాయార్ కొరకు నాగర్‌కర్నూల్ జిల్లా, నాగర్‌కర్నూల్ డివిజన్, బిజినపల్లి మండలం, కర్కొండ గ్రామంలో ఎకరాలు 82.03 గుంటల భూమి మొత్తం అవసరమై ఉన్నదని తెలంగాణ ప్రభుత్వం / కలెక్టర్ గారు భావిస్తున్నారు.

కొంచెం హెచ్చుతగ్గులతో ఎ. 82.03 గుంటల నిర్థిష్ట విస్తీర్ణ భూమి భాగం నాగర్‌కర్నూల్ జిల్లా, బిజినపల్లి మండలం, కర్కొండ గ్రామంలో పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం క్రింద వట్టెం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణం కొరకు సేకరించుటకు పై భూమి కొరకు ప్రకటన చేయడమైనది. సేకరణ క్రింద గల భూమి సవివర వివరణ దిగువ తెలుపబడింది.

క్ర సం	సర్వే నం.	టైటిల్ రకం	భూమి రకం	సేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణం (ఎ.గుంటలు)	పట్టాదారు పేరు / తండ్రి/ భర్త పేరు	సరిహద్దులు N	S	E	W	[illegible]	[illegible]
1	2	3	4	6	5	7	8	9	10	11	12
1	27	పట్టా	మెట్టా	1.00	కావలి నిరంజన్ తండ్రి రాములు	26	17	28	26	-	బోర్
2	38	పట్టా	మెట్టా	0.25	బోయిన్‌పల్లి చిన్న కళావతమ్మ భర్త రేణయ్య	60	37	33	39	-	బోర్
3	49/ఎ	పట్టా	మెట్టా	0.27	అంగోతు హెమ్లి భర్త లాలు	విబి	47	50	విబి	-	బోర్
4	49/ఎ1	పట్టా	మెట్టా	1.36	దేగావతు బాలు తండ్రి రామోజీ	విబి	47	50	విబి	-	బోర్
5	79/ఎ4	పట్టా	మెట్టా	1.36	మిద్దె మల్లమ్మ భర్త చిన్న బాలయ్య	78	80	80	77	-	బోర్
6	79/ఎ2	పట్టా	మెట్టా	1.15	మిద్దె వెంకటమ్మ భర్త బాలరాజు	78	80	80	77	-	బోర్
7	79	పట్టా	మెట్టా	1.36	మిద్దె చిన్న వెంకటయ్య తండ్రి పెద్ద బాలయ్య	78	80	80	77	-	బోర్
8	83	పట్టా	మెట్టా	0.03	మిద్దె నిరంజన్ తండ్రి చిన్నబాలయ్య	84	82	82	76	-	బోర్
9	86/5	పట్టా	మెట్టా	2.03	మిద్దె నిరంజన్ తండ్రి చిన్నబాలయ్య	87	87	87	85	-	బోర్
10	86/యు	పట్టా	మెట్టా	1.00	వద్దె మాసయ్య తండ్రి పెద్ద మల్లయ్య	87	87	87	85	-	-
11	86ఎ1	పట్టా	మెట్టా	1.00	వడ్డియ లక్ష్మయ్య తండ్రి పెద్ద కుర్మయ్య	87	87	87	85	-	-
12	99ఎ1	పట్టా	మెట్టా	1.11	వట్టెం లక్ష్మిదేవి భర్త బాలస్వామి	80	100	96	102	-	బోర్
13	99ఎ3	పట్టా	మెట్టా	1.13	మిద్దె నిరంజన్ తండ్రి పెద్ద రాములు	80	100	96	102	-	బోర్
14	104/ఎ1	పట్టా	మెట్టా	0.08	బి. వెంకటేశ్వరరావ్ తండ్రి శాంతయ్య	101	108	111	105	-	బోర్
15	104/2	పట్టా	మెట్టా	0.07	ప్యాట వెంకటయ్య తండ్రి జంగయ్య	101	108	111	105	-	బోర్
16	104	పట్టా	మెట్టా	0.06	ప్యాట ఊశన్న తండ్రి జంగయ్య	101	108	111	105	-	-
17	104/ఎ1	పట్టా	మెట్టా	0.19	బోయన్‌పల్లి వెంకట్‌రావ్ తండ్రి నర్సింహంరావు	101	108	111	105	-	బోర్
18	104/2	పట్టా	మెట్టా	0.07	ప్యాట వెంకటయ్య తండ్రి జంగయ్య	101	108	111	105	-	-
19	104/ఎఎ	పట్టా	మెట్టా	0.20	బోయన్‌పల్లి శంకర్‌రావు తండ్రి నీలయ్య	101	108	111	105	-	బోర్
20	104	పట్టా	మెట్టా	0.20	బోయిన్‌పల్లి స్వామిరావు తండ్రి నర్సింహ	101	108	111	105	-	-
21	104	పట్టా	మెట్టా	0.39	మిద్దె మొగులాల్ తండ్రి నర్సయ్య	101	108	111	105	-	బోర్
22	104/ఎ4	పట్టా	మెట్టా	0.30	బోయిన్‌పల్లి స్వామి తండ్రి బాలయ్య	101	108	111	105	-	బోర్
23	104	పట్టా	మెట్టా	0.39	బోయిన్‌పల్లి ఈశ్వర్‌రావు తండ్రి సాయిల్‌రావు	101	108	111	105	-	బోర్
24	104/4	పట్టా	మెట్టా	0.08	బోయిన్‌పల్లి భాస్కర్‌రావు తండ్రి శాంతయ్య	101	108	111	105	-	బోర్
25	104/3	పట్టా	మెట్టా	0.08	బోయిన్‌పల్లి చిన్న రాణయ్య తండ్రి శాంతయ్య	101	108	111	105	-	బోర్
26	104/ఎ	పట్టా	మెట్టా	0.07	బోయిన్‌పల్లి రామేశ్వర్‌రావు తండ్రి శాంతయ్య	101	108	111	105	-	బోర్
27	104	పట్టా	మెట్టా	0.08	బోయిన్‌పల్లి పెద్ద రేణయ్య తండ్రి శాంతయ్య	101	108	111	105	-	బోర్
28	104	పట్టా	మెట్టా	0.13	బోయిన్‌పల్లి యాదయ్య తండ్రి నారాయణ	101	108	111	105	-	బోర్
29	105ఎ1	పట్టా	మెట్టా	2.08	గొల్ల వల్లమ్మ భర్త కృష్ణయ్య	103	106	104	30	-	బోర్
30	105ఎ2	పట్టా	మెట్టా	2.08	గొల్ల వల్లమ్మ భర్త కృష్ణయ్య	103	106	104	30	-	బోర్
31	107	పట్టా	మెట్టా	1.17	బోయిన్‌పల్లి వెంకటరావ్ తండ్రి బాలయ్య	103	106	104	30	-	బోర్
32	1.07ఈ+02	పట్టా	మెట్టా	1.03	బోయిన్‌పల్లి స్వామి రావు తండ్రి బాలయ్య	103	106	104	30	-	బోర్
33	107ఎ2	పట్టా	మెట్టా	1.17	పోనుగంటి యాదగిరిరావ్ తండ్రి సాయన్న	103	106	104	30	-	బోర్
34	107ఇ	పట్టా	మెట్టా	1.03	బోయిన్‌పల్లి స్వామిరావ్ తండ్రి బాలయ్య	103	106	104	30	-	బోర్
35	107ఇ2/1	పట్టా	మెట్టా	1.33	బోయన్‌పల్లిస్వామిరావ్ తండ్రి బాలయ్య	103	106	104	30	-	బోర్
36	109/ఇ	పట్టా	మెట్టా	2.23	బోయిన్‌పల్లి సురెందర్‌రావ్ తండ్రి రామారావ్	111	142	110	108	-	బోర్
37	109/1	పట్టా	మెట్టా	1.29	బోయిన్‌పల్లి జనార్ధన్‌రావ్	111	142	110	108	-	బోర్
38	111/ఎ1	పట్టా	మెట్టా	2.21	మిద్దె సైదులు తండ్రి నిరంజన్	98	110	112	104	-	బోర్
39	111	పట్టా	మెట్టా	1.27	మంగనూరు బాల్‌నాగమ్మ భర్త రాములు	98	110	112	104	-	బోర్
40	111/ఎ	పట్టా	మెట్టా	1.27	మాగనూరు బోంగరయ్య తండ్రి చిన్న మాసయ్య	98	110	112	104	-	బోర్
41	111	పట్టా	మెట్టా	0.19	బోయిన్‌పల్లి సురెందర్‌రావ్ తండ్రి రామారావ్	98	110	112	104	-	బోర్
42	111/ఎ3	పట్టా	మెట్టా	0.20	బోయిన్‌పల్లి స్వామిరావ్ తండ్రి బాలయ్య	98	110	112	104	-	బోర్
43	111/ఎ	పట్టా	మెట్టా	1.00	బోయిన్‌పల్లి అరవిందారావ్ తండ్రి దామోదర్‌రావ్	98	110	112	104	-	బోర్
44	111/ఎఎ2	పట్టా	మెట్టా	1.00	బోయిన్‌పల్లి కొండలరావ్ తండ్రి దామోదర్‌రావ్	98	110	112	104	-	బోర్
45	111/ఎఎ3	పట్టా	మెట్టా	0.35	బోయిన్‌పల్లి దేవసేనమ్మ భర్త బాలకృష్ణరావ్	98	110	112	104	-	బోర్
46	112/ఎఎ	పట్టా	మెట్టా	1.00	వట్టెం నాగమ్మ భర్త వెంకట్‌రాములు	97	141	95	110	-	బోర్
47	112/ఎ3/1	పట్టా	మెట్టా	1.15	మిద్దె శ్రీశైలం తండ్రి బాలస్వామి(కొనుగోలుదారు)	97	141	95	110	-	బోర్
48	114	పట్టా	మెట్టా	0.13	కట్టగౌని శ్రీనివాసులు గౌడ్ తండ్రి వెంకట్‌రాములు	95	120	115	113	-	బోర్
49	114	పట్టా	మెట్టా	0.13	కట్టగౌని తిరుపతయ్య తండ్రి వెంకట్‌రాములు	95	120	115	113	-	బోర్
50	114/ఎఎ	పట్టా	మెట్టా	0.38	కట్టగౌని యాదయ్య తండ్రి భీమయ్య	95	120	115	113	-	బోర్
51	114/ఇఇ2	పట్టా	మెట్టా	0.25	కట్టగౌని రవీందర్ గౌడ్ తండ్రి నిరంజన్ గౌడ్	95	120	115	113	-	బోర్
52	114	పట్టా	మెట్టా	0.25	ఈడిగి నిరంజన్ తండ్రి కొములయ్య	95	120	115	113	-	బోర్
53	115/ఎ	పట్టా	మెట్టా	2.28	కట్టగౌని పార్వతమ్మ భర్త సాయిలు	92	116	91	114	-	బోర్
54	78/2	పట్టా	మెట్టా	1.35	ఊడల రాములు తండ్రి ఊశన్న	76	79	82	77	-	బోర్
55	78/ఎ4	పట్టా	మెట్టా	0.21	మిద్దె వెంకటమ్మ భర్త బాలరాజు	76	79	82	77	-	బోర్
56	78/ఎ1	పట్టా	మెట్టా	1.35	మిద్దె బాలమ్మ భర్త పెద్ద వెంకటయ్య	76	79	82	77	-	బోర్
57	78/3	పట్టా	మెట్టా	1.35	మీరెపల్లి జంగయ్య తండ్రి ఊశన్న	76	79	82	77	-	బోర్
58	82/3	పట్టా	మెట్టా	0.09	మిద్దె నిరంజన్ తండ్రి పెద్దరాములు	85	81	87	83	-	బోర్
59	82/ఎ2	పట్టా	మెట్టా	1.02	మిద్దె చిన్నరాములు తండ్రి నాగయ్య	85	81	87	83	-	బోర్
60	83	పట్టా	మెట్టా	0.07	మిద్దె పెంటయ్య తండ్రి చిన్నబాలయ్య	84	82	82	76	-	బోర్
61	79	పట్టా	మెట్టా	1.36	మిద్దె చిన్నవెంకటయ్య తండ్రి పెద్ద బాలయ్య	78	80	80	77	-	బోర్
62	74/ఎ/3	పట్టా	మెట్టా	1.27	మిద్దె బాల మాసన్న భర్త వీరయ్య	విబి	72	74	71	-	బోర్
63	31	పట్టా	మెట్టా	0.15	జి.రాధక్రిష్ణరెడ్డి తండ్రి మహన్‌రెడ్డి	67	30	103	32	-	బోర్
64	25/ఎ1	పట్టా	మెట్టా	0.12	పనుగంటి కల్పన భర్త అర్జున్‌రావ్	41	23	24	విబి	-	బోర్
65	83	పట్టా	మెట్టా	0.08	మిద్దె నిరంజన్ తండ్రి చిన్న బాలయ్య	84	82	82	76	-	బోర్
66	82/ఎఎ	పట్టా	మెట్టా	0.04	మిద్దె నిరంజన్ తండ్రి చిన్న బాలయ్య	85	81	87	83	-	బోర్
67	82/ఎ	పట్టా	మెట్టా	1.02	మిద్దె నిరంజన్ తండ్రి చిన్నబాలయ్య	85	81	87	83	-	బోర్
68	99/ఎఎ	పట్టా	మెట్టా	0.30	మాశన్న తండ్రి చిన్నయ్య	80	100	96	102	-	బోర్
69	66	పట్టా	మెట్టా	2.00	బాల లక్ష్మమ్మ భర్త బాలస్వామి	64	32	67	65	-	బోర్
70	97/ఎ1/2	పట్టా	మెట్టా	1.14	పి. వెంకటయ్య తండ్రి బాలయ్య	99	112	96	98	-	బోర్
71	112	పట్టా	మెట్టా	1.20	వెంకట్‌రాములు తండ్రి రాములు	97	141	95	110	-	బోర్
72	49/ఇఇ	పట్టా	మెట్టా	0.27	అంగోతు బాద్య తండ్రి సీత్య	విబి	47	50	విబి	-	బోర్
73	92/ఎ	పట్టా	మెట్టా	5.00	యం.డి. జాంగీర్‌బీ భర్త జానీమియ	93	114	91	95	-	బోర్
74	97	పట్టా	మెట్టా	1.13	మంగనూరి బాలమ్మ భర్త బక్కయ్య	99	112	96	98	-	-
మొత్తం ఎకరాలు				82.03							

భూమి యొక్క ప్లానును కార్యాలయ వేళలో ఏదేని పని రోజున నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ & రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కార్యాలయంలో తనిఖీచేసుకోవచ్చును. సదరు చట్టం యొక్క సెక్షన్(12)లో నిర్దేశించిన విధంగా వారి పనికి బిజినేపల్లి మండలం, కారుకొండ గ్రామం వద్ద పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం క్రింద వట్టెం బాలెన్సింగ్ రిజర్వాయర్ కొరకు అవసరమై అన్ని ఇతర చట్టాలు నిర్వర్తించుట & సబ్ - సాయిల్‌లో త్రవ్వుట లేదా బోరు వేయుట, ఏదేని భూమిని చదును చేయుట, సర్వే చేపట్టుట మరియు ప్రవేశించుటకు జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్ వారు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ నాగర్‌కర్నూల్ వారికి మరియు వారి సిబ్బందికి అధికార మిచ్చారు.

చట్టంలోని సెక్షన్ 11(4) క్రింద, కలెక్టర్ ముందస్తు అనుమతి లేకుండా సదరు ప్రకటన ప్రచురణ తేదీ నుండి అట్టి భూమిపై ఏదేని కార్యవ్యవహారాలు అనగా అమ్మకం / కొనుగోలు వగైరా లేదా ఏవేని తాకట్టు రుణ భారాలు కల్పించుటకు ఏ వ్యక్తి లావాదేవీలు లేదా కారణం కారాదని తెలియజేయడమైనది.

భూసేకరణకు ఆక్షేపణలు ఉన్నచో జిల్లా కలెక్టర్ సమక్షంలో చట్టంలోని సెక్షన్ (15) క్రింద ఏర్పాటుచేసిన విధంగా ఈ ప్రచురణ తేదీ నుండి 60 (అరవై) రోజులలోగా వారి ప్రయోజనాన్ని దాఖలు చేయవలెను.

సం/- జిల్లా భూసేకరణ అధికారి & రెవిన్యూ డివిజనల్ అధికారి, నాగర్‌కర్నూల్
సం/ - జిల్లా రెవెన్యూ అధికారి నాగర్‌కర్నూల్ జిల్లా
సం/- జాయింట్ కలెక్టర్ నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

పైసలిస్తా.. నన్ను కాల్చేయండి

విక్రం గౌడ్ కాల్పుల ఘటనలో కొత్త కోణం..అనంతపురం ముఠాకు స్వీయ సుపారీ



హైదరాబాద్ సిటీ, జూలై 31(ఆంధ్రజ్యోతి): మాజీమంత్రి, కాంగ్రెస్‌నేత ముఖేశ్ గౌడ్ కుమారుడు విక్రంగౌడ్‌పై కాల్పుల ఘటన కొత్త మలుపు తిరిగింది! ఆయనపై కాల్పులు జరిపింది గుర్తు తెలియని దుండగులో.. జరిపించింది పగవాళ్లో కాదు!! తనపై కాల్పులు జరపాలంటూ అనంతపురానికి చెందిన ఓ ముఠాకు స్వయంగా సుపారీ ఇచ్చుకున్నారు. కాల్పులు ఏ సమయంలో జరపాలో డేటూ, టైము కూడా అనుకుని పక్కా ప్రణాళిక ప్రకారం కాల్పుల డ్రామాకు తెరతీశారని పోలీసు వర్గాల ప్రాథమిక దర్యాప్తులో తేలింది. 'పీకల్లోతు ఆర్థిక ఇబ్బందులు, వాటి నుంచి బయటపడేందుకు అనుకూలించని పరిస్థితులు. అయినవారి వల్లనే తనకు ఇబ్బందులు పెరిగాయనే ఆలోచన. అప్పులిచ్చినవాళ్ల నుంచి పెరుగుతున్న ఒత్తిడి. కుటుంబానికి దగ్గరవ్వడమే సమస్యలకు సకల పరిష్కారమార్గం. ఇందుకు తనపై ఏదో సీరియస్ దాడి జరిగిందన్న సీన్ క్రియేట్ అవ్వాలి. అది రియలిస్టిక్‌గా ఉండాలి. ప్రత్యర్థుల నుంచి ప్రాణహాని ఉందనే విషయం బయటకు రావాలి. కానీ ప్రాణం పోకుండా దాడి చేయాలి. కుటుంబసభ్యులు తనపై సానుభూతి పెంచుకోవాలి..' అనే ఉద్దేశంతోనే విక్రంగౌడ్ ఈ నాటకానికి ప్రణాళిక రచించినట్టు పోలీసులు అంటున్నారు.

అసలేం జరిగిందంటే..

సినిమా, వ్యాపార, రాజకీయ రంగాల్లో రాణించలేకపోయిన విక్రంగౌడ్ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు. వారసత్వంగా వచ్చిన స్థిరాస్తులు కరిగిపోయాయి. తండ్రి ముఖేశ్‌గౌడ్ కూడబెట్టిన విలువైన ఆస్తులు తన బంధువు పేరుతో ఉండటాన్ని విక్రం జీర్ణించుకోలేకపోయినట్లు తెలిసింది. అప్పులిచ్చిన వాళ్ల నుంచి ఒత్తిడి పెరగటంతో వారం రోజులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. దీన్నుంచి బయటపడేందుకు తనకున్న పాతపరిచయాలతో అనంతపురం నుంచి ముగ్గురి సహాయం కోరాడు. ఆ ముగ్గురూ 27వ తేదీన ఉదయం హైదరాబాద్ చేరుకొని జూబ్లీహిల్స్‌లోని ఓ ప్రైవేటు గెస్ట్‌హౌస్‌లో మకాం వేశారు. విక్రం ఆ రోజు అర్ధరాత్రి వరకూ వారితోనే గడిపి తర్వాత ఇంటికి చేరుకున్నారు. దగ్గర్లో ఉన్న ప్రార్థనా మందిరానికి బ్రహ్మ ముహూర్తంలో వెళ్దామని, సిద్ధం కావాలని భార్యకు చెప్పారు. ముందస్తు పథకం ప్రకారం తెల్లవారుజాము 2.30-3.00 గంటల సమయంలో అనంతపురం ముఠాలోని ముగ్గురు వ్యక్తులు ఆయన ఇంట్లోకి చొరబడ్డారు. అయితే.. ఆ సమయంలో జరిగిన కాల్పులు వారు జరిపినవి కావని.. రెండు తూటాలూ విక్రంగౌడ్ తనంతట తాను కాల్చుకున్నవేనని పోలీసు వర్గాల అంచనా. ముఠాలోని వ్యక్తులే కాల్పులు జరిపితే తుపాకి నుంచి వచ్చిన తూటా విక్రం శరీరం నుంచి వెనకగా ఉన్న వస్తువుకో గోడకో తగలాలి. ఘటనాస్థలంలో మాత్రం అలాంటి ఆనవాళ్లు క్లూస్ టీమ్స్‌కు లభించలేదు. విక్రంగౌడ్ తొలుత కుడిచేత్తో ఎడమ భుజాన్ని కాల్చుకున్నారని, బుల్లెట్ భుజానికి రాసుకుంటూ నేలవైపునకు దూసుకెళ్లిందని.. రెండోసారి ఎడమచేత్తో కుడి భుజానికి కాల్చుకోగా, తుపాకీ గురి తప్పి బుల్లెట్ దిశ మారి కడుపులోకి దూసుకెళ్లిందని పోలీసు వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే, ఎవరో కాల్పులు జరిపారని విక్రం వాంగ్మూలంలో, ఆయన భార్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

దర్యాప్తులో గుట్టు రట్టు

ఈ కేసు దర్యాప్తులో భాగంగా 10 ప్రత్యేక విచారణ బృందాలు రంగంలోకి దిగాయి. హైదరాబాద్ నగర పోలీసు, టాస్క్‌ఫోర్స్, డిటెక్టివ్ విభాగాలు ముమ్మరంగా గాలింపులు జరుపుతూ పలు ప్రాంతాల్లోని సీసీ టీవీ దృశ్యాలను పరిశీలించాయి. కాల్పులు జరిగిన రోజు ఆ ప్రాంతంలోని సెల్‌టవర్ల నుంచి వెళ్లిన కాల్స్ వివరాలు సేకరించాయి. దర్యాప్తు మూడోరోజుకు చేరుకునేసరికే ఇదంతా నాటకమని, విక్రం గౌడ్‌పై దాడి స్వీయ పథకమని ఆ విభాగాలన్నీ నిర్ధారణకు వచ్చాయి. ఈ డ్రామా బయటపడటంలో కాల్‌డేటా కీలకమైంది. కాల్పులకు మూడు రోజుల ముందు నుంచి విక్రంగౌడ్‌కు ఓ నంబర్ నుంచి ఎక్కువ కాల్స్ రావడంతో పోలీసులు ఆ దిశగా దర్యాప్తు కొనసాగించారు. ఆ కాల్స్ చేసిన వ్యక్తుల మూలాలు అనంతపురంలో గుర్తించారు. మరోవైపు.. తన కష్టాలకు బాబాయే కారణమంటూ విక్రంగౌడ్ పదే పదే చెప్పడంతో అతడికి కూడా నోటీసులు జారీ చేసి విచారించాలని పోలీసులు భావిస్తున్నారు. కుటుంబ తగాదాలు, ఆర్థిక ఇబ్బందులతోనే ఈ డ్రామా ఆడినట్టు నిర్ధారణకు వచ్చారు.

సీపీఎస్ నిధుల విత్‌డ్రాకు మార్గదర్శకాలు

కాంట్రిబ్యూటరీ పింఛను పథకం (సీపీఎస్) పరిధిలోని ఉద్యోగుల నిధుల విత్‌డ్రాయల్‌కు సంబంధించిన మార్గదర్శకాలు ఖరారయ్యాయి. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. పదవీ విరమణ చేసిన/మృతి చెందిన/ఉద్యోగం నుంచి వైదొలగిన/శాశ్వత పదవీ విరమణ ఖాతా (ప్రాన్) నంబరు లేని ఉద్యోగులు.. తమ సీపీఎస్ ఖాతాల్లోని మొత్తాలను ఉపసంహరించుకోవాలంటే ఆయా ఉద్యోగులు తమ రిటైర్మెంట్ ఆర్డర్, నామినీ వివరాలు, లీగల్ హైర్ సర్టిఫికెట్, బ్యాంకు ఖాతా నంబరు, ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్, బ్యాంకు వివరాలతో పాటు, అవసరమైతే ఇండెమ్నిటీ బాండ్‌ను సంబంధిత డీడీఓ ద్వారా డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ కార్యాలయానికి పంపాల్సి ఉంటుంది.

సీటు వదిలితే రూ.3 లక్షలు కట్టాలి


వైద్య కోర్సుల్లో సీట్లపై వర్సిటీ నిర్దేశం

'మెడికల్ కోర్సు మధ్యలో సీటు వదులుకుంటే రూ.3 లక్షలు చెల్లించాలి. ఆ మేరకు రూ.100 బాండ్ ఇవ్వాలి..' అని తెలంగాణ హెల్త్ వర్సిటీ నిర్దేశించింది. ఈ మేరకు సోమవారం వర్సిటీ స్పష్టత ఇచ్చింది. ఇప్పటి వరకు మెడికల్ సీటును మధ్యలో వదిలితే రూ.లక్ష రూపాయలు చెల్లించాల్సి వచ్చేది. దాన్ని ఇప్పుడు రూ.3 లక్షలకు పెంచారు. కన్వీనర్ కోటాతో పాటు, మేనేజ్‌మెంట్, ఎన్‌ఆర్‌ఐ కోటా సీట్లకు కూడా ఈ నిబంధన వర్తించనుంది.

రుతుపవన విరామం

(మొదటి పేజీ తరువాయి)

రుతుపవనాలు ఆలస్యంగా విస్తరించినా జూన్‌లో మంచి వర్షాలు కురిశాయి. దీంతో ఈ ఏడాది ఖరీఫ్‌కు ఢోకా ఉండదని నిపుణులు భావించారు. అయితే జూన్‌లో ఉన్న జోరు జూలైలో కనిపించలేదు. జూలై రెండో వారం తర్వాత ముసురు వాతావరణం కనుమరుగైంది. జూలై మూడో వారంలో రుతుపవన ద్రోణి ఉత్తరాది వైపు పయనించి అక్కడే నిలిచిపోయింది. దక్షిణాది రాష్ట్రాల్లో వర్షాలు ముఖం చాటేసినా 10 రోజులుగా ఉత్తర, వాయవ్య భారతాల్లో పుష్కలంగా వర్షాలు కురుస్తుండటంతో దేశంలో రుతుపవన విరామం ఏర్పడినట్టు భారత వాతావరణ శాఖ అధికారికంగా ప్రకటించలేదు. అయితే ప్రస్తుత పరిస్థితి రుతుపవన విరామమేనని వాతావరణ నిపుణుడు ఆర్.మురళీకృష్ణ అన్నారు. రుతుపవనద్రోణి ఉత్తర, దక్షిణ దిశగా కదలడం సహజమని, అయితే రెండు వారాల నుంచి ఉత్తరాదిలోనే ఉండిపోయిందని అన్నారు. 'ప్రస్తుతం పడమర గాలులు వీస్తున్నాయి. తూర్పుగాలుల జాడలేదు. దీంతో తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం మండు వేసవిని తలపిస్తోంది. పగటి ఉష్ణోగ్రతలు అమాంతంగా పెరుగుతున్నాయి' అని మురళీకృష్ణ వివరించారు. బంగాళాఖాతంలో గత నెల మూడో వారంలో ఏర్పడిన అల్పపీడనం వాయువ్యంగా పయనించి మధ్య, వాయువ్య భారతాల్లోకి వెళ్లిందని, తర్వాత ఏర్పడిన అల్పపీడనం ఉత్తరాది వైపు పయనించిందన్నారు. ఉత్తర ఒడిసా నుంచి తమిళనాడు వరకు ఉపరితల ద్రోణి కొనసాగడంతోపాటు కోస్తాలో ఎండ తీవ్రతకు క్యుములోనింబస్ మేఘాలు ఏర్పడి అక్కడక్కడా వర్షాలు కురుస్తున్నాయి తప్ప రుతుపవనాల ప్రభావం వల్ల కాదన్నారు.



స్కై బ్లూ (నీలం రంగు): సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం
గ్రీన్ (పచ్చ): సాధారణ వర్షపాతం
రెడ్ (ఎరుపు): సాధారణం కంటే తక్కువ వర్షపాతం

తెలుగు రాష్ట్రాల్లో వర్షాభావం

రెండు నెలల్లో తెలుగు రాష్ట్రాల్లో విజయనగరం, అనంతపురం, కడప, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైంది. ప్రధానంగా అనంతపురం, కడప జిల్లాల్లో తీవ్ర దుర్భిక్షం నెలకొంది. మెట్ట పంటలు దెబ్బతిన్నాయి. ఉత్తర కోస్తాలో విజయనగరం జిల్లాలో 21% తక్కువ వర్షపాతం నమోదైంది. ఏజెన్సీలో ఎక్కువ వర్షాలు కురవడంతో విశాఖపట్నంలో సాధారణం కంటే 6% ఎక్కువ వర్షపాతం నమోదైనా అనేకచోట్ల వర్షాభావం నెలకొంది. ఉత్తర తెలంగాణలో ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో వర్షాభావం కొనసాగుతోంది. రుతుపవనద్రోణి దక్షిణాది వైపువస్తే మళ్లీ వర్షాలు కురుస్తాయి. ఆగస్టులో బంగాళాఖాతంలో అల్పపీడనాలు ఏర్పడితే కోస్తా, తెలంగాణాలపై ప్రభావం చూపుతుంది.

జూన్ 1 నుంచి జూలై 31 వరకు వర్షపాతం వివరాలు

ప్రాంతం	సాధారణం	కురిసింది	తేడా శాతంలో
	మిల్లీమీటర్లలో		
తెలంగాణ	374.0	348.8	8% తక్కువ



ఢిల్లీలోని మహా ధర్నాలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్

మాదిగ శవాల మీద బీజేపీ రాజకీయం: వంగపల్లి

న్యూఢిల్లీ, జూలై 31(ఆంధ్రజ్యోతి): మాదిగ శవాల మీద బీజేపీ రాజకీయం చేస్తోందని ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ధ్వజమెత్తారు. వర్గీకరణ సాధనలో ప్రాణాలు కోల్పోయిన వారి శవాల దగ్గర కన్నీరు కార్చిన ఆ పార్టీ ఇప్పుడు వారికే అన్యాయం చేస్తోందని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఐదు రోజులుగా ఢిల్లీ, జంతర్ మంతర్‌లో జరుగుతున్న ధర్నా ముగింపు కార్యక్రమంలో వంగపల్లి మాట్లాడారు. పార్లమెంటు ప్రస్తుత సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని, లేకుంటే బీజేపీపై మాదిగల తిరుగుబాటు తప్పదన్నారు. తమను వాడుకుని వదిలేసిన కాంగ్రెస్ అధికారానికి దూరమైందని, మాదిగలను మోసం చేయాలని చూస్తే బీజేపీకి కూడా రాజకీయ పతనం తప్పదన్నారు.

నేరెళ్ల కన్నీళ్లు

(మొదటి పేజీ తరువాయి)



బాధితులకు ఆర్థిక సహాయం చేస్తున్న మీరాకుమార్

గణేశ్, బత్తుల మహేశ్‌ను; వారి కుటుంబ సభ్యులను కలిసి వారికి భరోసా ఇచ్చారు. మీరాకుమార్ రావడంతోనే వారంతా ఒక్కసారిగా కన్నీటి పర్యంతమయ్యారు. పోలీసులు అర్ధరాత్రి దొంగల్లా చొరబడి తమ భర్తలను తీసుకెళ్లిన విధానాన్ని చెబుతూ మహిళలు కన్నీరుమున్నీరయ్యారు. వారిని చిత్రహింసలకు గురి చేయడమే కాకుండా తమపై బ్రోతల్ కేసులు పెడతామని భయపెట్టారని, కులం పేరుతో దూషించారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక లారీల ఆగడాలను వివరించారు. బాధితుల ఆవేదనను కళ్లారా చూసిన మీరాకుమార్ చలించిపోయారు. ఆమె కూడా కంటతడి పెట్టారు. "మీకు అండగా ఉంటాను. తెలంగాణ ఇచ్చింది ఇసుక మాఫియా కోసం కాదు. తెలంగాణ ఇస్తే మహిళలకు ఎంతో గౌరవం లభిస్తుందని ఆశించాం. కానీ, ఇప్పుడు అదే తెలంగాణలో సిగ్గుచేటైన పరిస్థితులు ఉన్నాయి. నేరెళ్ల ఘటనను పార్లమెంటులో ప్రస్తావిస్తాం. న్యాయం చేయాలని డిమాండ్ చేస్తాం" అని భరోసా ఇచ్చారు. 'మీరంతా నా బిడ్డల్లాగే ఉన్నారు' అంటూ అక్కడ ఉన్న చిన్నారులను ఎత్తుకున్నారు. లారీలు ఢీకొని మృతి చెందిన భూమయ్య కుటుంబానికి రూ.50 వేలు; కరుణాకర్, మల్లేశం కుటుంబాలకు రూ.25 వేలు చొప్పున; పోలీసు బాధితుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 వేలు చొప్పున మొత్తం రూ.3 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారు. నేరెళ్ల ఘటనకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ 'చలో సిరిసిల్ల'కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. అక్కడ బహిరంగ సభకు పోలీసులు అనుమతి ఇవ్వలేదు. అయినా, సభను జరిపి తీరతామని కాంగ్రెస్ తేల్చి చెప్పింది. వివిధ జిల్లాల నుంచి జన సమీకరణ చేసింది. అయితే, ఎక్కడికక్కడ కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. మరోవైపు, మీరాకుమార్, కాంగ్రెస్ నేతల పర్యటన నేపథ్యంలో ముగ్గురు ఎస్పీల సారథ్యంలో హోం గార్డు నుంచి డీఎస్పీ వరకూ 600 మందికిపైగా పోలీసులతో సిరిసిల్ల జిల్లాలో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. షెడ్యూలు ప్రకారం, సోమవారం మధ్యాహ్నం 12:40 గంటలకు మీరాకుమార్ కరీంనగర్ జైలుకు చేరుకున్నారు. రెండు దఫాలుగా ములాఖత్‌కు జైలు సూపరింటెండెంట్ అనుమతించారు. దాంతో, 8 మంది బాధితులను మీరాకుమార్ పరామర్శించారు. . అనంతరం 2.30 గంటల ప్రాంతంలో కాంగ్రెస్ నేతలు సిరిసిల్లకు పయనమయ్యారు. ఉత్కంఠ మధ్యే వారంతా నేరెళ్ల, జిల్లెల్ల గ్రామాలకు చేరుకున్నారు.

కంటతడి పెట్టిన మీరాకుమార్

బాధితుల ఆవేదనను చూసి మీరాకుమార్ కూడా కంటతడి పెట్టారు. ఇసుక లారీల ఆగడాలు; పోలీసుల అకృత్యాలను చెబుతూ బాధిత మహిళలు కన్నీరు మున్నీరయ్యారు. తమ భర్తలను చిత్రహింసలకు గురి చేశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. వారిని చూసి చలించిన మీరాకుమార్ కూడా కంటతడి పెట్టారు. కొంగుతో కళ్లు తుడుచుకుంటూనే ఆమె బాధిత మహిళలను ఓదార్చారు. "నేరెళ్ల ఘటనపై జ్యుడీషియల్ విచారణ జరపాలి. గొంతు లేని బాధితులకు గొంతునవుతా. బాధిత కుటుంబాలను పరామర్శించడానికి సీఎం, మంత్రి, ఎంపీలు ఎందుకు రాలేదు!?" అని ప్రశ్నించారు. దళితులు పులి బిడ్డల్లాగా ధైర్యంగా బతకాలని భరోసా ఇచ్చారు. బాధితుల స్థితి చూస్తే బాధనిపించిందన్నారు. పోలీసులపై అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని, దళితులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మంత్రి కేటీఆర్‌కు నేరెళ్ల బాధితులను పరామర్శించే సమయం లేదా అని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ ప్రశ్నించారు.

నా నేతృత్వంలోనే వచ్చే ఎన్నికల్లో పోటీ: ఉత్తమ్

తన నేతృత్వంలోనే 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీకి దిగుతుందని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం కరీంనగర్‌లో ఆయన 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్'తో ప్రత్యేకంగా మాట్లాడారు. రాష్ట్రంలో ఏ ఒక్క దళితుడికి అన్యాయం జరిగినా చూస్తూ ఊర్కుండబోమని, నేరెళ్ల ఘటనపై అసెంబ్లీ, శాసన మండలిలో ప్రస్తావించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తామని చెప్పారు. మంత్రి కేటీఆర్ నేరెళ్ల బాధితుల గురించి అత్యంత అమానుషంగా మాట్లాడారని విమర్శించారు. కేసీఆర్ బంధువుల చేతిలో ఇసుక మాఫియా ఉందని, పోలీసులు వారికి ప్రైవేట్ సైన్యంగా పని చేస్తున్నారని విమర్శించారు.నేరెళ్ల ఘటన సభ్య సమాజం తల దించుకునేలా ఉందనిసీఎల్పీ నేత జానారెడ్డి మండిపడ్డారు.

దళితుల గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదు

- వాళ్లవి చిల్లర రాజకీయాలు: తలసాని
- మీరాతో అబద్ధాలే చెప్పించారు: కర్నె



హైదరాబాద్, జూలై 31(ఆంధ్రజ్యోతి): దళితుల గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ నేతలకు లేదని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. స్వప్రయోజనాల కోసం వారు చిల్లర రాజకీయాలకు దిగుతున్నారని ఆరోపించారు. సోమవారం నాడిక్కడ తలసాని విలేకరులతో మాట్లాడుతూ.. నేరెళ్ల ఘటనపై ప్రభుత్వం ఇప్పటికే స్పష్టత ఇచ్చిందని, కాంగ్రెస్ నేతలు కావాలనే దొంగ రాజకీయాలు చేస్తున్నారన్నారు. వారి పార్టీలోని దళిత నేతల అభివృద్ధినే జీర్ణించుకునే స్థితిలో కాంగ్రెస్ నేతలు లేరన్నారు. నేరెళ్లలో శాంతిభద్రతల పరిరక్షణ కోసమే 144 సెక్షన్ విధించామన్నారు. కాగా, కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయం గాంధీభవన్ అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయిందని, దాని పేరును అబద్ధాల భవన్‌గా మార్చుకోవాలని టీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ అన్నారు. లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్‌తో కూడా అబద్ధాలు చెప్పిస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ నేతలు నేరెళ్ల ఘటనపై మొసలి కన్నీరు కారుస్తున్నారని ఈద శంకర్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ అధిష్ఠానం డైరెక్షన్ మేరకే నేరెళ్ల ఘటనను వక్రీకరిస్తూ టీ.కాంగ్రెస్ నేతలు నీచ రాజకీయాలు చేస్తున్నారని ఎంపీ బాల్క సుమన్ అన్నారు. సిరిసిల్ల ఘటనలోని లారీల యజమానుల పేర్లు, వాటి నెంబర్లు బయట పెట్టాలని భానుప్రసాద్ సవాల్ విసిరారు.


ప్రో కబడ్డీలో నేటి మ్యాచ్‌లు

STAR SPORTS 2: గుజరాత్ x ఢిల్లీ రాత్రి 8.గం

maa movies: టైటాన్స్ x యూపీ యోధా రాత్రి 9.గం

సాధనలో రవిశాస్త్రి స్టైల్!

కొలంబో: కోహ్లీసేనతో రెండోసారి పయనం ప్రారంభించిన ప్రధాన కోచ్ రవిశాస్త్రి జట్టు సన్నద్ధత తీరుతెన్నులను మార్చి వేశాడు. తనదైన శైలిని పరిచయం చేశాడు. అలా అతడి స్టైల్ మొదలైందో లేదో అది మైదానంలో ఫలితాలు చూపుతుండడం విశేషం. శాస్త్రి విధానం ఏమిటంటే.. ఓపెనర్లు జట్టుకంటే ముందే గ్రౌండ్‌కు చేరుకొని సాధన చేయడం. ఇందులో భాగంగా నే గాలె తొలి టెస్ట్‌లో ధవన్, ముకుంద్ అందరికంటే ముందుగా స్టేడియానికి వచ్చి ప్రాక్టీస్‌లో మునిగిపోయారు.



జట్టు కనుక తొలుత బ్యాటింగ్ చేయాల్సి వస్తే ఓపెనర్లు అప్పటికే నెట్స్‌లో బాగా ప్రాక్టీస్ చేసి ఉండాలన్న ఉద్దేశంతో శాస్త్రి ఆ నిర్ణయాన్ని అమలు చేస్తున్నాడు. మొదటి టెస్ట్‌లో కోహ్లీ టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకోవడంతో అప్పటికే తీవ్ర సాధన చేసి ఉన్న ధవన్.. మొదటి ఇన్నింగ్స్‌లో చెలరేగి ఆడి 168 బంతుల్లోనే 190 పరుగులు చేసిన సంగతి తెలిసిందే.

ఇదీ కొత్త ఐడియా లక్ష్యం..

టెస్ట్‌ల్లో నెంబర్ వన్ స్థానాన్ని పదిలపరుచుకోవడమేకాదు.. ఆ స్థాయి ఆటతీరు మైదానంలో కనబరచడమే రవిశాస్త్రి కొత్త ఐడియా వెనుక మరో లక్ష్యం. కుంబ్లే హెడ్‌కోచ్‌గా వెస్టిండీస్, న్యూజిలాండ్, ఇంగ్లండ్, బంగ్లాదేశ్, ఆస్ట్రేలియాలపై అద్భుత విజయాలు సాధించిన భారత్.. టెస్ట్‌ల్లో నెంబర్‌వన్ ర్యాంక్ కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. స్వల్ప వ్యవధిలోనే జట్టు ఆలోచనా విధానాన్నీ రవిశాస్త్రి మార్చి వేశాడు. ఇంత తక్కువ వ్యవధిలో కుంబ్లే, శాస్త్రిల కోచింగ్ విధానాలను పోల్చి చూడలేం కానీ.. అతడి మొదటి సమావేశమే క్రికెటర్లపై బాగా ప్రభావం చూపింది.

ఒలింపిక్స్‌లో క్రికెట్‌కు బీసీసీఐ ససేమిరా!

చెన్నై: ఒలింపిక్స్‌లో క్రికెట్.. అంటే భారత్‌కు ఓ పతకం ఖాయం.. కానీ ఆ విశ్వక్రీడల్లో క్రికెట్ పునఃప్రవేశానికి బీసీసీఐ ససేమిరా అంటోంది! 1900 పారిస్ గేమ్సే క్రికెట్‌కు చివరి ఒలింపిక్స్. మళ్లీ 2024 పారిస్ క్రీడల్లోనే టీ20 ద్వారా ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను ప్రవేశపెట్టాలని అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) తీవ్రంగా ప్రయత్నిస్తోంది. అయితే ఐసీసీ యత్నాలు ఫలించాలంటే అందుకు బీసీసీఐ మద్దతు అవశ్యం. కానీ క్రికెట్ ఒలింపిక్ యేతర క్రీడగానే ఉండాలని పట్టుబడుతున్న బీసీసీఐ అందుకు అంగీకరించడంలేదు. 'ఐసీసీ ప్రయత్నాలు మా దృష్టికి వచ్చాయి. కానీ బోర్డు మెజార్టీ సభ్యులు అందుకు సముఖంగా లేరు' అని బీసీసీఐ అధికారి ఒకరు వెల్లడించారు. ఒలింపిక్స్‌లో క్రికెట్ మళ్లీ ప్రవేశించా లంటే..మేటి జట్లు, వారి ఆటగాళ్లు అందులో పాల్గొనాల్సి ఉంటుందని అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐవోసీ) షరతు విధిస్తోంది. అంటే..భారత్ పాల్గొనడం తప్పనిసరి. కానీ క్రికెట్ కనుక ఒలింపిక్ క్రీడల జాబితాలో చేరితే బీసీసీఐ తన స్వయంప్రతిపత్తి కోల్పోవాల్సి వస్తుంది. అంతేకాదు..ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ పరిధిలోకీ రావాల్సి ఉంటుంది. అది బీసీసీఐకి ఇష్టంలేదు. అందుకే క్రికెట్‌ను ఒలింపిక్ క్రీడగా ఇష్టపడడంలేదు.

హాకీకి గుడ్‌బై చెప్పనున్న రఘునాథ్!




చెన్నై: భారత హాకీ జట్టు సీనియర్ ఆటగాడు వీఆర్ రఘునాథ్ త్వరలోనే ఆటకు గుడ్‌బై చెప్పనున్నాడు. కొద్ది నెలల్లో తన రిటైర్మెంట్ నిర్ణయంపై ఒక ప్రకటన చేయనున్నట్టు రఘునాథ్ చెప్పాడు. 2016 చాంపియన్స్ ట్రోఫీ, 2014 కామన్వెల్త్ గేమ్స్‌ల్లో రజత పతకాలు నెగ్గిన టీమిండియాలో రఘునాథ్ సభ్యుడు. 2005లో పాకిస్థాన్‌పై అరంగేట్రం చేసిన రఘునాథ్ 228 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 132 గోల్స్ చేశాడు. 'ప్రస్తుతం భారత జట్టు యువ ఆటగాళ్లతో సరైన దిశలో వెళుతోంది. ఇక జట్టుకు నా సేవలు అవసరం లేదని భావిస్తున్నా. హాకీ నుంచి తప్పుకోవాలని మానసికంగా సిద్ధమయ్యా. రిటైర్మెంట్‌పై ఇప్పటికే కోచ్ ఓల్ట్‌మన్స్‌తో మాట్లాడా. వ్యక్తిగత కారణాలతోనే ఈ నిర్ణయం తీసుకుంటున్నా. ఇకపై కుటుంబానికి ఎక్కువ సమయం కేటాయించాలని భావిస్తున్నాన'ని రఘునాథ్ చెప్పాడు.

హరికృష్ణకు మరో డ్రా

బీల్ (స్విట్జర్లాండ్): భారత గ్రాండ్ మాస్టర్ పెంట్యాల హరికృష్ణ.. బీల్ చెస్ ఫెస్టివల్‌లో మరో గేమ్‌ను డ్రా చేసుకున్నాడు. సోమవారం జరిగిన ఏడో రౌండ్ గేమ్‌లో చెక్ రిపబ్లిక్ గ్రాండ్ మాస్టర్ డేవిడ్ నవారాతో హరి పాయింట్ పంచుకున్నాడు. నల్లపావులతో ఆడిన హరికృష్ణ 24 ఎత్తుల అనంతరం డ్రాకు అంగీకరించాడు. మొత్తం ఏడు రౌండ్ల నుంచి 4.5 పాయింట్లతో హరికృష్ణ సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచాడు.


పద్మవ్యూహంలోకి యోధుడిలా.. కూతకు వెళ్తూ.. ప్రత్యర్థి వ్యూహాలను చిత్తు చేస్తూ.. ఒక్కోసారి తెలివిగా.. మరోసారి బలంగా దాడి చేస్తూ.. ఆటలో జోష్ పెంచి.. అభిమానులతో కెవ్వు కేక అనిపించే వాడే రైడర్! గత నాలుగు సీజన్‌లుగా రైడర్లు తమదైన ప్రతిభతో పీకేఎల్ క్రేజ్‌ని అమాంతం పెంచేశారు. కొందరైతే క్రికెటర్ల తరహాలో భారీగా పాపులారిటీ కూడా సంపాదించారు. ఇలా లీగ్‌తో వెలుగులోకి వచ్చి.. అభిమానుల హృదయాలను కొల్లగొట్టిన టాప్ రైడర్లపై ఓ లుక్కేద్దామా..!



పాయింట్ల వేటగాళ్లు..

రాహుల్ చౌదరి (తెలుగు టైటాన్స్)

భారత కబడ్డీకి పోస్టర్ బాయ్‌గా గుర్తింపు తెచ్చుకున్నాడు. డిఫెండర్‌గా కెరీర్‌ను ఆరంభించిన రాహుల్.. సూపర్ స్టార్ రైడర్‌గా ఎదిగాడు. తెలుగు టైటాన్స్ టీమ్‌ను కెప్టెన్‌గా ముందుండి నడిపిస్తున్నాడు. పీకేఎల్‌లో రెండుసార్లు ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడంటే అతడి సత్తా ఏపాటిదో ఇట్టే అర్థమవుతోంది. రికార్డు స్థాయిలో 503 రెయిడ్ పాయింట్లతో లీగ్‌లో చరిత్ర సృష్టించాడు. కబడ్డీ వరల్డ్‌కప్ నెగ్గిన భారత జట్టులో రాహుల్ సభ్యుడు కూడా. ఐదో సీజన్‌లో కూడా టైటాన్స్ రాహుల్ చౌదరిని అట్టి పెట్టుకుంది.



కాశీలింగ్ అడ్కే (యు ముంబా)



గతంలో ఢిల్లీకి ఆడిన కాశీలింగ్.. ప్రస్తుత సీజన్‌లో ముంబా తరపున ఆడుతున్నాడు. టో టచ్, రన్నింగ్ హ్యాండ్ టచ్ ఇతడి ప్రత్యేకత. 2014 ఆసియా క్రీడల్లో స్వర్ణం నెగ్గిన భారత జట్టులో అడ్కే కూడా ఉన్నాడు. 2015లో జరిగిన లీగ్‌లో తెలుగు టైటాన్స్‌పై ఏకంగా 24 పాయింట్లు సాధించి రికార్డులకెక్కాడు. రెండో సీజన్‌లో బెస్ట్ రైడర్ అవార్డును కైవసం చేసుకున్నాడు. కాశీని ఈ సీజన్ వేలంలో 48 లక్షలకు ముంబా కొనుగోలు చేసింది.

అజయ్ ఠాకూర్ (తమిళ్ తలైవాస్)

మిస్టర్ డిపెండబుల్ అజయ్ ఠాకూర్. ముఖ్యంగా వరల్డ్‌కప్‌లో అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. ఫైనల్లో ఇరాన్‌ను మట్టి కరిపించడంలో అజయ్ కీలకపాత్ర పోషించాడు. మొదటి రెండు సీజన్లు బెంగళూరు తరపున ఆడిన అజయ్.. తర్వాత పుణెకు ప్రాతినిధ్యం వహించాడు. ఐదో సీజన్‌లో సచిన్ టెండూల్కర్ టీమ్ తమిళ్ తలైవాస్‌కు సారథిగా వ్యవహరిస్తున్నాడు. ప్రత్యర్థులకు చిక్కకుండా కప్పలా గెంతుతూ తప్పించుకోవడం ఠాకూర్ స్పెషాలిటీ. పొడగరి కావడంతో హ్యాండ్ టచ్‌లు ఎక్కువగా చేస్తుంటాడు. డూ ఆర్ డై రైడ్‌లకు ప్రసిద్ధి.

అనూప్ కుమార్ (యు ముంబా)



మిస్టర్ కూల్ కెప్టెన్‌గా ఎంతో పేరు తెచ్చుకున్నాడు. వ్యూహాలు రచించడంలో మేటి. ఐదోసారి కూడా ముంబా సారథిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. అనూప్ కెప్టెన్సీలో ముంబా మూడుసార్లు ఫైనల్స్ చేరగా.. ఒకసారి టైటిల్ సాధించింది. ఒత్తిడిలోనూ నిబ్బరంగా ఉండడం అనూప్ ప్రత్యేకత.

మంజీత్ సింగ్ చిల్లార్ (జైపూర్ పింక్ పాంథర్స్)



భారత కబడ్డీ టాప్ ప్లేయర్లలో ఒకడు. దూకుడుగా వ్యవహరిస్తూనే.. తెలివిగా ఆడడం ఇతడి ప్లస్ పాయింట్. ఎంతో అనుభవం ఉన్న మంజీత్.. మ్యాచ్ సరళిని ఇట్టే పట్టేస్తాడు. అందుకు తగిన వ్యూహాలను వెంటనే అమలు చేస్తాడు. కోర్టులో అతడి విన్యాసాలు అద్భుతం. ఇక డిఫెన్స్‌లో సరికొత్త ఒరవడిని తీసుకొచ్చాడు. థై హోల్డ్‌తోపాటు రైడర్‌ను డాష్ కొట్టి అవుట్ చేయడంలో ఇతడి స్టైలే వేరు. లీగ్‌లో టాప్-10 రైడర్లతోపాటు డిఫెండర్లలోనూ మంజీత్ పేరు ఉంటుంది.

జస్వీర్ సింగ్ (జైపూర్ పింక్ పాంథర్స్)

మైండ్‌గేమ్‌లో దిట్ట. తుఫాన్ తరహాలో రైడింగ్ చేస్తాడు. స్కార్పియాన్ కిక్ ఇతడి ప్రత్యేకత. వరల్డ్‌కప్ నెగ్గిన టీమ్‌లో కూడా జస్వీర్ సభ్యుడు. రైడింగ్‌తోపాటు డిఫెన్స్‌లోనూ రాణిస్తున్నాడు. లీగ్‌లో ఎన్నో సూపర్ టాకిల్స్ చేశాడు. 51 లక్షలకు జైపూర్ ఇతడిని కొనుగోలు చేసింది. గత సీజన్‌లో జైపూర్‌ను ఫైనల్ చేర్చడంలో జస్వీర్ కీలకపాత్ర పోషించాడు.

పర్‌దీప్ నర్వాల్ (పట్నా పైరేట్స్)



లీగ్‌లో యువకెరటం పర్‌దీప్. రైడ్‌కు వెళ్తే ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లే. అటుఇటూగా ఉన్న ఫలితాలనైతే అమాంతం మార్చేస్తాడు. అతి కొద్ది కాలంలోనే రైడర్‌గా మంచి పేరు సంపాదించాడు. ప్రస్తుత సీజన్‌లో పట్నా కెప్టెన్. మ్యాట్‌పై నర్వాల్ విన్యాసాలు చూస్తే వహ్వా అనక తప్పదు. ముఖ్యంగా పర్‌దీప్ 'డుబ్కీ' రైడ్ టెక్నిక్ ఎంతో పాపులర్. పవర్‌తోపాటు సృజనాత్మకతతో ఆడడం ఇతని స్పెషాలిటీ.

దీపక్ హుడా (పుణెరి పల్టన్)



తొలి రెండు లీగ్‌లు తెలుగు టైటాన్స్ తరపున ఆడిన దీపక్.. తర్వాత పుణెరి పల్టన్‌కు మారాడు. కెప్టెన్‌గా పుణెను సమర్థవంతంగా నడిపిస్తున్నాడు. రన్నింగ్ హ్యాండ్ టచ్ ఇతడి ప్రత్యేకత. ప్రత్యర్థులను తన వేగంతో ఇబ్బంది పెడతాడు. డిఫెండర్‌గా కూడా రాణిస్తున్నాడు.

జంగ్ కున్ లీ (బెంగాల్ వారియర్స్)



కొరియా సంచలనం జంగ్ కున్ లీ. వరల్డ్‌కప్‌లో అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. లీగ్‌లో అత్యంత విజయవంతమైన విదేశీ ఆటగాడిగా పాపులారిటీ సాధించాడు. ఎంతో ఎనర్జీతో రైడ్ చేస్తాడు. జూడో, తైక్వాండోలో ప్రవేశం ఉన్న లీ.. కబడ్డీలో ఆయా మార్షల్ ఆర్ట్స్ తాలూకూ నైపుణ్యాలను ప్రదర్శిస్తాడు. ఇతడిని టాకిల్ చేయడం ప్రత్యర్థులకు పెద్ద సవాల్.

రోహిత్ కుమార్ (బెంగళూరు బుల్స్)



లీగ్‌లో అత్యధిక ధర పలికిన రెండో ఆటగాడు. ఈ సీజన్‌లో బెంగళూరు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. సీజన్-3లో మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ అవార్డును సొంతం చేసుకున్నాడు. బుల్స్ విజయావకాశాలన్నీ రోహిత్‌పైనే ఆధారపడి ఉన్నాయి. రోహత్ సారథ్యంలో బెంగళూరు ఎలాగైనా టైటిల్ సాధించాలనే పట్టుదలతో ఉంది.



జొకోవిచ్ ర్యాంక్ పతనం

పారిస్: ఈ సీజన్‌లో ఫామ్ కోల్పోయి ఇబ్బంది పడుతున్న సెర్బియా టెన్నిస్ స్టార్ నొవాక్ జొకోవిచ్ ర్యాంక్ పతనమైంది. తాజా ఏటీపీ ర్యాంకింగ్స్‌లో జొకో ఒక స్థానం దిగజారి ఐదో ర్యాంక్‌కు పడిపోయాడు. బ్రిటన్ స్టార్ ఆండీ మర్రే 7,750 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. రఫెల్ నడాల్ (7,464), వింబుల్డన్ విజేత రోజర్ ఫెడరర్ (6,545) రెండు, మూడు ర్యాంక్‌ల్లో మార్పులేదు. స్టానిస్లాస్ వావ్రింకా ఒక స్థానం ఎగబాకి నాలుగో ర్యాంక్‌కు చేరాడు. మారిన్ సిలిచ్, డొమినిక్ థీమ్ ఆరు, ఏడు స్థానాల్లో ఉన్నారు.



తల్లిపై విమర్శలు నెటిజన్‌కు జ్వాల వార్నింగ్

న్యూఢిల్లీ: సోషల్ మీడియా వేదికగా సెలెబ్రిటీలపై కొందరు అవాకులు చెవాకులు పేలడం ఇటీవల సాధారణమైంది. అయితే ఆ నెటిజన్ల వ్యాఖ్యలను వారు అదే స్థాయిలో తిప్పికొడుతున్నారనుకోండి. తన తల్లిని లక్ష్యంగా చేసుకొని పదేపదే విమర్శిస్తున్న ఓ ట్విట్టర్ యూజర్‌కు బ్యాడ్మింటన్ స్టార్ గుత్తా జ్వాల కూడా అదే రీతిలో సమాధానం చెప్పింది. జ్వాల తల్లి యెలాన్ చైనా దేశస్థురాలు. దాంతో.. 'నీ తల్లి చైనీయురాలు కాబట్టి నువ్వు ప్రతిసారీ ప్రధాని మోదీని వ్యతిరేకిస్తావు' అని ఆ నెటిజన్ జ్వాలను విమర్శించాడు. ఇటీవల సరిహద్దులో చైనా కవ్వింపు చర్యల నేపథ్యంలో ఆ యూజర్ దానిని సాకుగా తీసుకొని జ్వాలను విమర్శించడం ప్రారంభించాడు. దానికి జ్వాల ఘాటుగా స్పందిస్తూ.. ఏదైనా మాట్లాడే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలని వార్నింగ్ ఇచ్చింది. అయినా ఆ వ్యక్తి ఆగకుండా యెలాన్.. మోదీ పట్ల వ్యతిరేకత కనబరుస్తున్నారంటూ పదేపదే విమర్శలు చేశాడు. 'మీపట్ల నాకున్న గౌరవం పోతోంది. అందువల్ల నా నుంచి మీకు ఎలాంటి సమాధానం రాదు. మీరు పదేపదే నా తల్లిదండ్రులను వివాదంలోకి లాగితే.. నా ఆగ్రహం చవిచూడాల్సి ఉంటుంది' అని జ్వాల హెచ్చరించింది.



మొయిన్ అలీ (4/45)

మొయిన్ అలీ హ్యాట్రిక్

మూడో టెస్ట్‌లో సఫారీలు చిత్తు ● సిరీస్‌లో 2-1తో ఇంగ్లండ్ ఆధిక్యం

లండన్: స్పిన్నర్ మొయిన్ అలీ (4/45) హ్యాట్రిక్‌తో చెలరేగడంతో దక్షిణాఫ్రికాతో మూడో టెస్ట్‌లో ఆతిథ్య ఇంగ్లండ్ 239 పరుగులతో ఘన విజయం సాధించింది. వందేళ్ల ఓవల్ మైదానం చరిత్రలో హ్యాట్రిక్ నమోదు చేసిన తొలి బౌలర్‌గా అలీ రికార్డు నెలకొల్పాడు. ఆఖరి రోజైన సోమవారం 492 పరుగుల లక్ష్య ఛేదనలో సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో 77.1 ఓవర్లలో 252 పరుగులకే ఆలౌటైంది. దీంతో జో రూట్ సేన 4 టెస్ట్‌ల సిరీస్‌లో 2-1తో ఆధిక్యం సాధించింది. డీన్ ఎల్గర్ (136) సెంచరీతో పోరాడినా సఫారీలకు ఓటమి తప్పలేదు. ఎల్గర్‌తో పాటు రబాడ (0), మోర్నె మోర్కెల్ (0)లను వరుస బంతుల్లో అవుట్ చేసిన అలీ హ్యాట్రిక్ సాధించాడు. తద్వారా ఈ ఫీట్ చేసిన 13వ ఇంగ్లండ్ బౌలర్‌గా నిలిచాడు. రొనాల్డ్ జోన్స్ 3, బెన్ స్టోక్స్ 2 వికెట్లు పడగొట్టారు. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 353, సౌతాఫ్రికా 175 పరుగులు చేశాయి. ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌ను 313/8 వద్ద డిక్లేర్ చేసింది.

తగిన సమయంలో యువీ, ధోనీపై నిర్ణయం

● సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్

న్యూఢిల్లీ: సీనియర్ ప్లేయర్లు యువరాజ్, ధోనీల భవిష్యత్‌పై ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ చెప్పాడు. అయితే అది ఎప్పుడనేది స్పష్టంగా చెప్పలేన్నాడు. 'వారిలో ఎవరు విలువైన క్రికెటరో అందరికీ తెలిసిందే. ప్రతీ స్లాట్‌ను సమీక్షిస్తాం. అప్పుడు ఎటువంటి నిర్ణయం తీసుకోవాలో అవగతమవుతుంది. అంతేకానీ ఒక్కసారిగా ఏదో చేసేసి.. జరిగిందేదో జరిగిపోయిందని చెప్పలేమ'ని విజ్డెన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రసాద్ చెప్పాడు. వరల్డ్‌కప్ కోసం తగిన కార్యాచరణను ప్రారంభించామన్నాడు. ఈ విషయంలో అండర్-19, భారత్-ఎ కోచ్ రాహుల్ ద్రావిడ్ ఎంతో సహాయకారిగా ఉన్నాడని ఎమ్మెస్కే అన్నాడు.

చాందిమల్ ఫిట్.. హెరాత్ డౌట్!



చాందిమల్

కొలంబో: సొంతగడ్డపై జరిగిన తొలి టెస్టులో భారత్ చేతిలో చిత్తుగా ఓడిన శ్రీలంక రెండో టెస్టుకు ముందు సెలెక్షన్ కష్టాలు ఎదుర్కొంటోంది. నిమోనియా కారణంగా తొలి టెస్టు మ్యాచ్‌కు దూరమైన దినేష్ చాందిమల్ ఈ నెల 3న మొదలయ్యే రెండో టెస్టుకు అందుబాటులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే గాలె టెస్టులో చేతి వేలి గాయానికి గురైన లెఫ్టార్మ్ స్పిన్నర్ రంగన హెరాత్ రెండో మ్యాచ్‌లో ఆడేది అనుమానంగా మారింది. 'చాందిమల్ మ్యాచ్ ఫిట్‌నెస్ సాధించాడు. రెండ్రోజుల నుంచి ప్రాక్టీస్ కూడా చేస్తున్నాడు. రెండో టెస్టుకు అతడు అందుబాటులో ఉండొచ్చ'ని శ్రీలంక క్రికెట్ మేనేజర్ అసంక గురుసిన్హా తెలిపాడు. హెరాత్ గాయం తీవ్రంగానే ఉందని గురుసిన్హా చెప్పాడు.

కొత్త పరిస్థితుల్లో సర్దుకుపోవటం ఎలా?

అమెరికాలో ఒక మంచి విశ్వవిద్యాలయంలో సీటు వచ్చింది. అంతవరకూ బానే ఉంది. కానీ అక్కడికి వెళ్లిన తర్వాత ఎలాంటి పరిస్థితులు ఎదురవుతాయి? అక్కడ పద్ధతులు, సంప్రదాయాలు ఎలా ఉంటాయి?.. ఇలాంటి ప్రశ్నలు విద్యార్థుల్లో తలెత్తుతూ ఉంటాయి. ఆ ప్రశ్నలు.. వాటికి సమాధానాలే మీతో చూద్దాం..



అమెరికాకు చదువుకోవటానికి వెళ్లిన చాలా మంది విద్యార్థులు కొద్ది కాలం పాటు అక్కడి పద్ధతులకు అలవాటు పడటానికి ఇబ్బంది పడతారు. ముఖ్యంగా భారత్ వంటి ఆసియా దేశాల నుంచి వెళ్లిన వారికి కొన్ని కొన్ని పద్ధతులు కొత్తగా అనిపిస్తాయి. క్లాస్ రూమ్‌లలోను, రెస్టారెంట్స్‌లోను, మాల్స్‌లోను మనుషులు ప్రవర్తించే తీరు భిన్నంగా కనిపిస్తాయి. ఉదాహరణకు.. ఎవరైనా కొత్తగా పరిచయం అయినపుడు లేదా తెలిసిన వారు కనిపించినప్పుడు మన దేశంలో నమస్కారం పెడతాం. జపాన్ వారైతే వంగి ఒక చేతితో నమస్కరిస్తారు. అమెరికాలో పరిచయం అయితే తప్ప షేక్‌హ్యాండ్ ఇవ్వరు. మన దగ్గర కొద్దిగా పరిచయం ఉన్నవారిపై కూడా చేయి వేసి మాట్లాడతాం. అమెరికాలో అవతల వ్యక్తిని తాకటం అమర్యాదగా భావిస్తారు. ఇక క్లాస్ రూమ్‌లలో వాతావరణం విషయానికి వసే.. అమెరికాలో టీచర్లు, విద్యార్థుల మధ్య సంబంధం స్నేహపూర్వకంగా ఉంటుంది. ప్రొఫెసర్లు తమ వద్ద చదివే విద్యార్థులను స్నేహితులుగా భావిస్తారు. క్లాస్ రూమ్‌లలో జరిగే చర్చలు కూడా అధికారికంగా ఉండవు. దీని వల్ల కొన్ని లాభాలు.. కొన్ని నష్టాలు ఉంటాయి. క్లాస్ రూమ్‌లో స్నేహపూరిత వాతావరణం ఉండటం వల్ల తోటి విద్యార్థులతో కలిసిపోవటం సులభమవుతుంది. అయితే తమ పరీక్షలు, అసైన్‌మెంట్స్, ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలను విద్యార్థులే పూర్తిగా చూసుకోవాల్సి ఉంటుంది. ప్రొఫెసర్లు మాటిమాటికి ఆ విషయాలను గుర్తు చేయరు. ఇక రెస్టారెంట్స్‌కు వెళ్లినపుడు టిప్స్ ఎంత ఇవ్వాలి? అక్కడ ఎలా మసలుకోవాలి? అనే విషయాలను కూడా తెలుసుకుంటే మంచిది. ఉదాహరణకు.. అమెరికాలో కొన్ని రెస్టారెంట్స్‌కు ఇతరులతో కలిసి వెళ్లినప్పుడు ఎవరి బిల్లును వారే ఇస్తారు. లేకపోతే మొత్తం బిల్లును సమానంగా పంచుకుంటారు. అదే విధంగా మొత్తం బిల్లులో పది శాతాన్ని టిప్‌గా ఇస్తుంటారు. ఇలాంటి విషయాలను తెలుసుకోవటం వల్ల ఇతరులు మన ప్రవర్తనను అమర్యాదకరంగా భావించరు. అదే విధంగా బస్సులు, రైళ్లు ఎక్కే సమయంలో ఎలాంటి పద్ధతులు పాటించాలనే విషయాన్ని కూడా తెలుసుకోవటం మంచిది. బస్సు ఎక్కే సమయంలో పెద్ద పెద్ద క్యూలు ఉన్నప్పుడు కూడా- ఎవరూ వాటిని దాటి ముందుకు పోవాలని ప్రయత్నించరు. ఇలాంటి చిన్న చిన్న విషయాలను తెలుసుకోవటం వల్ల అక్కడ జీవించటం చాలా సులభమవుతుంది.

అమెరికా... చదువులు

హోమ్ సిక్‌నెస్‌ను పోగొట్టుకోవచ్చు..

అమెరికాలో ఉగ్ర దాడుల తర్వాత అక్కడికి వెళ్లి చదువుకునే వివిధ దేశాల విద్యార్థులలో, వారి తల్లిదండ్రులలో అభద్రతా భావం ఏర్పడిందని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని అమెరికా విశ్వవిద్యాలయాలల్లో అదనపు భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే చాలా సందర్భాలలో- మన దేశం నుంచి వెళ్లిన విద్యార్థులు మొదట్లో హోమ్ సిక్‌నెస్‌కు గురవుతారు. తమకు అలవాటైన వాతావరణం నుంచి, ఆచార వ్యవహారాల నుంచి దూరంగా వెళ్లి వేరే దేశంలో నివసించాల్సి వస్తోందనే భావన వారిలో ఆందోళనను కలగజేస్తుంది. అమెరికాలోని కొన్ని రాష్ట్రాల్లో- పూర్తి శీతల వాతావరణం ఉంటుంది. ఎప్పుడూ మంచుపడుతూ ఉంటుంది. ఇలాంటి వాతావరణ పరిస్థితుల వల్ల కూడా హోమ్‌సిక్‌నెస్‌కు గురవుతుంటారు. ఈ పరిస్థితులను ఎదుర్కోవటానికి నిపుణులు అందిస్తున్న కొన్ని సలహాలను తెలుసుకుందాం..

- హోమ్ సిక్‌నెస్ భావన తనంతట తానుగా తొలగిపోదు. మన మనసులోని భావాలను ఇతరులతో పంచుకోవాలి. అప్పుడు మనసు కొద్దిగా తేలికపడుతుంది.
- స్థానికంగా చాలా కాలంగా నివసిస్తున్న వారితో స్నేహం చేయటం వల్ల కొత్త విషయాలు తెలుస్తాయి. దీని వల్ల రకరకాల విషయాలపై ఉన్న సందిగ్ధత తొలగిపోతుంది.
- అమెరికాకు వెళ్లేటప్పుడే బాగా నచ్చిన ఫొటోలు, మ్యూజిక్ సీడీలు, పుస్తకాలను తీసుకువెళ్లటం వల్ల హోమ్ సిక్‌నెస్ తగ్గుతుంది.
- యూనివర్సిటీలో జరిగే కార్యక్రమాలకు హాజరు కావటంతో పాటు, కొత్త కొత్త ప్రదేశాలు చూస్తూ బిజీగా గడపటం వల్ల హోమ్ సిక్‌నెస్ తగ్గుతుంది. ఒంటరిగా ఉండకుండా.. ఇతరులతో కలిసి తిరుగుతూ ఉండటం చాలా మంచిది.

– స్పెషల్ డెస్క్

ఫేస్‌బుక్‌తో ఐటీ వల

(మొదటి పేజీ తరువాయి)

శ్రమించి 'ప్రాజెక్టు ఇన్‌సైట్' పేరుతో బయోమెట్రిక్ సమాచార నిధిని ఏర్పాటు చేసింది. ఈ సమాచార నిధికి కోట్ల కళ్లు. దాని ద్వారా ఆదాయ పన్ను శాఖ... పన్ను చెల్లింపుదారుల ఫేస్‌బుక్ ఖాతాలపైనా నిఘా వేయనుంది. ఖరీదైన కారులో తిరుగుతూ, విదేశీల్లో విహార యాత్రలు చేస్తూ ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టారంటే ఐటీ శాఖకు దొరికిపోయినట్లే. వారు ఎంత పన్ను కడుతున్నదీ ఐటీ శాఖ ఆరా తీస్తుంది. ప్రాజెక్టు ఇన్‌సైట్ ద్వారా ఫేస్‌బుక్‌లో కనిపించే వ్యక్తి మొహాన్ని గుర్తించి, తన విలాస జీవితాన్ని పన్ను చెల్లింపు సమాచారంతో పోలుస్తారు. బెల్జియం, కెనడా, ఆస్ట్రేలియాల్లో ఇలాంటి విధానాన్ని ఇప్పటికే అనుసరిస్తున్నారు. ఈ విధానంలో ఐటీ అధికారులు ఇంటికొచ్చి వేధించడం ఉండదు. 'ప్రాజెక్టు ఇన్‌సైట్' సాఫ్ట్‌వేర్‌ను ఎల్ అండ్ టీ ఇన్ఫోటెక్ రూపొందించింది. భారతదేశంలో జీడీపీలో 17 శాతానికే పన్ను వసూలవుతోంది. చాలా ఆసియా దేశాల్లో ఇది 25 శాతంగా ఉంది. ప్రాజెక్టు ఇన్‌సైట్ తొలిదశలో పన్ను వసూలు జీడీపీలో 30-40 శాతానికి పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే చేసిన క్రెడిట్ కార్డు ఖర్చులు, ఆస్తుల కొనుగోళ్లు, స్టాక్ మార్కెట్ పెట్టుబడులు, నగదు కొనుగోళ్లు, డిపాజిట్ల సమాచారాన్ని ప్రాజెక్టు ఇన్‌సైట్‌కు మళ్లిస్తారు. ఆ సమాచారం ఆధారంగా ఆదాయ పన్ను శాఖ నుంచి తాఖీదులు వెళతాయి. డిసెంబరులో ప్రాజెక్టు ఇన్‌సైట్ రెండో దశ ప్రారంభమవుతుంది. రెండో దశలో డేటా ఎనలిటిక్స్‌ని ఉపయోగించి ఐటీ శాఖ తనదగ్గరున్న సమాచారాన్ని ప్రాసెస్ చేస్తుంది. వ్యక్తులు ఖర్చు పెట్టే తీరును ఆరా తీస్తారు. తద్వారా సంబంధిత వ్యక్తులనే వెంట పడతారు. మూడో దశ 2018లో మొదలవుతుంది. భవిష్యత్తులో పన్ను ఎగ్గొట్టే అవకాశమున్న వ్యక్తులను గుర్తించి, వారి గురించి డేటాలో రెడ్ ఫ్లాగ్ చేస్తుంది. అలాంటి వాళ్ల మొదటి తప్పటడుగునే నిలువరిస్తారు.

పొదుపునకు కుదుపు!

- ఎస్‌బీఐ వడ్డీ రేట్లు 0.5% తగ్గింపు

న్యూఢిల్లీ, జూలై 31: దేశంలో అతిపెద్ద బ్యాంకు అయిన ఎస్‌బీఐ ఖాతాదారు నడ్డి విరిచింది. సేవింగ్స్ ఖాతాలో సొమ్ముకు ఇచ్చే వడ్డీరేటును 4 శాతం నుంచి 3.5 శాతానికి తగ్గించింది. రూ.కోటికి పైన నిల్వ ఉన్న సేవింగ్స్ ఖాతాలకే 4 శాతం వడ్డీ ఇవ్వాలని నిర్ణయించింది. దాంతో 90 శాతం సేవింగ్స్ ఖాతాలకు 3.5% వడ్డీరేటే వర్తించనుంది. ఎస్‌బీఐ నిర్ణయం బ్యాంకుకు భారీ లాభాలను తెచ్చి పెట్టనుంది. వార్త వెలువడగానే ఎస్‌బీఐ షేర్ ఉవ్వెత్తున ఎగసింది. ఐదు శాతం పెరిగింది. ఎస్‌బీఐ వడ్డీ రేట్లు తగ్గిస్తే మిగతా బ్యాంకులన్నీ అనుసరించడం ఖాయం. త్వరలో అన్ని బ్యాంకుల సేవింగ్స్ ఖాతాల వడ్డీరేట్లు తగ్గనున్నాయి. సేవింగ్స్ వడ్డీరేటు తగ్గింపును ఎస్‌బీఐ సమర్థించుకుంది. జనవరి ఒకటి నుంచే తానిచ్చే రుణాల సగటు వడ్డీరేటును 0.9 శాతం తగ్గించినట్లు గుర్తు చేసింది. "నాలుగు శాతం వడ్డీ ఉన్నా బ్యాంకుల నుంచి డబ్బులు బయటకు వెళ్తూనే ఉన్నాయి. సేవింగ్స్ ఖాతా వడ్డీరేట్లు తగ్గించడం వల్ల పొదుపు-రుణాల మధ్య సమతౌల్యం ఏర్పడుంది" అని ఎస్‌బీఐ వ్యాఖ్యానించింది. 2003 నుంచి 2011 వరకు సేవింగ్స్ ఖాతా వడ్డీరేట్లు 3.5 శాతం ఉండేవి. బ్యాంకుల్లో ఐటీవాడకం పెరగడంతో నిర్వహణ భారం తగ్గి, బ్యాంకులు స్వచ్ఛందంగా సాధారణ పొదుపు వడ్డీరేట్లను 4 శాతానికి పెంచాయి. తిరిగి మళ్లీ 3.5 శాతానికి వెళ్లకతప్పలేదు. వడ్డీ రేట్లు తగ్గినందున ఖాతాదారులు ఫిక్స్‌డ్ డిపాజిట్ల వైపు మళ్లాలని సూచించారు.

రిటర్న్‌ల దాఖలుకు 5 రోజులు

గడువు పొడిగించిన ఆదాయపు పన్ను శాఖ

న్యూఢిల్లీ, జూలై 31: ఆదాయపన్ను రిటర్న్‌లను దాఖలు చేసే గడువును ఆగస్టు ఐదు వరకు పొడిగించారు. ఈ మేరకు ఆదాయ పన్ను శాఖ తన అధికారిక ట్విట్టర్ ఖాతాద్వారా ప్రకటన చేసింది. ఆదాయ పన్ను చెల్లింపుదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఐదు రోజులు పొడిగించినట్లు ప్రకటనలో పేర్కొంది. రిటర్న్‌ల దాఖలుతో జూలై 31 చివరి రోజు కావడంతో వెబ్‌సైట్‌లో భారీ సంఖ్యలో లాగిన్ అయ్యారు. దాంతో వెబ్‌సైట్లో ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఇప్పటికే రెండు కోట్ల మంది పన్నుచెల్లింపుదారులు రిటర్న్‌లు వేశారని, ఎలాంటి ఇబ్బందులూ రాలేదని, గడువు పెంచే ప్రసక్తే లేదని ఆదివారం కూడా ఆదాయ పన్ను శాఖ ప్రకటన చేసింది. సోమవారం పరిస్థితి భిన్నంగా ఉండటంతో ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు సమావేశమై ఐదు రోజులు పొడిగింపు నిర్ణయం తీసుకున్నారు. జూన్ 1 తర్వాత దాఖలు చేసే పన్ను రిటర్న్‌ల్నంటికీ ఆధార్, పాన్ అనుసంధానం ఉండాల్సిందేనని గతంలో ప్రభుత్వం ఆదేశించింది. ఇప్పుడు ఆగస్టు 31 తర్వాత ఆధార్, పాన్ అనుసంధానం తప్పనిసరని స్పష్టం చేసింది. ఇప్పుడు ఆధార్ దరఖాస్తు నంబరుతో ఐటీ రిటర్న్‌లు దాఖలు చేయవచ్చని, వాటి ప్రాసెసింగ్ మాత్రం ఆధార్-పాన్ అనుసంధానం చేశాక మాత్రమే చేపడతామని చెప్పింది.



వంట గ్యాస్ సబ్సిడీ ఎత్తివేత

- ప్రతి నెలా రూ.4 పెంపు
- లోక్‌సభలో కేంద్రం వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 31: వంట గ్యాస్ (ఎల్‌పీజీ) సిలిండర్లపై రాయితీని ఎత్తివేయాలని కేంద్రం నిర్ణయించింది. ఒకేసారి కాకుండా ప్రతి నెలా ధర పెంచుతూ.. కొన్నాళ్లలో రాయితీకి స్వస్తి పలకనుంది. వచ్చే మార్చి నాటికి రాయితీని తొలగించేలా సిలిండర్ ధరను ప్రతి నెలా రూ.4 పెంచాలని కేంద్రం చమురు సంస్థలను ఆదేశించింది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి ధర్మేంద్ర పధాన్ సోమవారం లోక్‌సభకు తెలిపారు. "రాయితీ వంట గ్యాస్ సిలిండర్(14.2 కిలోలు) ధరను ప్రతి నెలా రూ.2 పెంచాలని(వ్యాట్ మినహాయించి) గతంలోనే ప్రభుత్వం చమురు సంస్థలను ఆదేశించింది. రాయితీని తొలగించడానికి ఇప్పుడా మొత్తాన్ని రెట్టింపు(రూ.4) చేశాం" అని మంత్రి వివరించారు. రాయితీ పూర్తిగా తొలగే వరకు లేదా మార్చి 2018 వరకు లేదా తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు (ఏది ముం దు అయితే అది) ఈ పెంపు కొనసాగుతుందన్నారు.

అవినీతిపై ఉక్కుపాదం

అధికారుల్లో చీడపురుగుల ఏరివేత

జాబితా సిద్ధం చేయాలన్న మోదీ.. పంద్రాగస్టు నుంచి చర్యలు

న్యూఢిల్లీ, జులై 31 (ఆంధ్రజ్యోతి): మూడేళ్లుగా అవినీతి రహిత ప్రభుత్వంగా పేరు తెచ్చుకున్న నరేంద్ర మోదీ సర్కారు అవినీతి అంతానికి మరో అడుగు ముందుకేసింది. అలాంటి అధికారుల పీచమణిచేందుకు రంగం సిద్ధం చేసింది. ప్రజలు కట్టే పన్నుల నుంచి జీతాలు తీసుకొంటూ ప్రజల్ని జలగల్లా పీల్చుకు తింటున్న అధికారుల్ని ఇక ఏ మాత్రం సహించరాదని, అలాంటి వారిపై ఉక్కుపాదం మోపాలని ప్రధాని మోదీ నిర్ణయించారు. అవినీతిని కూకటివేళ్లతో పెకలించి వేయడానికి అడ్డంకిగా మారిన యాభై ఏళ్లనాటి నిబంధనలను సమూలంగా ప్రక్షాళించారు. అవినీతి అధికారుల నుంచి ప్రజలకు విముక్తి కల్పించేందుకు పరాయిపాలన నుంచి విముక్తి పొందిన పంద్రాగస్టును ప్రధాని ముహూర్తంగా ఎంచుకోవడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వ శాఖల్లోని అవినీతి అధికారుల జాబితాలను సిద్ధం చేసి, ఆగస్టు ఐదో తేదీలోగా తనకు పంపాలని మోదీ ఆదేశించారు. ఈ మేరకు కేంద్ర హోంశాఖ ప్రభుత్వ శాఖల్లోని విజిలెన్స్ శాఖలకు, పారా మిలటరీ దళాలకు రహస్యంగా లేఖలను పంపింది. ఉద్యోగుల సర్వీసు రికార్డుల ఆధారంగా అవినీతి అధికారుల జాబితాను సిద్ధం చేసి ఆగస్టు ఐదో తేదీలోగా పంపాలని పేర్కొంది. గతంలో అవినీతి అధికారులకు విధించిన శిక్షలు, తీసుకున్న చర్యలు, జరిమానాల్లాంటి అంశాలను కూడా నివేదికలో పొందుపరచాలని చెప్పింది. పెండింగ్ దశలో ఉన్న విచారణకు సంబంధించి విషయాలనూ పొందుపరచాలి. విజిలెన్స్ విభాగాలు రూపొందించే అవినీతి అధికారుల జాబితాను సంబంధిత అధికారుల అనుమతితో హోంశాఖకు పం పుతారు. ఆయా అధికారులపై రోజువారీ నిఘా వేస్తారు. అవినీతి అధికారుల జాబితాను సీబీఐతో పాటు కేంద్ర నిఘా కమిషన్‌కూ కేంద్రం పంపించనుంది. ఇక, అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవడానికి ప్రస్తుత చట్టాల్లో సవాలక్ష లొసుగులు అడ్డం వస్తున్నాయి. దీంతో యాభై ఏళ్లనాటి నిబంధనలకు మోదీ మంగళం పాడారు. అవినీతి కేసులో విచారణను వేగవంతం చేయడానికి కీలకమైన నిర్ణయాన్ని కేంద్ర సిబ్బంది వ్యవహారాలు, శిక్షణ విభాగం(డీవోపీటీ) తీసుకుంది. సెంట్రల్ సివిల్ సర్వీసెస్(క్లాసిఫికేషన్, కంట్రోల్ అండ్ అప్పీల్) నిబంధనలు, 1965లో సమూలమైన మార్పులకు శ్రీకారం చుట్టింది. కీలక స్థాయిల్లో దర్యాప్తు, విచారణ ప్రక్రియలకు కాలపరిమితిని 6 నెలలుగా నిర్ధారించింది. జాప్యానికి నిజమైన కారణాలు చూపితే ఆరు నెలలు మాత్రమే పొడిగించుకునేందుకు వెసులుబాటు కల్పించింది.

రద్దు చేసిన నెలకే కోట్ల కొత్త కరెన్సీ ఎలా వచ్చింది!

నాటి వీడియో చూసి మోదీ విస్మయం

బెంగళూరు, జూలై 31 (ఆంధ్రజ్యోతి): నల్లధనం, అవినీతికి చెక్ పెట్టాలని గత ఏడాది నవంబరులో పెద్ద నోట్లు రద్దు చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ సంచలన నిర్ణయం తీసుకున్నారు. కానీ కొద్ది రోజులకే చాలా మంది అక్రమార్కులు కోట్ల రూపాయల కొత్త కరెన్సీ నోట్లతో పోలీసులకు దొరికిపోయారు. ఇలా నెల రోజులకే కోట్లాది రూపాయల కొత్త కరెన్సీతో పట్టుబడ్డ బాంబ్ నాగ వీడియో ప్రధాని మోదీకి చేరింది. వీడియో చూసి విస్తుపోయిన ప్రధాని.. దీనిపై ఆరా తీయాలని గుజరాత్ పోలీసులకు సూచించారు.



ఎంబ్రాయిడరీ చీరలపై 5% జీఎస్టీ

న్యూఢిల్లీ/హైదరాబాద్, జూలై 31: ఎంబ్రాయిడరీ, డిజైనర్ చీరలు ఏవైనా 5 శాతం వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) పరిధిలోకి రానున్నాయి. ఎంబ్రాయిడరీ కుట్టు చేసినా, చేయకున్నా.. నేతదుస్తుల మాదిరిగానే చీరలకూ 5 శాతం జీఎస్టీ వసూలు చేస్తారని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఎక్సైజ్ అండ్ కస్టమ్స్(సీబీఈసీ) పేర్కొంది. అలాగే దుస్తుల తయారీపై(గార్మెంట్ జాబ్‌వర్క్) జీఎస్టీ తగ్గనుంది. ప్రస్తుతం ఇది 18 శాతం కాగా.. 5 శాతానికి తగ్గించనున్నారు. మరోవైపు, జీఎస్టీ నుంచి చేనేత రంగాన్ని మినహాయించాలని చేనేత, జౌళి నిపుణుడు ప్రొఫెసర్ డి.నర్సింహారెడ్డి హైదరాబాద్‌లో జరిగిన రౌండ్ టేబుల్ భేటీలో డిమాండ్ చేశారు. కాగా, జీఎస్టీ ఫలాలు దిగువస్థాయి దాకా అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని ప్రధాని మోదీ బీజేపీ ఎంపీలతో అన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రులు ప్రైవేటుపరం

- ప్రతిపాదనలు సిద్ధం చేసిన నీతి ఆయోగ్

న్యూఢిల్లీ, జూలై 31(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆస్పత్రులు ప్రైవేటుపరం కాబోతున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రైవేటు సంస్థలు వైద్య సేవలు అందించనున్నాయి. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య(పీపీపీ) పద్ధతిలో ప్రైవేటు సంస్థలకు ప్రభుత్వ ఆస్పత్రులను కాంట్రాక్టుకు ఇచ్చి సాంక్రమణేతర జబ్బులకు చికిత్స అందించాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు ప్రపంచ బ్యాంకు సాంకేతిక సహాయంతో కేంద్ర ఆరోగ్య శాఖ, నీతి ఆయోగ్ సంయుక్తంగా ప్రణాళికను రూపొందించాయి. రెండు, మూడో శ్రేణి పట్టణాల్లో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రులను ప్రైవేటు వారికి 30 ఏళ్ల పాటు లీజుకిస్తారు. తొలిదశలో గుండె, కేన్సర్, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులకు చికిత్స అందించనున్నారు. మెరుగైన వైద్యం అందించడానికే వైద్య రంగంలో ఈ విధానాన్ని ప్రవేశపెడుతున్నామని ప్రభుత్వం చెపుతోంది. ప్రైవేటురంగ ప్రవేశంతో ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు పెరుగుతాయని నీతి ఆయోగ్ పేర్కొంది. ఈ వైద్య సేవలు ఉచితంగా అందించబోరు. ప్రతి చికిత్సకు ఒప్పందంలో భాగంగా ధరను నిర్ణయిస్తారు. ఈ ఆస్పత్రుల్లో ఉచితంగా చికిత్స చేయించుకోవాలంటే రాష్ట్ర ప్రభుత్వ సిఫారసు తప్పనిసరి. లేదంటే చేతి నుంచి డబ్బులు కట్టాల్సిందే. అంటే నగదురహిత చికిత్సకు అర్హులైన వారిని రాష్ట్ర ప్రభుత్వం ముందుగా గుర్తించాల్సి ఉంటుంది. వారికి ఆస్పత్రుల్లో ఉచితంగా చికిత్స అందిస్తారు. చికిత్స పూర్తయిన తర్వాత ఎంత ఖర్చయిందో ప్రైవేటు వ్యక్తులు ప్రభుత్వానికి బిల్లులు సమర్పిస్తే రాష్ట్ర ప్రభుత్వం రీఇంబర్స్ చేస్తుంది. నేషనల్ హెల్త్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్(ఎన్‌హెచ్‌పీఎస్), రాష్ట్రీయ స్వాస్థ్య బీమా యోజన (ఆర్‌ఎస్‌బీవై) పథకాలతో పాటు ఇతర రాష్ట్ర ప్రభుత్వాల వైద్య పథకాల లబ్దిదారులకూ ప్రభుత్వం వైద్య ఖర్చులను రీయింబర్స్ చేస్తుంది. ప్రైవేటీకరణకు కనీసం 250 పడకలు ఉండాలి. అందులో తొలుత 50 పడకలను ప్రైవేటు సంస్థకు అప్పగిస్తారు. ప్రైవేటు భాగస్వామి సాధారణ వైద్య సేవలతోపాటు, స్పెషలిస్టులను అందుబాటులో ఉంచుతుంది. ఏడాది మొత్తం ఎమర్జెన్సీ సేవలు, లైఫ్ సపోర్ట్ అంబులెన్స్ సౌకర్యం అందిస్తూ నిత్యం ఫార్మసీ తెరిచి ఉంచుతుంది. కాగా, అంబులెన్స్ సర్వీసు, బ్లడ్ బ్యాంకు, ఫిజియోథెరపి సర్వీసు, మార్చురి సౌకర్యం, ఆస్పత్రి భద్రత, విద్యుత్తు సరఫరా నిర్వహణ వంటి సౌకర్యాలు జిల్లా ఆస్పత్రి అందించాలి. కాంట్రాక్టులో భాగంగా భవనాల ఆధునీకరణకు ప్రైవేటు భాగస్వామి పెట్టుబడులు పెడుతుంది. కొత్త భవనాలు నిర్మిస్తుంది. ఆస్పత్రిలో కాంట్రాక్టు పొందిన ప్రైవేటు వైద్య సంస్థ క్యాంటీన్, ఏటీఎం, బుక్ షాపు వంటివి ఏర్పాటు చేసుకోవచ్చు. అదనపు భవనాల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూమిని కేటాయించాలి. రాష్ట్ర ప్రభుత్వం వయాబులిటీ గ్యాప్ ఫండింగ్ చేయాలి.

మోదీని ఢీకొట్టే మొనగాడే లేడు: నితీశ్



పట్నా, జూలై 31: మళ్లీ ఎన్‌డీఏలో చేరిన బిహార్ ముఖ్యమంత్రి, జనతాదళ్-యు అధ్యక్షుడు నితీశ్‌కుమార్ ప్రధాని నరేంద్ర మోదీకి తిరుగులేని కితాబిచ్చారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఆయన్ను ఢీకొట్టగలిగిన మొనగాడే లేడని తేల్చిచెప్పారు. ఆయన్ను ఎదుర్కోగల సామర్థ్యం ఏ నేతకు, ఏ పార్టీకి లేదన్నారు. సీఎం పగ్గాలు చేపట్టిన తర్వాత ఆయన తొలిసారి సోమవారం పట్నాలో విలేకరులతో మాట్లాడారు. ఆ సందర్భంగా ప్రధానికి మద్దతు ప్రకటించారు. కాగా, మహాకూటమి విచ్ఛిన్నం కావడం దురదృష్టకరమని జేడీయూ సీనియర్ నేత శరద్‌యాదవ్ ఢిల్లీలో వ్యాఖ్యానించారు. మరోవైపు, ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ లాలూ పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్‌పై బిహార్ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. మహాకూటమి హయాంలో మంత్రులుగా లాలూ కుమారులు తీసుకున్న నిర్ణయాలన్నిటినీ సమీక్షిస్తామని రాష్ట్ర ఆర్థిక మంత్రి, బీజేపీ నేత సుశీల్ కుమార్ మోదీ వెల్లడించారు. కాగా, కాంగ్రెస్ స్థానిక నేత హత్యకు సంబంధించి నితీశ్‌పై క్రిమినల్ కేసు పెండింగ్‌లో ఉన్నందున ఆయన శాసనసభ్యత్వాన్ని రద్దు చేయాలంటూ న్యాయవాది ఎం.ఎల్.శర్మ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.



పార్టీ పగ్గాలు వీడేది లేదు: షా


లఖ్‌నవ్, జూలై 31: బీజేపీ జాతీయ అధ్యక్ష బాధ్యతల నుంచి వైదొలిగే ప్రసక్తే లేదని అమిత్ షా స్పష్టం చేశారు. తనకు అప్పగించిన బాధ్యతలను మనస్ఫూర్తిగా, సంతోషంగా నిర్వహిస్తున్నానని షా తెలిపారు. మూడు రోజుల పర్యటనకుగాను ఆయన సోమవారం లఖ్‌నవ్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. బిహార్‌లో మహాకూటమిని బీజేపీ చీల్చిందన్న ఆరోపణలను షా ఖండించారు. అత్యంత ప్రజాదరణ చూరగొన్న ప్రధానుల్లో మోదీ అగ్రస్థానంలో ఉంటారని షా స్పష్టం చేశారు.



కతార్‌కు నాలుగు విమానాలు పంపుతా

- హజ్ యాత్రకు గల్ఫ్ నటి బాసట

సౌదీఅరేబియా విధించిన ఆంక్షలతో సతమతమవుతున్న కతార్‌కు గల్ఫ్ నటి రీమ్ అబ్దుల్లా అండగా నిలిచింది. కతార్ హజ్ యాత్రికుల కోసం తాను నాలు విమానాలను ఏర్పాటు చేస్తానని ప్రకటించింది. దానికయ్యే ఖర్చు మొత్తం తానే భరిస్తానని అల్లామీద ప్రమాణం చేసి మరీ చెప్పింది. కతార్ ఎయిర్‌వేస్‌ను సౌదీ అరేబియా నిషేధించడంతో ఆ దేశంనుంచి మక్కా యాత్రకు వెళ్లేవారికి వేరే మార్గం కనిపించడంలేదు. దీంతో రీమ్ ముందుకువచ్చింది. నాలుగు విమానాలను అద్దెకు తీసుకోవాలంటే దాదాపు నాలుగు కోట్లవరకు అవుతుందని అంచనా.



ప్రఖ్యాత శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ అరుదైన ఫొటో ఇది. వేలంలో ఓ అభిమాని రూ.80 లక్షలు చెల్లించి దక్కించుకున్నాడు. ఫొటోలకు ఫోజులిచ్చి అలసిపోయిన ఐన్‌స్టీన్. 1951 నాటి ఈ ఫొటోలో ఇలా వ్యంగ్యంగా నాలుక బయటపెట్టాడు.

సీట్ల పెంపు కుదరదని ప్రధాని అనలేదు

- కేంద్ర మంత్రి హంసరాజ్ అహిర్

న్యూఢిల్లీ, జూలై 31(ఆంధ్రజ్యోతి): తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్ల పెంపు కుదరదని తమకు ప్రధాని మోదీ చెప్పలేదని, కొన్ని నెలలుగా సీట్ల పెంపుపై కేంద్ర హోంశాఖ కసరత్తు కొనసాగిస్తున్నట్లు ఆ శాఖ సహాయమంత్రి హంసరాజ్ గంగారాం అహిర్ స్పష్టం చేశారు. సోమవారం పార్లమెంటు ఆవరణలో ఆయనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్ల పెంపుపై జరుగుతున్న కసరత్తును నిలిపివేయాలని కానీ ప్రధాని మోదీ తమకు ఎటువంటి ఆదేశాలను ఇవ్వలేదని ఆయన తెలిపారు.



Printed and Published by Koganti Venkata Seshagiri Rao, on behalf of Aamoda Publications Pvt. Ltd., at the Aamoda press at Gollapalli road.,Dharmaram(B)Village,Dichpally Mandal, Nizamabad- 503230. Editor: K. Srinivas, Ph. Nos. 08461-245301, 245306. Fax 245307, RNI NO: AP TEL /2004/12975 .Managing Director : Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.